ప్రకటనల కోసం సంప్రదించండి
98483 28698

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
Estd : 2002
# జనంసాక్షి
www.janamsakshi.org
సోమవారం 24.03.2025 | సంపుటి : 11 సంచిక : 250 | పేజీలు : 12 వెల: రూ. 4/-
RNI NO.TELTEL / 2013 /50370
సామాన్యుని స్వరం జనంసాక్షి tv JANAMSAKSHI TV
తెలంగాణ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్



## దక్షిణాది పోరాటం..
## ఆత్మగౌరవం కోసం..

**రాష్ట్రాలతో చర్చించాకే డీలిమిటేషన్‌పై ముందుకెళ్లాలి**

**తెలంగాణ ప్రభుత్వ సలహాదారు కేకే**

**హైదరాబాద్(జనంసాక్షి):** అన్ని రాష్ట్రాలతో చర్చించాకే కేంద్రం డీలిమిటేషన్‌పై ముందుకెళ్లాలని తెలంగాణ ప్రభుత్వ సలహాదారు కె.కేశవరావు అన్నారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడారు.డీలిమిటేషన్ అంశంపై చర్చలు జరుగుతున్నా యన్నారు. పార్లమెటులో చట్టం ఆమోదం పొందాకే కేంద్రం డీలిమిటేషన్ చేయాలన్నారు. పార్లమెంటులో దక్షిణాది రాష్ట్రాల భాగస్వామ్యం ఇంకా పెరగాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు. కొన్ని రాష్ట్రాలు కేవలం సీట్లు గురించి మాత్రమే పోరాడటం లేదు.. పార్లమెంటులో తమ గళానికి ప్రాధాన్యత ఉండాలని అంటున్నాయని కేకే అన్నారు.డీలిమిటేషన్‌పై డీఎంకే చీఫ్, తమిళనాడు సీఎం స్టాలిన్ అధ్యక్షతన చెన్నైలో సమావేశం జరిగిన ప్పటికీ.. అందులో రేవంత్ రెడ్డి పాత్ర అద్భుతంగా ఉందని.. ఆయన హీరోలా వ్యవహరించారని కేకే ప్రశంసించారు. కేంద్రం మిగతా 2లో..

# ఉగాది నుంచి సన్నబియ్యం





**రేషన్ షాపులద్వారా పంపిణీ చేస్తాం : మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి**

**ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా హుజూర్‌నగర్ నియోజకవర్గం నుంచి పథకాన్ని ప్రారంభిస్తామని వెల్లడి**

**హైదరాబాద్(జనంసాక్షి):** ఈ నెల30న ఉగాది నుంచి రేషన్ షాపుల్లో సన్నబి య్యం ఇస్తున్నామని.. సీఎం చేతుల మీదు గా హుజూర్‌నగర్ నియోజకవర్గం నుంచి పథకాన్ని ప్రారంభించబోతున్నామని ఉత్తమ్ కుమార్‌రెడ్డి వెల్లడించా రు. 80 శాతం ప్రజలు రేషన్ బియ్యాన్ని తినడంలేదు. రేషన్ బియ్యాన్ని లబ్ధిదా రులు అమ్ముకుం టున్నారు. తెలంగాణలో 84 శాతానికి సన్న బియ్యం ఉచితంగా ఇవ్వబోతున్నాం" అని ఉత్తమ్ తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ ఎన్నికల వాగ్దానంలో సన్నబియ్యం పంపిణీ అత్యంత కీలకమని మంత్రి ఉత్తమ్ ఉద్ఘాటించారు. నాణ్యమైన బియ్యం వినియోగదారులకు అందించడం ప్రాధాన్యత అని ఆయన వివరించారు. అవసరమైన చోట రాయితీ ధరలకు గోధుమలు సరఫరాచేయాలని మిగతా 2లో..

# టాలీవుడ్‌ను కుదిపేస్తున్న బెట్టింగ్ యాప్

**అగ్ర హీరోలు బాలకృష్ణ, ప్రభాస్, గోపీచంద్‌లపై కేసు..!**

**వ్యవహారంలో చోటు చేసుకున్న కీలక పరిణామం**



**హైదరాబాద్(జనంసాక్షి):** బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్స్ వ్యవహారం టాలీవుడ్‌ను కుదిపేస్తున్నది. ఇప్పటికే పలువురు నటీనటులపై కేసు నమోదైన విషయం తెలిసిందే. తాజాగా ఈ వ్యవహారంలో కీలక పరిణామం చోటు చేసుకున్నది. తాజాగా సీనియర్ నటుడు నందమూరి బాలకృష్ణ, ప్రభాస్, గోపీచంద్‌లపై కేసులు నమోదయ్యాయి. ఇమ్మాని రామారావు అనే వ్యక్తి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. ముగ్గురు నటులు బెట్టింగ్ యాప్స్‌ని ప్రమోట్ చేసి నట్లుగా ఆరోపించారు. ఓ టాక్ షోలో పాల్గొన్న సమయంలో అక్రమ బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్ నిర్వహించినట్లు ఆయన ఆరోపించారు. టాక్‌లో బాలకృష్ణ హోస్ట్‌గా వ్యవహరించగా.. స్పెషల్ ఎపిసోడ్‌లో ప్రభాస్, గోపీచంద్ కనిపించారు.సదరు ప్లాట్‌ఫామ్ ద్వారా రూ.80లక్షలు కోల్పో యానని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నాడు. ఫన్ 88 అనే బెట్టింగ్ యాప్‌కి బాలకృష్ణ, ప్రభాస్, గోపీచంద్ ప్రచారం చేశారని ఆయన ఆరోపించారు. ఆ హీరోలు ప్రమోటింగ్ చేయడం తోనే తాను ఆ బెట్టింగ్ యాప్‌లో డబ్బులు పెట్టి నష్టపోయినట్లు పేర్కొన్నారు. యాప్ యాక్సెస్‌ను నిలిపివేయాలని పోలీసులను మిగతా 2లో..

**అమెరికాలో కాల్పులు..**

## భారత్‌కు చెందిన తండ్రీ కుమార్తె మృతి



2లో

## డీలిమిటేషన్‌పై కేంద్రం ఇంకా నిర్ణయం తీసుకోలేదు

- రాజకీయ పార్టీల దుష్ప్రచారం సరికాదు
- ముందు ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడంపై దృష్టి పెట్టాలి : కిషన్‌రెడ్డి

**హైదరాబాద్(జనంసాక్షి):** ఇప్పటివరకు డీలిమిటేషన్‌పై ఉన్న చట్టాలు చేసింది కాంగ్రెస్సే అని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో మిగతా 2లో..



## హుటాహుటిన ఢిల్లీకి కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

పర్యటనపై రాజకీయ వర్గాల్లో ఉత్కంఠ 2లో





# జనం కేసీఆర్‌ను కోరుకుంటున్నారు

**ఏప్రిల్ 27న ఆవిర్భావ సభకు అందరూ కదిలి రావాలి**

ఏడాదిపాటు బ్రహ్మాండంగా సిల్వర్‌జూబ్లీ ఉత్సవాలు

నేను కేసీఆర్‌లా మంచోడిని కాదు.. ఎవ్వర్నీ వదిలిపెట్టను

కరీంనగర్ బీఆర్‌ఎస్ సన్నాహక సమావేశంలో కేటీఆర్

**కరీంనగర్ బ్యూరో, మార్చి 23 (జనంసాక్షి)** తాను కేసీఆర్ అంత మంచోడిని కాదని వ్యాఖ్యానించారు మాజీ మంత్రి కేటీఆర్. కరీంనగర్ బీఆర్‌ఎస్ సన్నాహక సభలో కేటీఆర్ మాట్లాడారు.'ఇవాళ సన్నాహక సమావేశాన్ని చూస్తే బీఆర్‌ఎస్ ఎంత బలంగా ఉందో అర్థమైతుంది. తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసిన గడ్డ కరీంనగర్. తెలంగాణ సెంటిమెంట్ లేదన్న రోజున కేసీఆర్‌ను 2 లక్షల మెజారిటీతో గెలిపించి వాదాన్ని నిలబెట్టిన గడ్డ కరీంనగర్.గత పదిహేను నెలలుగా అధికార పార్టీకి మిగతా 2లో..

# ప్రజలు ఛీ కొట్టినా బుద్ధి రాలేదా?

**కరీంనగర్ బీఆర్ఎస్ సన్నాహక సమావేశంలో కేటీఆర్ వ్యాఖ్యలు హాస్యాస్పదం .. మండిపడ్డ మంత్రి పొన్నం ప్రభాకర్**

**కరీంనగర్ (జనంసాక్షి):** అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు బీఆర్ఎస్‌ను ఓడించి చీకొట్టినా బీఆర్ఎస్‌కు బుద్దిరాలేదని మంత్రి పొన్నం ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ" కేటీఆర్ కరీంనగర్ కి వచ్చి కరీంనగర్ ఉద్దరించాం.. కరీంనగర్ మనకు జన్మనిచ్చింది అని చెప్పారు 2004 పార్లమెంటు ఎన్నికల్లో తెలంగాణ నినాదాన్ని కాపాడడానికి 2006 లో జరిగిన ఉప ఎన్నికల్లో అధికారం మా కాంగ్రెస్ పార్టీకి అధికారం ఉన్నప్పటికీ తెలంగాణ నినాదాన్ని బతికించడానికి అత్యదిక మెజారిటీ తో కేసీఆర్ ను గెలిపించారు. గడియారం సాక్షిగా నా చర్మం ఒలిచి చెప్పులు కుట్టించిన పర్వా లేదు అన్నారు. కేటీఆర్ ను సూటిగా పలు ప్రశ్నలు అడుగుతున్న .. మొత్తం మెడికల్ కాలేజీలు సిద్దిపేట ,జగిత్యాల ,గోదావరి ఖని అన్ని ప్రాంతాల్లో ఇచ్చే వరకు కరీంనగర్ కు ఎందుకు ఇవ్వ లేదు..ఎవరు అడ్డంపడ్డారు అని అడుగు



తున్న...? కరీంనగర్ కి సంబంధించి అప్పర్ మానేరు పూర్తి కాకుండానే రంగనాయక సాగర్ ,మల్లన్న సాగర్ ,కొండ పోచమ్మ సాగర్ ఎందుకు పూర్తయ్యాయి...? కరీంనగర్ ప్రజలు రాజకీయ పునర్జన్మ ఇస్తే కరీంనగర్ రామగుండం రొడ్డును ఎందుకు 8 లైన్ల రొడ్డుగా మార్చ లేదు..? శాతవాహన యూనివర్సిటీ లో ఇంజనీరింగ్ కాలేజి పెట్టాలని ఆనాడే మేం తీర్మానం చేసిన మీరు శాతవాహన మిగతా 2లో..



# పదేళ్లు దక్షిణ తెలంగాణను ముంచిన ఘనుడు కేసీఆర్

ఎస్ఎల్‌బీసీ టన్నెల్ స్టార్టింగ్.. ఎండింగ్ పాయింట్ ఎక్కడ ఉందో తెలుసా?'

ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే ఊరుకునేది లేదు : మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

**సూర్యాపేట(జనంసాక్షి):** కేటీఆర్ ఓ పిలగాడంటూ వ్యాఖ్యానించారు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి. పదేళ్లు దక్షిణ తెలంగాణను కేసీఆర్ ముంచాడని.. కేటీఆర్‌కు జిల్లాకు వచ్చే హక్కే లేదంటూ వ్యాఖ్యానించారు. పాలకవీడు మండలం జానపహాడ్‌లో మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డి, మాజీ మంత్రి జానారెడ్డి మీడియా సమావేశంలో నిర్వహించారు.ఈ సమావేశంలో కోమటిరెడ్డి మాట్లాడుతూ ఎస్ఎల్‌బీసీ టన్నెల్ స్టార్టింగ్.. ఎండింగ్ పాయింట్ ఎక్కడ ఉందో జగదీష్ రెడ్డికి తెలుసా అంటూ ప్రశ్నించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మూడు జిల్లా పరిషత్‌లను గెలుస్తాం. ఎస్ఎల్‌బీసీ సొరంగాన్ని వైఎస్సార్ చొరవతో ప్రారంభించుకున్నాం. ఎస్ఎల్‌బీసీ సొరంగం కూలిపోవడం బాధాకరం. ఎస్ఎల్‌బీసీ సొరంగంపై సోమవారం సీఎం సమీక్షించనున్నారు. 85 శాతం పూర్తయిన బ్రాహ్మణ వెల్లంలను కేసీఆర్ పూర్తి చేయలేదు" అని కోమటిరెడ్డి పేర్కొన్నారు.

## సూర్యాపేటలో ఘోర రోడ్డు ప్రమాదం..

**ఆర్టీసీ బస్సును ఢీకొన్న కారు**

**ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురి దుర్మరణం .. ఆరుగురికి గాయాలు**

**చివ్వెంల మండలం బీబీ గూడెం వద్ద ఘటన**

**సూర్యాపేట(జనంసాక్షి):** జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. చివ్వెంల మండలం బీబీ గూడెం వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో నలుగురు దుర్మరణం చెందారు. ఆర్టీసీ బస్సు, కారు ఢీకొనడంతో నలుగురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా, ఆరుగురికి తీవ్ర గాయాలయ్యాయి. వీరిని స్థానిక ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఇందులో ఇద్దరి పరిస్థితి విషమంగా మిగతా 2లో..





**జాతర ఊరేగింపులో**

## అపశృతి

**కుప్పకూలిన 120 అడుగుల రథం**

**ఒకరి మృతి.. పలువురికి గాయాలు**

**బెంగళూరు(జనంసాక్షి):** కర్ణాటకలోని బెంగళూరు శివార్లలో ఊరేగింపు సందర్భంగా 120 అడుగుల రథం కూలిన ఘటనలో ఒక వ్యక్తి మృతి చెందగా, పలువురు గాయపడ్డారు. ఈ వీడియో మిగతా 2లో..

**దేశాల ఆర్థికాభివృద్ధికి వాణిజ్య ఒప్పందాలు**

# అత్యంత కీలకం

విదేశాంగశాఖ మంత్రి ఎస్. జైశంకర్



**న్యూఢిల్లీ(జనంసాక్షి):** వాణిజ్య ఒప్పందాలకు ప్రస్తుత కాలంలో అత్యంత ప్రాధాన్యం ఉందని విదేశాంగశాఖ మంత్రి ఎస్ జైశంకర్ పేర్కొన్నారు. ఓ మీడియా సంస్థ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. "అంతర్జాతీయ ఆర్థిక సంబంధాల్లో వాణిజ్య ఒప్పందాలు అత్యంత కీలకమైనవి. ప్రస్తుత కాలంలో వీటి ప్రాధాన్యం బాగా పెరిగిపోయింది. ఈ వాస్తవాన్ని భారత్ గుర్తించాలి. ప్రస్తుతం మనం మూడు అత్యంత కీలక వాణిజ్య ఒప్పందాలపై చర్చలు జరుపుతున్నాం. ఐరోపా సమాఖ్య, యూకేతో ఎఫ్‌టీఏ, అమెరికాతో ద్వైపాక్షిక ఒప్పందంపై చర్చలు జరుపుతున్నాం. ఈ వారమే న్యూజిలాండ్‌తో కూడా వాణిజ్య ఒప్పందంపై చర్చలను ప్రారంభించాము. మరికొన్ని కూడా ప్రాసెస్‌లో ఉన్నాయి" అని కేంద్ర మంత్రి పేర్కొన్నారు.అలాంటి ప్రయత్నాలను మనం అభినందించాలని జైశంకర్ పేర్కొన్నారు. ఈ క్రమంలో వాటి నుంచి వచ్చే లాభాలను జాగ్రత్తగా బేరీజు వేసుకోవాల్సి ఉంటుందని తెలిపారు. చర్యలు తీసుకోవడం.. తీసుకోకపోవడంలో మిగతా 2లో..

**అకాల వర్ష బాధిత రైతులను**

## తక్షణమే ఆదుకోవాలి

**కాంగ్రెస్ సర్కార్ అసమర్థ పాలనతోనే అన్నదాతలకు కష్టాలు : హరీశ్‌రావు**

**సిద్దిపేట(జనంసాక్షి):** అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను తక్షణమే ఆదుకోవాలని ప్రభుత్వాన్ని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు డిమాండ్ చేశారు. నారాయణరావుపేట మండలం లక్ష్మీదేవి పల్లి గ్రామంలో శనివారం రాత్రి కురిసిన వర్షాలు, వడగండ్ల కారణంగా దెబ్బతిన్న పంటలను ఆదివారం ఆయన పరిశీలించారు. అనంతరం హరీష్ రావు మాట్లాడు తూ.. కాంగ్రెస్ మిగతా 2లో..

# గాజాలో మృత్యుఘోష



**50వేలు దాటిన మరణాలు.. మరో 1.13 లక్షల మంది క్షతగాత్రులు**

**గాజా స్ట్రిప్(జనంసాక్షి):** ఇజ్రాయెల్-హమాస్ యుద్ధంలో ఇప్పటివరకు 50వేల మంది పాలస్తీనీయన్లు ప్రాణాలు కోల్పోయినట్లు గాజా ఆరోగ్యశాఖ వెల్లడించింది. మరో 1.13లక్షల మంది గాయపడినట్లు తెలిపింది.ఇటీవల కాల్పుల విరమణ ముగిసిన తర్వాత వారం వ్యవధిలోనే మళ్లీ దాడులు మొదలు కాగా.. వీటిలో దాదాపు 673 మంది చనిపోయారు. అయితే, మొత్తం మరణించిన వారిలో సామాన్య పౌరులు,యుద్ధంలో పాల్గొన్న వారు ఎంత మంది ఉన్నారనే మిగతా 2లో..

## ఇజ్రాయెల్ దాడుల్లో హమాస్ కీలక రాజకీయ నేత మృతి

2లో

జనంసాక్షి
www.janamsakshi.org
సోమవారం
24.03.2025



## శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలకు సీఎం రేవంత్‌రెడ్డికి ఆహ్వానం

**హైదరాబాద్‌(జనంసాక్షి):** శ్రీరామనవమి సందర్భంగా భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో అంగరంగ వైభవంగా నిర్వహించే బ్రహ్మోత్సవాలకు సీఎం రేవంత్‌ రెడ్డిని మంత్రి కొండా సురేఖ, దేవస్థానం అర్చకులు ఆహ్వానించారు.సీఎంతో పాటు డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క, మంత్రి తుమ్మల నాగేశ్వర్‌ రావును మంత్రి కొండా సురేఖ ఆహ్వానం అందించారు. ఈ సందర్భంగా సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రులు శ్రీరామనవమి బ్రహ్మోత్సవాల వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఆలయ అభివృద్ధికి అవసరమైన భూసేకరణ సహా ఇతర వివరాలను సీఎం అడిగి తెలుసుకున్నారు. భూసేకరణ, నిధులకు సంబంధించిన పూర్తి వివరాలు అందించాలని ఈ సందర్భంగా అధికారుల్ని ఆదేశించారు.

## అమెరికాలో కాల్పులు.. భారత్‌కు చెందిన తండ్రీ కుమార్తె మృతి

**వర్జీనియా(జనంసాక్షి):** అమెరికాలో ఇద్దరు భారతీయులపై కాల్పులు జరిగిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వర్జీనియాలోని ఓ డిపార్టుమెంటల్‌ స్టోర్‌లో ఓ దుండగుడు జరిపిన కాల్పుల్లో అక్కడే పనిచేస్తున్న భారత్‌కు చెందిన ఊర్మి (24), ఆమె తండ్రి ప్రదీప్‌ పటేల్‌ మృతిచెందారు. కాల్పులకు తెగబడిన వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు. గురువారం ఉదయం మద్యం కొనేందుకు స్టోర్‌కు వెళ్లిన దుండగుడు ముందురోజు రాత్రి స్టోర్‌ను ఎందుకు మూసివేశారని వారిపై ఆగ్రహం వ్యక్తం చేశాడు. వెంటనే కాల్పులు జరపగా.. ప్రదీప్‌ పటేల్‌ అక్కడికక్కడే మృతి చెందాడు. తీవ్రంగా గాయపడిన ఊర్మి ఆస్పత్రిలో చికిత్సపొందుతూ ప్రాణాలు విడిచింది. భార్య, కుమార్తెతో కలిసి ఆరేళ్ల క్రితం ప్రదీప్‌ పటేల్‌ గుజరాత్‌ నుంచి అమెరికా వెళ్లినట్లు సమాచారం.

## జాతర ఊరేగింపులో అపశృతి

సోషల్‌ మీడియాలో వైరల్‌గా మారింది. అనేకల్‌లోని హుస్కూర్‌లో శనివారం మద్దురమ్మ జాతర నిర్వహించారు. ఈ సందర్భంగా వంద అడుగులకుపైగా ఎత్తైన రెండు రథాలను ఆలయ నిర్వాహకులు సిద్ధం చేశారు.కాగా, ఊరేగింపు సందర్భంగా రెండు రథాలను తాళ్ల సహాయంతో భక్తులు లాగారు. అయితే ఈదురు గాలుల వల్ల120 అడుగుల ఎత్తైన రథం అదుపుతప్పి ఒక పక్కకు కూలిపోయింది. ఈ ప్రమాదంలో ఓ వ్యక్తి చెందగా.. పలువులు గాయపడ్డారు. వాహనాలు కూడా ధ్వంసమయ్యాయి. గాయపడిన వారిని వెంటనే ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు.మృతి చెందిన వ్యక్తిని తమిళనాడులోని హొసూర్‌కు చెందిన లోహిత్‌గా పోలీసులు గుర్తించారు. ఈ సంఘటనపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. కాగా, ఏడాది కూడా ఇలాంటి సంఘటనే జరిగింది. ఇదే ఉత్సవంలో రథం కూలిపోవడంతో.. పార్క్‌ చేసిన అనేక వాహనాలు దెబ్బతిన్నాయి, అయితే, ఎటువంటి ప్రాణనష్టం జరగలేదు.

## ఫోన్‌లో క్రికెట్‌ చూస్తూ డ్రైవింగ్‌.. ఆర్టీసీ డ్రైవర్‌పై వేటు

ముంబై(జనంసాక్షి):ప్రయాణికుల భద్రత మరచి.. ఫోన్‌లో క్రికెట్‌ మ్యాచ్‌ చూస్తూ నిర్లక్ష్యంగా బస్సు నడిపిన ఆర్టీసీ డ్రైవర్‌పై ఉన్నతాధికారులు చర్యలు తీసుకున్నారు.అతడిని విధుల నుంచి తొలగించారు. మహారాష్ట్రలో ఈ ఘటన చోటుచేసుకుంది. ముంబయి- పుణె మార్గంలో శనివారం ఎంఎస్‌ఆర్టీసీ 'ఈ-శివనేరీ' బస్సులో డ్రైవర్‌ ఫోన్‌లో క్రికెట్‌ మ్యాచ్‌ చూస్తూ డ్రైవింగ్‌ చేశాడు.ఇది గమనించిన ఓ ప్రయాణికుడు దీన్ని వీడియో తీసి.. రాష్ట్ర రవాణాశాఖ మంత్రి ప్రతాప్‌ సర్నాయిక్‌కు పంపారు. అదేవిధంగా సోషల్‌ మీడియాలో పోస్ట్‌ చేసి.. ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్‌తోపాటు రవాణాశాఖ మంత్రికీ ట్యాగ్‌ చేశారు. ఈ ఘటనపై స్పందించిన మంత్రి సర్నాయిక్‌.. వెంటనే డ్రైవర్‌పై చర్యలు తీసుకోవాల్సిందిగా ఎంఎస్‌ఆర్టీసీ ఉన్నతాధికారులను ఆదేశించారు. ప్రయాణికుల భద్రతను విస్మరించాడని పేర్కొంటూ.. అధికారులు అతడిని విధుల నుంచి డిస్మిస్‌ చేశారు. ఓ ప్రైవేటు సంస్థ కింద అతడు పనిచేస్తుండగా.. దానికీ రూ.5,000 జరిమానా విధించారు."ముంబయి- పుణె మార్గంలో యాక్సిడెంట్‌ రహిత సర్వీసుగా 'ఈ-శివనేరీ'కి మంచి పేరుంది. నిర్లక్ష్యంగా వాహనాలు నడిపే డ్రైవర్లపై కఠిన చర్యలు తప్పవు. ఎంఎస్‌ఆర్టీసీ కింద పనిచేస్తున్న ప్రైవేట్‌ సంస్థలు తమ డ్రైవర్లకు క్రమం తప్పకుండా శిక్షణ ఇవ్వాలి. ఆటో, టాక్సీ డ్రైవర్ల విషయంలోనూ ఫోన్‌ వాడకంపై ఫిర్యాదులు వస్తున్నాయి. ఇటువంటివాటిని కట్టడి చేసేందుకు త్వరలోనే కొత్త నిబంధనలను ప్రవేశపెడతాం" అని మంత్రి సర్నాయిక్‌ చెప్పారు.

## గాజాలో మృత్యుఘోష..

విషయంపై గాజా ఆరోగ్యశాఖ స్పష్టత ఇవ్వలేదు. అయితే, ఇజ్రాయెల్‌ మాత్రం దాదాపు 20వేల మంది మిలిటెంట్లను చంపినట్లు పేర్కొంది.కాల్పుల విరమణ ముగిసిన తర్వాత మళ్లీ దాడులు మొదలుపెట్టిన ఇజ్రాయెల్‌.. తాజాగా దక్షిణ గాజాపై భీకర దాడులకు పాల్పడుతోంది. శనివారం రాత్రి జరిపిన దాడుల్లో 26 మంది ప్రాణాలు కోల్పోయారు. హమాస్‌ రాజకీయ నేత సహా పలువురు మహిళలు, చిన్నారులు చనిపోయారు. రఫా నగరాన్ని ఖాళీ చేయాలని ఇజ్రాయెల్‌ సైన్యం ఇప్పటికే ఆదేశించింది. దీంతో పాలస్తీనావాసులు తమ సామగ్రిని పట్టుకొని దుమ్ము రోడ్లపై బారులు తీరిన పరిస్థితి కనిపించింది.

## ఇజ్రాయెల్‌ దాడుల్లో హమాస్‌ కీలక రాజకీయ నేత మృతి

గాజాస్ట్రిప్‌(జనంసాక్షి):గాజాపై ఇజ్రాయెల్‌ దాడుల నేపథ్యంలో పశ్చిమాసియా మళ్లీ అట్టుడుకుతోంది. ఈక్రమంలో హమాస్‌ సంస్థకు చెందిన కీలక నేతల లక్ష్యంగా ఇజ్రాయెల్‌ దాడులు చేస్తోంది. తాజాగా టెల్‌అవీవ్‌ జరిపిన దాడుల్లో మిలిటెంట్‌ సంస్థకు చెందిన రాజకీయ నాయకుడు సలాహ్‌ అల్‌- బర్దావీల్‌ మరణించినట్లు తెలుస్తోంది. ఈ విషయాన్ని హమాస్‌ స్వయంగా ధ్రువీకరించింది. ఇజ్రాయెల్‌ దళాలు జరిపిన దాడుల్లో హమాస్‌ గ్రూప్‌ రాజకీయ కార్యాలయంలో సభ్యుడిగా ఉన్న బర్దావీల్‌, అతడి భార్య చనిపోయినట్లు పాలస్తీనా మీడియా తొలుత వెల్లడించింది. మిలిటెంట్‌ సంస్థకు చెందిన మీడియా సలహాదారు తాహెర్‌ అల్‌ నోనో సామాజిక మాధ్యమాల వేదికగా ఈ విషయాన్ని ధ్రువీకరించారు. బర్దావీల్‌, అతడి భార్య వారి స్థావరంలో ప్రార్థనలు చేస్తున్న సమయంలో ఇజ్రాయెల్‌ చేసిన క్షిపణి దాడికి గురై చనిపోయినట్లు పేర్కొన్నారు. ఇది తమ సంకల్పాన్ని విచ్ఛిన్నం చేయలేదని హమాస్‌ ఓ ప్రకటనలో పేర్కొంది. మిలిటెంట్‌ సంస్థకు చెందిన మిలిటరీ ఇంటెలిజెన్స్‌ అధిపతి ఒసామా తబాష్‌ను తమ బలగాలు హతమార్చాయని టెల్‌అవీవ్‌ శుక్రవారం ప్రకటించిన సంగతి తెలిసిందే. ఇజ్రాయెల్‌- హమాస్‌ల మధ్య జరిగిన తొలి దశ కాల్పుల విరమణ ఇటీవల ఉల్లంఘనకు గురైన సంగతి తెలిసిందే.

# ఉగాది నుంచి సన్న బియ్యం



అధికారులను ఆదేశించారు. ప్రజా పంపిణీ వ్యవస్థ- పీడీఎస్‌ బియ్యం పక్కదారి పట్టకుండా రేషన్‌ డీలర్లకు హెచ్చరించారు. రేషన్‌ డీలర్ల సమస్యలు ప్రభుత్వం పరిష్కరించి వారికి ప్రోత్సాహకాలు అందజేస్తుందని హామీ ఇచ్చారు.రేషన్‌ కార్డు దారులకు ప్రభుత్వం శుభవార్త తెలిపింది. ఉగాది నుంచి రేషన్‌ దుకాణాల్లో సన్న బియ్యం పంపిణీ చేయనున్నట్లుగా రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్‌. ఉత్తమ్‌ కుమార్‌ రెడ్డి ప్రకటించారు. ఈ నెల 30న సుర్యాపేట జిల్లాలోని నా నియోజకవర్గం హుజూర్‌ నగర్‌ పరిధి లోని మఠంపల్లి మండలం శ్రీ లక్ష్మినరసింహస్వామి క్షేత్రం కొలువై ఉన్న మట్టపల్లిలో సీఎం రేవంత్‌ రెడ్డి సన్ని బియ్యం పథకాన్ని ప్రారంభించనున్నారని తెలిపారు. ఏప్రిల్‌ 1 నుంచి అన్ని రేషన్‌ షాపుల ద్వారా పంపిణీ చేపడుతామని వెల్లడించారు. కాంగ్రెస్‌ ప్రభుత్వం ఇచ్చిన ఎన్నికల హామీ ప్రకారం రేషన్‌ దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేపడుతుందని తెలిపారు.సన్న బియ్యం పంపిణీతో 2కోట్ల మంది తెల్ల రేషన్‌ కార్డుదారులకు ఒక్కొక్కరికి 6కిలోల చొప్పున అందిస్తారు. ఇప్పటికే పేదలకు కావాల్సిన సన్ని బియ్యం సేకరణ కోసం సన్న ధాన్యం పండించే రైతులకు క్వింటాల్‌ సన్న ధాన్యానికి రూ.500బోనస్‌ ఇస్తున్నారు. తెలంగాణ వ్యాప్తంగా 24లక్షల మెట్రిక్‌ టన్నుల సన్న బియ్యం కావాలని..ఇందుకు 36లక్షల మెట్రిక్‌ టన్నుల సన్న ధాన్యం అవసరమని ప్రభుత్వం అంచనా వేసింది. ఏటా రబీ, ఖరీఫ్‌ లలో రైతుల నుంచి సన్న ధాన్యాన్ని సేకరించి బియ్యంగా మలిచి రేషన్‌ వ్యవస్థ ద్వారా పేదలకు పంపిణీ చేయనున్నారు.

## డీలిమిటేషన్‌పై కేంద్రం ఇంకా నిర్ణయం తీసుకోలేదు

ఆయన మాట్లాడారు.దక్షిణాది రాష్ట్రాలకు ఏదో జరిగిపోతోందని ప్రచారం చేయడం సరికాదన్నారు. డీలిమిటేషన్‌పై రేవంత్‌రెడ్డి కేటీఆర్‌ కలిసి దుష్ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. "ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడంపై దృష్టి పెట్టాలి. లేని అంశాన్ని భూతద్దంలో చూపిస్తూ ప్రజలను మభ్యపెడుతున్నారు. నిన్నటి చెన్నై సదస్సులో ప్రాంతీయ పార్టీల స్వప్రయోజనాలే కనిపిస్తున్నాయి. భారాస అధికారం కోసం తహతహలాడుతోంది. దేశంలో లేని సమస్యను సృష్టించి.. భాజపా, కేంద్రానికి వ్యతిరేకంగా సమావేశం నిర్వహిస్తున్నారు. కాంగ్రెస్‌, భారాస పాత బంధం బయటపడింది.డీలిమిటేషన్‌ విధివిధానాలపై ఇంకా చర్చనే జరగలేదు. దానిపై కేంద్ర ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. దక్షిణాది ప్రజలకు అన్యాయం జరుగుతుందని ప్రచారం చేస్తున్నారు. తమిళనాడులో కుటుంబ, కుంభకోణం పాలన జరుగుతోంది. దక్షిణాది ప్రజల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోంది. వచ్చే శాసనసభ ఎన్నికల్లో కర్ణాటక, తెలంగాణలో అధికారంలోకి వస్తాం. తమిళనాడులో భాజపా మరింత బలపడుతోంది. కాంగ్రెస్‌ పాలిత మూడు రాష్ట్రాల్లో ఎన్నికలు వస్తే భాజపా అధికారంలోకి వస్తుంది. అన్ని రాష్ట్రాల్లో అభివృద్ధి జరగాలని కేంద్ర ప్రభుత్వం కోరుకుంటోంది" అని కిషన్‌రెడ్డి తెలిపారు.

## హుటాహుటిన ఢిల్లీకి కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**- పర్యటనపై రాజకీయ వర్గాల్లో ఉత్కంఠ**

**హైదరాబాద్‌(జనంసాక్షి):** తెలంగాణ భాజపా అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్‌ రెడ్డి హుటాహుటిన దిల్లీకి పయనమయ్యారు. తన షెడ్యూల్‌ ప్రోగ్రామ్‌ రద్దు చేసుకొని మరీ హస్తిన బయల్దేరి వెళ్లారు. హఠాత్తుగా కిషన్‌ రెడ్డి దిల్లీకి వెళ్లడంతో రాజకీయ వర్గాల్లో ఉత్కంఠ నెలకొంది.అంతకుముందు హైదరాబాద్‌లో ప్రెస్‌మీట్‌లో మాట్లాడిన కిషన్‌ రెడ్డి నిన్న చెన్నైలో డీలిమిటేషన్‌పై జరిగిన సదస్సుపై స్పందించారు. ఆ సదస్సుతో కాంగ్రెస్‌, భారాస పాత బంధం బయటపడిందని ఆరోపించారు. డీలిమిటేషన్‌ వల్ల దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందని కాంగ్రెస్‌, భారాస అసత్య ప్రచారం చేస్తున్నాయంటూ మండిపడ్డారు. డీలిమిటేషన్‌పై కేంద్ర ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదన్న ఆయన.. స్టాలిన్‌ ప్రభుత్వం పట్ల తమిళనాడు ప్రజల్లో తీవ్రమైన వ్యతిరేకత ఉన్నందునే డీలిమిటేషన్‌, భాష పేరుతో ఆయన ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు.

## అకాల వర్ష బాధిత రైతులను తక్షణమే ఆదుకోవాలి

ప్రభుత్వం రైతులను దగా చేస్తోందన్నారు. రెండు లక్షల రుణమాఫీ చేస్తామని కాంగ్రెస్‌ ప్రభుత్వం మోసం చేసిందని మండిపడ్డారు. రైతు బంధు రూపంలో కేసీఆర్‌ రైతులకు నేరుగా సాయం చేశారు. వానా కాలం యాసంగి రైతుబంధు రూ. 15 వేలు వెంటనే విడుదల చేయాలి. పంటల బీమా ఉండే రైతులకు ఇంత నష్టం ఉండేది కాదు. రైతులకు మూడు పంటల బీమా రాలేదు. రుణమాఫీ చేయలేదు ఇచ్చామని.. అబద్ధాలు ఆడుతున్నారు" అని కాంగ్రెస్‌పై హరీష్‌రావు మండిపడ్డారు.'రేవంత్‌ రెడ్డి అన్ని అబద్ధాలు ఆడుతున్నారు. ఎండల వల్ల పంటలు ఎండటం లేదు. కాంగ్రెస్‌ అసమర్థ పాలన వల్ల నీళ్లులేక పంటలు ఎండిపోతున్నాయి. వడగండ్ల వాన వల్ల నష్టపోయిన రైతులను వెంటనే ఆర్థిక సాయం చేసి అందుకోవాలి. వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలి" అని హరీష్‌రావు పేర్కొన్నారు.



## టాలీవుడ్‌ను కుదిపేస్తున్న బెట్టింగ్‌ యాప్‌

కోరారు. ఇదిలా ఉండగా.. ఇప్పటికే బెట్టింగ్‌ యాప్స్‌ ప్రమోషన్స్‌ వ్యవహారంలో టాలీవుడ్‌ ప్రముఖులు రాణా దగ్గుబాటి, విజయ్‌ దేవరకొండ, ప్రకాశ్‌ రాజ్‌, మంచు లక్ష్మి, నిధి అగర్వాల్‌, ప్రణీతపై ఇప్పటికే కేసులు నమోదయ్యాయి. అలాగే, యాంకర్స్‌, యూ ట్యూబర్స్‌, సోషల్‌ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లపై కేసులు నమోదయ్యాయి. ఈ వ్యవహారంలో కేసులు నమోదు చేసిన పలువురిని విచారించిన విషయం తెలిసిందే. తాజాగా ముగ్గురు స్టార్‌ హీరోలపై కేసు నమోదు కావడంతో సర్వత్రా చర్చనీయాంశంగా మారింది.

## దక్షిణాది పోరాటం.. ఆత్మగౌరవం కోసం

డీలిమిటేషన్‌పై ఎలాంటి ఆలోచన చేయడం లేదని కేంద్రమంత్రి కిషన్‌ రెడ్డి చెబుతున్నారని.. అసలు ఆ ప్రశ్నే ఉత్పన్నం కాదన్నారు. "జనాభా తగ్గించాలని మనమే అనుకున్నాం. ముగ్గురు పిల్లలు ఉంటే పోటీ చేయకూడదు అనుకున్నాం. ఆ క్రమంలో దక్షిణాదిలో జనాభా తగ్గిపోయింది. రాష్ట్రాల అధికారాలకనుగుణంగా డీలిమిటేషన్‌ ఉండాలని రాహుల్‌ గాంధీ చెప్పారు. దక్షిణాదికి 33శాతం సీట్లు ఇవ్వాలని సీఎం రేవంత్‌ రెడ్డి కోరారు. చెన్నైలో సమావేశానికి దాదాపు అన్ని పార్టీలు పాల్గొనడం సంతోషంగా ఉంది. జనాభా ప్రాతిపదికన కాకుండా రాష్ట్రాల ప్రాతిపదికన ఎంపీ సీట్లు కేటాయించాలి" అన్నారు. కేంద్రానికి రాష్ట్రం పంపించే నిధులపై, రాష్ట్ర అధికారాలపై మాట్లాడుతున్నామని ఈ సందర్భంగా కేకే అన్నారు. గత కొన్నేళ్లుగా దక్షిణాదిన జనాభా తగ్గుతుండగా.. ఉత్తరాదిన మాత్రం పెరుగుతోందన్నారు. తద్వారా ఇప్పుడు దక్షిణాదికి అన్యాయం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రాల సమస్యలను కేంద్రం పట్టించుకోవడం లేదని విమర్శించారు.

## దేశాల ఆర్థికాభివృద్ధి వాణిజ్య ఒప్పందాలు అత్యంత కీలకం

ప్రయోజనాలను లెక్కలేసుకోవాలన్నారు. సున్నితమైన టెక్నాలజీ విషయంలో అటువంటి ఒప్పందాలతో ఇరు పక్షాలకు ప్రయోజనాలు లభించే అవకాశం ఉందని చెప్పారు.భారత్‌ ప్రయోజనాలకే తొలి ప్రాధాన్యం అనే విధానానికి ఇక నుంచి అనుసరిస్తామని జైశంకర్‌ వెల్లడించారు. గతంలో చాలా వరకు ఆసియాన్‌ దేశాలతోనే స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు చేసుకొన్నట్లు వెల్లడించారు. ఈ దేశాలతో వాణిజ్యం పోటాపోటీగా జరిగిందని.. కానీ, గల్ఫ్‌, పశ్చిమ దేశాలతో చేసుకొన్న ఒప్పందాల్లో మాత్రం మిగులు సాధించినట్లు వెల్లడించారు. ప్రతీకార సుంకాల అమలుకు డెడ్‌లైన్‌ దగ్గరపడేకొద్దీ భారత ప్రభుత్వం వాణిజ్య ఒప్పందంపై చర్చలను వేగవంతం చేస్తోంది.

## ప్రజలు ఛీ కొట్టినా బుద్ధి రాలేదా?

యూనివర్సిటీ లో ఎందుకు ఇంజనీరింగ్‌ కాలేజి పెట్టలేదు ..? కరీంనగర్‌ లండన్‌ ,న్యూయార్క్‌ లాగ చేస్తామన్నారు.. కరీంన గర్‌ ను ఎందుకు చేయలేదు. పోలీస్‌ హర స్‌ చేస్తున్నారని అంటున్నారు.. గతంలో భూ ఆక్రమణ కేసులో ఎందుకు స్పందిం చలేదు..ఇప్పుడు ఎందుకు స్పందిస్తున్నారు. రిజిస్ట్రేషన్‌ చేసుకున్న వారిలో మా పార్టీ ఉన్న ఏ పార్టీ ఉన్న చర్యలు తీసుకోవాలని మా ప్రభుత్వం కోరింది. భూ ఆక్రమణ దారులకు మీరు మద్దతు ఇస్తున్నారా ..? మేము గాని మా పార్టీ నాయకులు గాని అమాయకులను వేధించమని మేం చెప్పమా..? మీరు చెప్పినట్టు వినకపోతే అమాయకులను వేధించడమే కాదు వారి పాలిట శాపంగా మారారు. మేము గాని మా పార్టీ నాయకులు గాని అమాయకులను వేధించమని మేం చెప్పమా..? మీరు చెప్పినట్టు వినకపోతే అమాయకులను వేధించడమే కాదు వారి పాలిట శాపంగా మారారు. రాజకీయంగా పార్టీ పుట్టింది ఇక్కడ రాజకీయంగా జన్మనిచ్చింది ఇక్కడ మీరు జిల్లాకు ప్రత్యేకించి చేసింది ఏమిటి అడుగుతున్న ఈ ప్రాంతానికి ప్రత్యేక కార్యక్రమాలు జరగాల్సిన అవసరం ఉండే జిల్లా కేంద్రంలో మెడికల్‌ కాలేజి ఇవ్వలేకపోయారు .భూ ఆక్రమణ లకు సంబంధించి డాన్‌ లు మీ పక్కన ఉన్నారు..నేను అనలేదు..మాజీ మేయర్‌ మీ ఎమ్మెల్యే గురించి ఎంత మాట్లాడారు మీ ఎమ్మెల్యే ఆ మేయర్‌ గురించి ఎంత చెప్పారు మీ బాగోతాన్ని బయట పెట్టుకున్నారు కేటీఆర్‌ కి కనిపించడం లేదా..? కేటీఆర్‌ దీనిపై స్పందించాలి.ఈ రాష్ట్రం ఆర్థిక సంక్షోభానికి కారణం వాళ్ళే..ప్రత్యేకించి కరీంనగర్‌ బీఆర్‌ఎస్‌ పాలన లో రైతులు అధిక తూకం తో మోసపోయారు సివిల్‌ సప్లై మంత్రి జిల్లాకు చెందిన వ్యక్తి అయి ఉండి దానిని ఏమైనా ఆపారా..దీని మీద మీరు విజయోత్సవ సభ జరుపుతారా.. 25 సంవత్సరాల పార్టీలో 10 సంవత్సరాలు అధికారంలో ఉండి ఏం చేశారో చెప్పకుండా విజయోత్సవాలు చేస్తారా మొన్న పార్లమెంట్‌ ఎన్నికల్లో బుద్ధి చెప్పారు.. కర్రు కాల్చి వాతపెట్టారు

## సూర్యాపేటలో ఘోర రోడ్డు ప్రమాదం

ఉన్నట్లు తెలుస్తోంది. ఈ రోడ్డు ప్రమాదంలో మరణించి వారిలో ముగ్గురిని గడ్డం రవి, గడ్డం రేణుకు, గడ్డం రీతులుగా గుర్తించారు. వీరంతా ఒకే కుటుంబానికి చెందిన వారు. కారు నుజ్జు నుజ్జు కావడంతో వీరు స్పాట్‌ లో మరణించారు. గడ్డం రవి, ఇతర బంధువులు కలిసి మోతె మండలం కోటపహాడ్‌ లో శుభకార్యానికి వెళ్లి వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. అతి వేగమే ప్రమాదానికి కారణంగా తెలుస్తోంది. బస్సును కారు బలంగా ఢీకొట్టడంతో నలుగురు ప్రాణాలు కోల్పోయారు.హనుమకొండ జిల్లా హసన్‌పర్తి మండలం చెరువు కట్ట వద్ద మరో రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ద్విచక్ర వాహనాన్ని టిప్పర్‌ లారీ ఢీ కొట్టడంతో ఇద్దరు యువకులు అక్కడక్కడే దుర్మరణం చెందారు. మృతులు సీతం పేటకు చెందిన మహేష్‌, పవన్‌ లుగా గుర్తించారు పోలీసులు.

# జనం కేసీఆర్‌ను కోరుకుంటున్నారు



ముచ్చెమటలు పట్టిస్తున్న ప్రతిపక్షం బీఆర్‌ఎస్‌. ఉద్యమం నుంచి తప్పుకుంటే రాళ్లతో కొట్టి చంపమన్న నాయకుడు కేసీఆర్‌. ఇవాళ భూమికి జానెడున్నోడు కూడా ఎగిరెగిరి పడుతున్నాడు. వానపాములు బుసలు కొడుతున్నె, గ్రామసింహాలు సింహాలనుకుంటున్నె. కాంగ్రెస్‌, బీజేపీ దొందూ దొందే. బీజేపీ 1992లోనే ఒక్క ఓటు పేరు, రెండు రాష్ట్రాల పేరిట మోసం చేసింది. కాంగ్రెస్‌ మోసాలు చేస్తూనే ఉంటుంది ఇవాళ ఏం రైతును కదిలించినా కన్నీళ్లే వస్తున్నాయి. ఇవాళ రైతులకు కేసీఆర్‌ గుర్తుకొస్తున్నారు. ఇందిరమ్మ రాజ్యం ఎమర్జెన్సీ, అణిచివేత రాజ్యం. నేను కేసీఆర్‌ అంత మంచోణ్ని కాదు. మనకు సమయం వస్తుంది. అప్పుడు అన్ని లెక్కలు తేలుస్తాం. విదేశాల్లో దాక్కున్నా పట్టుకొస్తాం. ఈ ప్రభుత్వం 5 డీఏలు బాకీ ఉంది. 16 నెలల్లో 6 వేల ఉద్యోగాలు కూడా ఇవ్వలేదని యువత బాధ పడుతోంది. ఈ ఏడాది మొత్తం రజతోత్సవం చేసుకుందాం.ఏప్రిల్‌ 27న ఆవిర్భావ సభకు అందరూ కదిలి రావాలి. దక్షిణ భారతానికి నష్టం వాటిల్లబోతోందని తమిళనాడు సదస్సు నిర్వహించింది. కుటుంబ నియంత్రణ పాటించినందుకు మనకు ఉత్తరాది నాయకులు ప్రాతినిధ్యం తగ్గించి దక్షాణాదిని చిన్నచూపు చూస్తున్నాయి. ఎక్కడెక్కడైతే జనాభా తగ్గిందో అక్కడ సీట్లు తగ్గిస్తామంటోంది.అయోధ్య తలంబ్రాల పేరిట సెంటిమెంట్‌ పూసారు. అవి అయోధ్య వి కావు, ఉత్తినే. బీజేపీ ఎంపీ బండి సంజయ్‌ని ఏదడిగినా శివం, శవం ముచ్చట తప్ప వేరే లేదు. బడి కట్టినా, గుడి కట్టినా బీఆర్‌ఎస్‌ నాయకులే కట్టారు. పదేళ్లలో కడుపులో సల్ల కదలకుండా చూసుకున్నాడు కేసీఆర్‌. తెలంగాణాలో దోచి ఢిల్లీకి కట్టబెడుతున్నారు.

బీఆర్‌ఎస్‌ మీద ద్వేషం, అసూయ, ఆశ అనే అంశాలను ప్రయోగించి దుష్ప్రచారం చేస్తున్నారు. బీఆర్‌ఎస్‌ మళ్ళీ అధికారంలోకి రావడం చారిత్రక అవసరం'అని పిలుపునిచ్చారు. బీఆర్‌ఎస్‌ పార్టీ 24 ఏళ్లు పూర్తిచేసుకుని 25వ ఏడులోకి అడుగుపెట్టబోతున్నదని, ఈ సందర్భంగా రాష్ట్రంలో పరిస్థితి గురించి చెప్పుకోవాలని బీఆర్‌ఎస్‌ వర్కింగ్‌ ప్రెసిడెంట్‌ కేటీఆర్‌ అన్నారు. ఉమ్మడి కరీంనగర్‌ జిల్లా కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో ఏ మూలకు పోయి ఏ రైతును పలుకరించినా గుడ్లల్లకెళ్లి నీళ్లు దిరుగుతున్నయని, బాధపడుతున్నరని చెప్పారు. కేసీఆర్‌ ఉన్నప్పుడే బాగుండనని, ఇప్పుడు బతుకులు అన్యాయమై పోతున్నయని చెబుతున్నరని తెలిపారు.రైతులే కాదు రాష్ట్రవ్యాప్తంగా ఎవరిని పలుకరించినా బాధ వ్యక్తం చేస్తున్నరని కేటీఆర్‌ చెప్పారు. కాంగ్రెస్‌ పెట్టే బాధలు చూసి ఇప్పుడు అందరికీ కేసీఆర్‌ గుర్తుకొస్తున్నరని అన్నారు. కాంగ్రెస్‌కు ఓటేస్తే రైతుబంధుకు రాంరాం చెప్తరని కేసీఆర్‌ ముందే చెప్పారుని, అయినా వినిపించుకోలేదని అన్నారు. కాంగ్రెసోళ్లు ఇందిరమ్మ రాజ్యం తెస్తమని చెప్పినా ఓట్లేసింద్రని, ఇందిరమ్మ రాజ్యమంటే ఎమర్జెన్సీ రాజ్యమనే సంగతి మర్చిపోయినట్టున్నరని వ్యాఖ్యానించారు. ఒక్కటి మాత్రం వాస్తవమని ప్రజలకు ఏ కష్టమొచ్చినా, ఏ దుఃఖమొచ్చినా గుర్తుకొస్తున్నది కేసీఆరేనని కేటీఆర్‌ అన్నారు. ఆటోడ్రైవర్‌లు కేసీఆర్‌ను గుర్తుచేసుకుంటున్నరని చెప్పారు. ఉద్యోగులు కేసీఆర్‌ పెంచిన జీతాలను యాదిజేసుకుంటున్నరని తెలిపారు. నిరుద్యోగులు కేసీఆర్‌ను గుర్తుచేసుకుంటున్నరని అన్నారు. కాంగ్రెస్‌కు ఓటేసినందుకు తప్పైపోయిందని చెప్తున్నరని వెల్లడించారు. రాష్ట్రంలోని ప్రతిబిడ్డ మళ్లీ ఓట్లు ఎప్పుడొస్తయా, గులాబీ జెండాకు ఎప్పుడు పట్టం కడుదామా అని ఎదురుచూస్తున్నరని చెప్పారు.

నేను కెసిఆర్‌ అంత మంచోడిని కాదు ... ఎవ్వర్నీ వదిలిపెట్టను తాను కేసీఆర్‌ అంత మంచోడిని కాదని మాజీ మంత్రి కేటీఆర్‌ వ్యాఖ్యానించారు. కరీంనగర్‌ బీఆర్‌ఎస్‌ సన్నాహక సభలో కేటీఆర్‌ మాట్లాడారు. ఇవాళ సన్నాహక సమావేశాన్ని చూస్తే బీఆర్‌ఎస్‌ ఎంత బలంగా ఉందో అర్థమైతుందని తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసిన గడ్డ కరీంనగర్‌ అని తెలంగాణ సెంటిమెంట్‌ లేదన్న రోజున కేసీఆర్‌ను 2 లక్షల మెజారిటీతో గెలిపించి వాదాన్ని నిలబెట్టిన గడ్డ కరీంనగర్‌ అన్నారు. గత పదిహేను నెలలుగా అధికార పార్టీకి ముచ్చెమటలు పట్టిస్తున్న ప్రతిపక్షం బీఆర్‌ఎస్‌, ఉద్యమం నుంచి తప్పుకుంటే రాళ్లతో కొట్టి చంపమన్న నాయకుడు కేసీఆర్‌అని ఇవాళ భూమికి జానెడున్నోడు ఎగిరెగిరి పడుతున్నాడని వానపాములు బుసలు కొడుతున్నె, గ్రామసింహాలు సింహాలనుకుంటున్నె అని కాంగ్రెస్‌, బీజేపీ దొందూ దొందే అని బీజేపీ 1992 లోనే ఒక్క ఓటు పేరు, రెండు రాష్ట్రాల పేరిట మోసం చేసిందని, కాంగ్రెస్‌ మోసాలు చేస్తూనే ఉంటుందన్నారు. ఇవాళ రైతులకు కేసీఆర్‌ గుర్తుకొస్తు న్నారని, ఇందిరమ్మ రాజ్యం ఎమర్జెన్సీ, అణిచివేత రాజ్యం, నేను కేసీఆర్‌ అంత మంచోణ్ని కాదని మనకు సమయం వస్తుందని అప్పుడు అన్ని లెక్కలు తేలుస్తామని విదేశాల్లో దాక్కు న్నా పట్టుకొస్తామన్నారు. ఈ ప్రభుత్వం 5 డీఏలు బాకీ ఉందని, 16 నెలల్లో 6 వేల ఉద్యోగాలు ఇవ్వలేదని, యువత బాధ పడుతోం దని, ఈ ఏడాది మొత్తం రజతోత్సవం చేసుకుందామన్నారు. ఏప్రిల్‌ 27న ఆవిర్భావ సభకు అందరూ కదిలి రావాలని దక్షిణ భారతానికి నష్టం వాటిల్లబోతోందని తమిళనాడు సదస్సు నిర్వహించిందన్నారు. కుటుంబ నియంత్రణ పాటించినందుకు మనకు ఉత్తరాది నాయ కులు ప్రాతి నిధ్యం తగ్గించి దక్షాణాదిని చిన్నచూపు చూస్తున్నాయని ఎక్కడెక్కడైతే జనాభా తగ్గిందో అక్కడ సీట్లు తగ్గిస్తామంటోందని అయోధ్య తలంబ్రాల పేరిట సెంటిమెంట్‌ పూసారని, అవి అయోధ్య వి కావు, ఉత్తినే బీజేపీ ఎంపీ బండి సంజయ్‌ని ఏదడిగినా శివం, శవం ముచ్చట తప్ప వేరే లేదని బడి కట్టినా, గుడి కట్టినా బీఆర్‌ఎస్‌ నాయకులే కట్టారు.

## భారత అంతర్జాతీయ సరిహద్దుల్లో ఆత్యాధునిక నిఘా..!

### ఏఐ ఆధారిత రోబోలతో పహారా

**న్యూఢిల్లీ(జనంసాక్షి):**అంతర్జాతీయ సరిహద్దుల వద్ద భద్రతను నిర్వహించడానికి అస్సాంలోని గువాహటి ఇండియన్‌ ఇన్‌స్టిట్యూట్‌ ఆఫ్‌ టెక్నాలజీ పరిశోధకులు అధునాతన రోబోలను అభివృద్ధి చేశారని అధికారులు వెల్లడించారు. అత్యంత సవాళ్లతో కూడిన అంతర్జాతీయ సరిహద్దులను నిరంతరం పర్యవేక్షించడానికి ఈ ఏఐ ఆధారిత నిఘాతో ప్రయోజనం ఉంటుందని తెలిపారు. ఐఐటీ గువాహటిలోని డీఏ స్పాటియో రోబోటిక్‌ లాబొరేటరీ ప్రైవేట్‌ లిమిటెడ్‌ అనే స్టార్టప్‌ అభివృద్ధి చేసిన ఈ రోబోలు రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థ నుంచి గుర్తింపు పొందినట్లు తెలుస్తోంది. భారత సైన్యం ఇప్పటికే ఈ నిఘా వ్యవస్థ కోసం ఫీల్డ్‌ ట్రయల్స్‌ నిర్వహిస్తున్నట్లు



అధికారులు పేర్కొన్నారు.డీఎస్‌ఆర్‌ఎల్‌ సీఈఓ అర్నబ్‌ కుమార్‌ బర్మాన్‌ మాట్లాడుతూ.. మనుషుల గస్తీపై ఆధారపడే సంప్రదాయ భద్రతా చర్యలకు భిన్నంగా ఈ రోబోలు స్వయంప్రతిపత్తి వ్యవస్థను కలిగి ఉంటాయన్నారు. ఇవి అన్ని వాతావరణ పరిస్థితుల్లో సమర్థవంతంగా పని చేస్తాయని తెలిపారు. "నావిగేషన్‌, ఆధారిత నిఘాతో కూడిన ఈ వ్యవస్థ సరిహద్దు రక్షణ, కీలకమైన మౌలిక సదుపాయాల నిఘా, వ్యూహాత్మక రక్షణ విషయాల్లో ఓ విప్లవాత్మక మార్పుకానుంది. జాతీయ, అంతర్జాతీయ భద్రత విషయంలో ఎదురవుతున్న సవాళ్లను తట్టుకోవడానికి ఏఐ ఆధారిత అత్యాధునిక నిఘా పరికరాలను అభివృద్ధి చేయాలనేదే మా లక్ష్యం" అని పేర్కొన్నారు.దుండగులు అంతర్జాతీయ సరిహద్దుల్లో డ్రోన్‌లను పంపడం, చొరబాట్లకు ప్రయత్నించడం వంటివి చేస్తే ఈ రోబోల సెన్సర్లు వెంటనే గుర్తించి అలర్ట్‌ చేస్తాయని అన్నారు. ఈ విధంగా రక్షణ జాతీయ భద్రతను బలోపేతం చేసే మరిన్ని ఆవిష్కరణలు చేయడానికి నిరంతరం కృషి చేస్తున్నామన్నారు.

# అప్పుడే అడ్మిషన్ల గోల!

- అడ్మిషన్లు తెస్తేనే ఉద్యోగం
- లేకుంటే ఇంటికి వెళ్లాల్సిందే
- ప్రైవేటు ఉపాధ్యాయుల మెడపై కత్తి
- అడ్మిషన్ల కోసం రోడ్డునపడ్డ టీచర్లు
- బోధనేతర సిబ్బందికీ ఇవే కష్టాలు
- కార్పొరేట్ కాలేజీల ముందస్తు లాబీయింగ్
- టెన్త్ విద్యార్థుల ఇళ్ల చుట్టూ పీఆర్వోల ప్రదక్షిణ
- ఫీజులో ప్రత్యేక రాయితీలంటూ వల





**సంగారెడ్డి ప్రతినిధి, మార్చి 23 (జనంసాక్షి) :** ఈ ఏడాదికి సంబంధించి పదో తరగతి పరీక్షలు ఈ నెల 21 నుండి ప్రారంభమైనాయి. కానీ ఈ విద్యార్థుల వచ్చే ఏడాది ఇంటర్ అడ్మిష న్లపై మాత్రం కాలేజీల యాజమాన్యాలు అప్పుడే వేట మొదలెట్టాయి. ఇది ఏ స్థాయిలో ఉందంటే కార్పొరేట్ కాలేజీల పీఆర్వోలు విద్యా ర్థుల తల్లిదండ్రులకు నిత్యం ఫోన్లు చేయడం, వీలైతే ఇళ్ల వద్దకే వెళ్లి కలవడం వరకు వచ్చింది. సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా అన్ని కళాశాలలో ఇదే పరిస్థితి ఉంది.ముఖ్యంగా జిల్లా కేంద్రమైన సంగారెడ్డి, పటాన్చెరు, రామచంద్రాపురం, జహీరాబాద్, నారాయణఖేడ్ పట్టణాలలో ఈ తతంగం నడుస్తున్నట్లు తెలుస్తుంది.

### కార్పొరేట్ కాలేజీల ఇష్టారాజ్యం

'సార్, మేము ఫలానా కాలేజీ నుంచి మాట్లాడుతున్నాం... మీ పిల్లాడిని మా కాలేజీలో చేర్పించండి. ఫీజులో రాయితీలు ఇస్తాం...పదవ తరగతి పరీక్షల్లో మంచి గ్రేడ్ పాయింట్లు వస్తే ఫీజు మరింత తగ్గిస్తాం'.. అంటూ కార్పొరేట్ కాలేజీల నుంచి ఫోన్లు ప్రారంభమయ్యాయి. కర్నూలు వెంకటరమణ కాలనీకి చెందిన ప్రభుత్వ స్కూల్ టీచర్ కూతురు ఓ ప్రముఖ విద్యా సంస్థలో 10వ తరగతి చదువుతోంది. కార్పొరేట్ కాలేజీల పీఆర్ ఓల నుంచి తనకు రోజుకు మూడు, నాలుగు ఫోన్కాల్స్ వస్తున్నట్లు ఆయన తెలిపారు. పదో తరగతి విద్యా ర్థుల తల్లిదండ్రులంద రిదీ ఇదే పరిస్థితి. అడ్మి షన్ ఇంటి దగ్గర చేయిస్తామంటే దగ్గరకే వస్తామని మరీ చెబు తున్నారు. వచ్చే ఏడాది జూన్ లో మొదలయ్యే ఇంట ర్మీడియట్ అడ్మిష న్లకు ఇప్పటి నుంచే ఇలా ఒత్తిడి పెడుతుండ డంపై విద్యార్థుల తల్లి దండ్రులు విస్తుపోతున్నారు. ఇంటర్ విద్యపై అధికారుల పర్యవేక్షణ కొరవడడం,కార్పొరేట్ కాలేజీలు ఇష్టానుసారంగా వ్యవహరిస్తుండ డమే ఇందుకు కారణంగా తెలుస్తోంది.

### ప్రతిభావంతులపైనే దృష్టి

వివిధ యాజమాన్యాల పరిధిలోని ఉన్నత పాఠశాలల విద్యార్థుల్లో ప్రతిభావంతులుగా ఉన్న విద్యార్థులను గుర్తించి వారిపైనే కార్పొరేట్ కాలేజీల ప్రతినిధులు దృష్టి సారిస్తున్నారు. పాఠశాల స్థాయి పరీక్షల్లో వచ్చిన మార్కులతోపాటు క్లాస్ టీచర్ తో మాట్లాడి విద్యార్థు లను ఎంపిక చేసుకుని వారి వివరాలు సేకరిస్తున్నారు. ఆ తరు వాత నుంచి విద్యార్థుల తల్లిదండ్రు లకు ఫోన్లు చేయడం, నేరుగా కలిసి అడ్మిషన్లు చేయిం చుకోవాలని కోరడం చేస్తున్నారు.

### ఫీజు రాయితీ పేరుతో వల

కార్పొరేట్ విద్యా సంస్థలైతే ఆయా ప్రభుత్వ, ప్రేవేటు పాఠశాలల ఉపాధ్యాయులతో టచ్ లొ ఉండి పేరెంట్స్ మీటింగ్ లొ పాల్గొని తమ పిల్లలను తమ కాలేజ్ లో చేర్పించాలని వల వేస్తున్నారు. 'ఇంటర్ కు మీ పిల్లలను మా కాలేజీలోనే చేర్పించండి, ముందుగానే అడ్మిషన్ తీసుకుంటే ఫీజులో రాయితీ ఇస్తాం' అని చెబుతున్నారు. మరికొందరైతే 'మా కాలేజీలో హాస్టల్ వసతితో కలిపి ఫీజు రూ.85 వేల నుంచి రూ.1.25 లక్షలు. డేస్కాలర్ అయితే రూ.60వేల నుంచి రూ.90 వేలు ఉంది. ఇదే ఫీజుతో నీట్ కోచింగ్ కూడా ఇస్తాం. అడ్మిషన్ కావాలంటే రూ.10 వేలు చెల్లించి సీటు రిజర్వు చేసుకోండి' అని ఒత్తిడి తెస్తున్నారు. గత నెల నుంచి కాలేజీల పీఆర్ఓలు స్కూళ్లు, ఇళ్ల చూట్టు తిరుగుతున్నారు. అడ్మిషన్లు చేయించకుంటే మీ స్థానంలో మరొకరు వస్తారంటూ పీఆర్వోలను కాలేజీ యాజమాన్యాలు పరోక్షంగా బెదిరిస్తున్నట్లు ఓ ప్రముఖ కార్పొరేట్ కాలేజీ పీఆర్ పేర్కొన్నారు.

### అడ్మిషన్లు తెస్తేనే ఉద్యోగం

ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థల్లో ప్రతి సంవత్సరం ప్రవేశాల కోసం బోధన, బోధనేతర సిబ్బందికి అప్పగిస్తున్నారు. ప్రతి ఆపాధ్యాయుడికి కొంత మంది పిల్ల లను పాఠశాలలో చేర్చే బాధ్యతను యాజమాన్యాలు అప్పగిస్తున్నాయి. కేటాయించిన లక్ష్యాలను అధిగమిస్తేనే వచ్చే విద్య సంవత్సరంలో కొలువుల్లో ఉంచారని, లేదంటే ఉద్యోగాలు ఊడుతాయని యాజమాన్యాలు హుకుం జారీ చేస్తున్నారు. ఉద్యోగాలను కాపాడుకోవడానికి ఉపాధ్యా యులు సిబ్బంది పట్టణ, పల్లెల వీధుల్లో ఇంటింటికి వెళ్లి వివరాలను సేకరిస్తూ తమ పిల్లలను పలానా విద్యాసం స్థల్లో చేర్చాలని ప్రాధేయపడుతున్నారు. మరి కొంత మంది ఉద్యోగులు మరొక అడుగు ముందుకు చేసి. విద్యా సంస్థల్లో ఉన్నవి, లేనివి కల్పితాలు సృష్టించి విద్యాసం స్థల్లో చేర్చే పనిలో నిమగ్నమయ్యారు. ఫీజులో రాయితీ ఇప్పిస్తామని, లేదా ఉచితంగా ట్రాన్స్ పోర్ట్ ఏర్పాటు చేస్తామని పిల్లలను తల్లిదండ్రులను బుట్ట లో వేసుకుంట్టునానరు. ముక్కుసూటి వ్యక్తిత్వం గల వారు యాజమాన్యాలు పెట్టి పరతులకు లోబడి పనిచేయలేక ఉద్యోగం మానేస్తున్నారని తెలుస్తోంది.



## వడగండ్ల వానతో నష్టపోయిన రైతాంగానికి ఎకరాకు రూ. 40 వేలు అందించాలి

- మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్

**మహబూబ్‌నగర్ (జనంసాక్షి) :** వడగండ్ల వానతో నష్టపోయిన రైతాంగానికి ప్రతి ఎకరాకు రూ. 40వేలు ఆర్థిక సహాయం అందించాలని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మహబూబ్ నగర్ మండల పరిధిలోని బొక్కలోని పల్లి, రామచంద్రపూర్, తెలుగు గూడెం, జమిస్తాపూర్ తదితర గ్రామాల్లో వడగండ్ల వానకు దెబ్బతిన్న పంటలను ఆదివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రైతాంగం దిక్కుతోచని పరిస్థితిలో ఉందని, తిండి తిప్పలు లేకుండా నాటు పెట్టుకున్న రైతులకు కోత దశలో ఉండగా వడగండ్ల పంటలను దెబ్బతీసిందని తెలిపారు. వాన పంటలు నష్టపోతే అధికారులు ఎవరూ గ్రామానికి రాలేదని రాలేదు, కనీసం రైతులను ఓదార్చలేదని ఆరోపించారు. అధికారులు వెంటనే క్షేత్రస్థాయిలో పర్యటించి పంట నష్టం అంచనా వేయాలని, ప్రతి ఎకరాకు రూ. 40 వేల చొప్పున ఆర్థిక సహాయం అందించాలి. తక్షణ సహాయం కింద రూ . 10 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వడగండ్ల వానతో తీవ్రంగా నష్టపోయిన మహిళా రైతు జ్యోతికి ఆర్థిక సహాయం అందించారు.

### కేసీఆర్.. కేటీఆర్ దృష్టికి తీసుకెళతాం

ప్రభుత్వం ఆదుకోకుంటే రైతులకు న్యాయం జరిగే వరకు వారి పక్షాన పోరాటం చేస్తామని, సమస్యను కేసీఆర్, కేటీఆర్ దృష్టికి తీసుకెళతానని శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ మాయ మాటలతో రైతులను మోసం చేస్తుందని విమర్శించారు. రైతులకు ఇంతవరకు రైతు భరోసా రాలేదని, రుణమాఫీ చేయలేదని పేర్కొన్నారు. ఆయన వెంటే మాజీ మంత్రి గ్రంథాలయం సంస్థ మాజీ చైర్మన్ రాజేశ్వర్ గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఆంజనేయులు, మహబూ బ్‌నగర్ మండల బీఆర్ఎస్ అధ్యక్షులు దేవేందర్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ రాజేశ్వర్ రెడ్డి, సీనియర్ నాయకులు రవీందర్ రెడ్డి, శ్రీనివాసులు, రాజగోపాల్ యాదవ్, బొక్కలోనిపల్లి మాజీ ఉప సర్పంచ్ అశోక్ గౌడ్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ తిరుపతయ్య యాదవ్, బొక్కలోనిపల్లి పార్టీ అధ్యక్షులు తిరుపతయ్య, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ చెన్నయ్య యాదవ్, పార్టీ సీనియర్ నాయకులు మారుతి గౌడ్, నాగులు, వెంకటయ్య పాల్గొన్నారు.

## సూర్యాపేటలో రోడ్డు ప్రమాదం

- ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు మృతి



**సూర్యాపేట, మార్చి 23 (జనంసాక్షి) :** సూర్యాపేటలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు మృతి చెందారు. చివ్వెం మండలం బీబీగూడెం వద్ద రోడ్డు ప్రమాదం చోటు చేసుకున్నది. ఆర్టీసీ బస్సు–కారు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో దంపతులతో పాటు వారి ఎనిమిదేళ్ల కూతురు ప్రాణాలు కోల్పోయింది. మృతులను మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం కంఠాయపాలెం గ్రామానికి చెందిన గడ్డం రవీందర్, రేణుక, రితికగా గుర్తించారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నారు. ప్రమాదానికి సంబంధించి మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

## ఉపాధ్యాయుల సమస్యలన్నీటిని పరిష్కరిస్తా

- ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి
- మొక్కు తీర్చుకున్న ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి





**వరంగల్ ఎంజీఎం, మార్చి 23 (జనంసాక్షి):** రాష్ట్రంలోని ఉపాధ్యాయుల సమస్యలన్నీటిని పరిష్కరిస్తానని ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి అన్నారు.వరంగల్ నల్గొండ ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా పిఆర్టియు బలపరిచిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పింగిలి శ్రీపాల్ రెడ్డి రంగశాయిపేటకు వచ్చిన సందర్భంలో గ్రామ దేవతలు (బొడ్రాయి), మహంకాళి అమ్మవారిని దర్శనం చేసుకుని గెలిస్తే 101 కొబ్బరికాయలు కొడుతానని మొక్కుకొని ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించారు. విజయం సాధించిన తర్వాత ఆదివారం నగరంలోని 42వ డివిజన్ రంగశాయిపేటకు వచ్చిన ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డికి బోనాలతో మహిళలు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం బొడ్రాయి వద్ద 101 కొబ్బరికాయలు సమర్పించి, మహంకాళి అమ్మవారిని దర్శించుకొని మొక్కు తీర్చుకున్నారు. ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి పూజలు చేయించారు. తదనంతరం దామరకొండ సదానందం అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమెల్సీ శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ గెలిచిన తర్వాత 101 టెంకాయలు బొడ్రాయి వద్ద కొడుతానని మొక్కుకున్నానని దానిని ఈరోజు పూర్తి చేయడం జరిగిందని, ఉపాధ్యాయ సమస్యలన్నీటిని తీర్చడంలో ముందుంటానని తెలియజేశారు. నా గెలుపుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. సమావేశానంతరం పిఆర్టీయు నాయకులు శ్రీపాల్ రెడ్డిని ఘనంగా సన్మానించి ఆయన నిలువెత్తు చిత్రపటాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో రంగశాయిపేట ఇన్చార్జి, వరంగల్ జిల్లా అధ్యక్షులు ఈదునూరి రవీందర్ రెడ్డి, మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి మిర్యాల సతీష్ రెడ్డి, హనుమకొండ జిల్లా అధ్యక్షులు మందల తిరుపతి రెడ్డి, వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అబ్దుల్ గఫార్, పింగిలి విజయపాల్ రెడ్డి, గీసుకొండ మండల అధ్యక్షులు కల్లూరు వెంకటేశ్వర్లు, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు వల్లాజీ నరసింహస్వామి, వర్ధన్నపేట మండల అసోసియేట్ అధ్యక్షులు తమ్మి దయాకర్, కందగట్ల రాకేష్, మిత్తింటి శ్రీనివాసులు, కోతుల కుమార్, శంకర్ రావు, పర్వతగిరి మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రాములు, నాగేశ్వర్ రావు, కక్కర్ల రవీందర్, పాక కుమార్, బొమ్మెర కుమారస్వామి, కూసూరి రమేష్, సంగెం మండల అధ్యక్షులు విజయకుమార్, నల్లబెల్లి మండల ప్రధాన కార్యదర్శి రాజేందర్, జిల్లా అసోసియేషన్ అధ్యక్షుడు రఘు, రాష్ట్ర జిల్లా మండల బాధ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## భద్రాచలం బ్రహ్మోత్సవాలకు సీఎం, డీప్యూటీ సీఎంలకు ఆహ్వానం



**హైదరాబాద్, మార్చి 23 (జనంసాక్షి) :** భద్రాచలంలో శ్రీరామనవమి సందర్భంగా నిర్వహించే తిరుకల్యాణ బ్రహ్మోత్సవాలకు హాజరుకావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మంత్రి కొండా సురేఖ, భద్రాచలం దేవస్థానం అర్చకులు, అధికారులు ఆహ్వానించారు. ఆదివారం సీఎం నివాసంలో స్వయంగా కలిసి సీఎం రేవంత్ రెడ్డితో పాటు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి తుమ్మల నాగేశ్వర రావుకు ఆహ్వాన పత్రిక అందించారు. ఈ సందర్భంగా వారు శ్రీరామనవని బ్రహ్మోత్సవాల వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధికి సంబంధించి అవసరమైన భూసేకరణ, ఇతర వివరాలను అధికారులను అడిగి సీఎం రేవంత్ రెడ్డి తెలుసుకున్నారు. అవసరమైన భూసేకరణ, నిధులకు సంబంధించిన పూర్తి వివరాలు అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజా రామయ్యర్, దేవాదాయ శాఖ కమిషనర్ శ్రీధర్, భద్రాచలం ఆలయ ఈవో రమాదేవి, ఆలయ అర్చకులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రయాణికులకు శంషాబాద్ విమానాశ్రయ అధికార సిబ్బంది సలహా

**హైదరాబాద్, మార్చి 23 (జనంసాక్షి) :** తక్కువ ఛార్జీలకు వ్యతిరేకంగా ఓలా, ఉబర్, రాపిడో క్యాబ్ డ్రైవర్లు నిరసన తెలుపుతున్నందున రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం సిబ్బంది ప్రయాణీకులకు ఒక కీలక సలహా జారీ చేసింది. తక్కువ ఛార్జీలకు వ్యతిరేకంగా ఓలా, ఉబర్, రాపిడో క్యాబ్ డ్రైవర్లు నిరసన తెలుపుతున్నందున రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం సిబ్బంది ప్రయాణీకులకు ఒక కీలక సలహా జారీ చేసింది. అడ్వైజరీలో భాగంగా క్యాబ్‌ల కొరత ఏర్పడే అవకాశం ఉందని, దీని వలన ఎక్కువ సమయం వేచి ఉండాల్సి వస్తుందని తెలిపింది. తెలంగాణ గిగ్ అండ్ ప్లాట్‌ఫామ్ వర్కర్స్ యూనియన్ ప్రకారం.. అగ్రిగేటర్ కంపెనీలు విధించిన తక్కువ ఛార్జీలు క్యాబ్ డ్రైవర్ల ఆదాయాలపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. న్యాయమైన ఛార్జీలను అమలయ్యే చేయాలని ప్రభుత్వానికి, రవాణా శాఖకు అనేకసార్లు విజ్ఞప్తి చేసినప్పటికీ, ఎటువంటి నిర్ణయాత్మక చర్యలు తీసుకోలేదని యూనియన్ ఆరోపించింది. టీజీపీడబ్ల్యూయూ వ్యవస్థాపక అధ్యక్షుడు షేక్ సలావుద్దీన్ అగ్రిగేటర్ కంపెనీలు నగరం నుండి విమానాశ్రయానికి ప్రయాణానికి రూ. 300–రూ. 400 వరకు తక్కువగా వసూలు చేస్తున్నాయని ఆరోపించారు. ఓలా, ఉబర్, రాపిడో క్యాబ్ డ్రైవర్లు తమ డిమాండ్లు నెరవేరే వరకు హైదరాబాద్ విమానాశ్రయానికి ప్రయాణాలను తిరస్కరించడం ప్రారంభించారని యూనియన్ తెలిపింది.

## ఏప్రిల్ 2న జంతర్ మంతర్ వద్ద బీసీ పోరుగర్జన



**హైదరాబాద్, మార్చి 23 (జనంసాక్షి) :** పార్లమెంట్‌లో ప్రస్తుతం జరుగుతున్న సమావేశాల ముగిసేలోపు బీసీ బిల్లును ఆమోదించాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో ఆదివారం సాయంత్రం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. రాష్ట్ర అసెంబ్లీలో బీసీ బిల్లు చట్టబద్ధతకు సహకరించిన బీఆర్ఎస్, బీజేపీ, సీపీఐ పార్టీలకు కృతజ్ఞతలు తెలిపారు. ఢిల్లీలో కూడా ఈ బిల్లుకు ఆమోదం పొందేందుకు కూడా తగిన సహకారం అందించాలని కోరారు. బీసీ ముస్లింలను సాకుగా చూపించి బిల్లును ఆమోదించకుండా పెండింగ్‌లో పెట్టాలని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం యోచిస్తుందని జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆరోపించారు. అలాగే పెండింగ్‌లో పెడితే కేంద్ర ప్రభుత్వానికి బీసీ సత్తా చూపిస్తామని తెలిపారు. ఏప్రిల్ 2లోగా పార్లమెంటులో బీసీ బిల్లును ఆమోదించాలని.. లేనిపక్షంలో ఏప్రిల్ 2వ తేదీన ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద లక్షలాది మంది బీసీలతో పోరు గర్జన నిర్వహిస్తామని హెచ్చరించారు. 29 రాష్ట్రాల్లోని లక్షలాది బీసీలను ఢిల్లీకి తరలిస్తామని చెప్పారు. ఈ సందర్భంగా ఛలో ఢిల్లీ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేశ్ చారి, కనకాల శ్యామ్ కురుమ, మణిమంజరి, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట




- స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి
- బీజేపీ, బిఆర్ఎస్ పార్టీల విమర్శలను తిప్పికొట్టాలి
- ఇన్నేళ్లు గుర్తుకురాని దేవాదుల పంపు హౌస్ ఈ రోజు గుర్తుకు వచ్చిందా
- ప్రతీ ఎకరాకు సాగు నీరు అందించడమే ఏకైక ఎజెండా

**స్టేషన్ ఘన్పూర్, మార్చి 23 (జనం సాక్షి) :** తెలంగాణ రాష్ట్రంలో పేద ప్రజల సంక్షేమానికి పెద్ద పీట వేస్తూ వారి అభ్యున్నతికి పాటుపడుతున్న ప్రభు త్వం కాంగ్రెస్ ప్రభుత్వమని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. డివిజన్ కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన కల్యాణ లక్ష్మి, ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయి 17మంది కల్యాణ లక్ష్మి లబ్ధిదారులకు, 57మంది ముఖ్యమంత్రి సహాయనిధి లబ్ధిదారులకు, మొత్తం 74మంది లబ్ధిదారులకు 36, 09,972 రూపాయల విలువగల చెక్కులను లబ్ధిదారు లకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే లక్ష్యంగా తెలంగాణ ప్రభు త్వం కృషి చేస్తుందని అన్నారు. అనారోగ్యానికి గురై ఆర్థిక స్తోమత లేక ఆసుపత్రిలో చికిత్సపొందిన నిరుపే దలకు అండగా సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా కల్పిస్తూ ఆపన్న హస్తం అందిస్తుందని వెల్లడిం చారు. సంక్షేమ పథకాల అమలులో ఎలాంటి అవినీతి కి ఆస్కారం లేకుండా దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారు లకు నేరుగా ఆర్థిక సహాయం చేరే విధంగా అత్యంత పారదర్శకంగా అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. అసెంబ్లీలో ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్ వాస్తవానికి దగ్గర గా ఉందని తెలిపారు. 3లక్షల 4వేల కోట్ల బడ్జెట్ లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6గ్యారెంటీల అమలుకు 56వేల కోట్లను కేటాయించిందని తెలిపారు. రాష్ట్ర బడ్జెట్ లో సాగు నీటి రంగానికి పెద్ద పీట వేస్తూ 23 వేల కోట్ల నిధులు కటాయించిందని తెలిపారు. ఏడాది లోగ దేవాదుల పెండింగ్ పనులను పూర్తి చేసి నియోజకవ ర్గంలోని ప్రతీ గ్రామానికి, ప్రతీ ఎకరానికి సాగు నీరు అందించే బాధ్యత తనదని హామీఇచ్చారు.లక్ష కోట్లు ఖర్చుచేసికట్టిన కాళేశ్వరం కుంగిపోయి పనికిరాకుండా పోయిందని అన్నారు. 5వేల కోట్లతో పూర్తి అయ్యే దేవాదుల ప్రాజెక్టు కు కనీసం 500కోట్లు కూడా ఖర్చు చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేవాదుల కాలువ లు పూడిక తో, చెట్లు పెరిగి అధ్వానస్థితిలో ఉన్నా పట్టించుకోని వారు ఇప్పుడు ఏ మొహం పెట్టుకొని దేవాదుల వద్దకు వెళ్తున్నారని ప్రశ్నించారు.దేవాదుల 3వ దశ పై ఏ అవగాహనతో మాట్లాడుతున్నారని, 3వ దశ టన్నెల్ పొడవు ఎంత, నీరు ఎక్కడికి వెళ్తుందో తెలియని వారు ఈ రోజు దేవాదుల పంపు హౌస్ వద్ద కు వెళ్లి ధర్నాలు చేస్తున్నారని మండిపడ్డారు. గత 15 ఏళ్ళు ఎమ్మెల్యే గా ఉండి ఏనాడూ కాలువల వెంట తిరగని వాళ్లు,కాలువలలో తట్టేడు మట్టితీయని వాళ్లు ఈ రోజు దేవాదుల కాలువల గురించి మాట్లాడటానికి కొంచమైనా సిగ్గు ఉండాలని ఆరోపించారు. ఇన్నేళ్లు గుర్తుకు రాని దేవాదుల పంపు హౌస్ ఈ రోజు గుర్తుకు వచ్చిందా అని ప్రశ్నించారు. దేవాదుల పెండింగ్ పనుల ను పూర్తిచేస్తే 6లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుం దని వెల్లడించారు. దేవాదులను పూర్తిచేసి చివరి ఆయ కట్టు వరకు సాగు నీరు అందించాలనే సంకల్పం తో కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోందని తెలిపారు. ఏడాది లోగ నియోజకవర్గం లోని ప్రతీ ఎకరానికి గోదావరి జలాలు అందిస్తానని హామీ ఇచ్చారు.ఎవరెన్ని విమర్శ లు చేసిన పట్టించుకోనని కేవలం నియోజకవర్గం అభి వృద్ధి మాత్రమే నాకున్న ఏకైక ఎజెండా అని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఆర్డిఓ డిఎస్ వెంకన్న, తహసిల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపీడీవో విజయ శ్రీ, మార్కెట్ చైర్ పర్సన్ జూలుకుంట్ల లావణ్య శిరీష్ రెడ్డి, ఆర్ఐ లు శ్రీకాంత్, సతీష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జూలుకుంట్ల శిరీష్ రెడ్డి,నాయకులు బెలిదె వెంకన్న, పోగుల సారంగపాణి, నీల గట్టయ్య, సింగపు రం వెంకటయ్య, ఇనుగాల వెంకటేశ్వర్ రెడ్డి, పెసరు సారయ్య, జీడి రమేష్, తదిత రులు పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
సోమవారం
24 మార్చి 2025
తెలంగాణ

# ఎవరు తెలంగాణ ఉద్యమకారులు?

ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం 2014 ప్రకారం 02 జూన్ 2014 న తెలంగాణ రాష్ట్ర అవతరణ జరిగింది. ఈ అవతరణ ఎన్నో దశాబ్దాల ఉద్యమాల ఫలితం అని యావత్ భారత దేశం మొత్తానికి తెలిసిన విషయమే. 01 నవంబర్ 1956 న హైదరాబాద్ రాష్ట్రాన్ని ఆంధ్ర రాష్ట్రంతో కలుపుతూ రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ చట్టం ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిన రెండు సంవత్సరాలకే సంగంరెడ్డి సత్యనారాయణ అలియాస్ ముచ్చర్ల సత్యనారాయణ గారు 1958లోనే అప్పటి ముఖ్యమంత్రి నీలం సంజీవ రెడ్డి గారి మీద "సంజీవ రెడ్డి మామా, సంజీవా రెడ్డి మామా, అయ్యయ్యో రామ రామా, సంజీవ రెడ్డి మామా, సునోజి మేరా గానా, కహతా హై తెలంగాణ, ఇన్సాన్ తుంకో మానా, ఐసా కబీ న జానా, బతాదియా జమానా, బందర్ కా కార్ నామా, సంజీవ రెడ్డి మామా" అని "ఏ యాద్ రక్కో ప్యారే, పాడేంగె పైజామా" అంటూ తన తిరుగుబాటు గళాన్ని వినిపించాడు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణలో ముఖ్య భూమిక పోషించిన కాళోజీ నారాయణ రావు గారు కూడా "ఎవరనుకున్నారు ఇట్లౌనని ఎవరనుకున్నారు" అని తన నిరసన గళాన్ని విప్పాడు. అలా ఎంతో మంది మేధావులు ఆంధ్రప్రదేశ్ లో కలిసి ఎరక్క పోయి ఇరుక్కున్న మనుకున్నారు. అలాంటి ఉద్యమాలతో ఆమరణ, రిలే నిరాహార దీక్షలతో వందల మంది ఆత్మబలిదనాలతో 1969 లో జరిగిన మహా ఉద్యమం ఎంత గొప్పగా జరిగిందో అంతే గొప్పగా నీరు గారింది. కొండా లక్ష్మణ్ బాపూజీ గారు తెలంగాణ కోసం తన పదవికి రాజీనామా చేసి రాజీనామాల ఉద్యమానికి ఆద్యుడయ్యాడు. ఆ తరువాత 1996 నుండి మొదలైన తెలంగాణ ఉద్యమంలో మారోజు వీరన్న, బెల్లి లలితక్కల కృషి మరువలేనిది. గద్దర్ గారు "అమ్మా తెలంగాణమా ఆకలి కేకల గానమా" అని పాడుతూ తెలంగాణ స్థితిగతులను తెలంగాణకు జరిగే అన్యాయాలపై తన గళం విప్పాడు, ప్రొఫెసర్ జయశంకర్, ప్రొఫెసర్ కేశవ రావ్ జాదవ్, ప్రొఫెసర్ బియ్యాల జనార్ధన్ రావు ఇత్యాది మేధావులు వారి పరిశోధనలతో జన చైతన్య కార్యక్రమాలు అనేకం జరిగాయి. ఘటకేసర్ లోని మూసి టి.వి పిట్టల శ్రీశైలం గారు తన ఇద్దరు బిడ్డలకు ఒక బిడ్డ పేరు "మూసి" అని మరో బిడ్డ పేరు "తెలంగాణ కోకిల" అని పెట్టుకొని జర్నలిస్టుగా నిరంతరం తెలంగాణ కోసం పాటుపడ్డాడు. ఇలాంటి సందర్భంలో అప్పటి కాంగ్రెస్ పార్టీ తెలంగాణ నాయకులు వారి కేంద్ర నాయకులపై ఒత్తిడి తీసుకురావడం 2001లో కెసిఆర్ తెరాస పార్టీ పెట్టడం తరువాత ఉద్యమాలు రాజకీయం కావడంతో ఎన్నికలచ్చిన ప్రతిసారి తెలంగాణ అంశం నాయకుల్లోను, ప్రజలలోను చర్చకు రావడం జరిగేది. 2009 లో తెలంగాణ ఉద్యోగులకు విద్యార్థులకు వ్యతిరేకంగా హైదరాబాద్ ఫ్రీ జోన్ అని ఇచ్చిన సుప్రీం కోర్టు తీర్పుతో కెసిఆర్ ఆమరణ నిరాహార దీక్ష ప్రారంబించి ఖమ్మం జైల్లో నిమ్మ రసం తాగడంతో ఉస్మానియా విశ్వ విద్యాలయం తన ఉద్యమ విశ్వరూపాన్ని చూపించింది. తదనంతరం 09 డిసెంబర్ 2009 న వచ్చిన చిదంబరం ప్రకటనతో తెలంగాణ ఊపిరి పీల్చుకుంది. అయితేంక జరిగిన ఆంధ్రా నాయకుల రాజీనామా డ్రామాలతో అన్ని పార్టీల, అన్ని సంఘాల తెలంగాణ వాదులు జాక్ గొడుగు కింద నిరంతర కర్యాచరనలతో 02 జూన్ 2014 న జరిగే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం వరకు నిర్విరామంగా కృషి చేశారు. మొదటి తెలంగాణ అవతరణ దినోత్సవం వరకు కూడా తెలంగాణ ఉద్యమకారులకు ప్రశాంతంగా నిద్ర పట్టలేదనేది వాస్తవం. ఉద్యమ కాలంలో నీళ్ళు- నిధులు - నియామకాలుబీ పాలనలో భాగం %-% పైసలో భాగం అంటూ నినాదాలు పలికిన నాయకులు, తెలంగాణ రాష్ట్రం రాగానే ప్రతి ఇంటికో ఉద్యోగం అన్న నాయకులు, తెలంగాణ రాష్ట్రానికి మొదటి ముఖ్యమంత్రి దళితుడే అన్న నాయకులు, తెలంగాణ ఏర్పాటు తరువాత ఏం చేశారో చూశాము. తత్ఫలితం అందరం అనుభవిస్తున్నాం. తెలంగాణాలో



కొత్త కుటుంబాలకు రేషన్ కార్డులు కూడా గతిలేని పరిస్థితిలో బతుకుతున్నాం.

అందుకే తెలంగాణ ఉద్యమ స్ఫూర్తితో ఉద్యమ లక్ష్యాల అమలుకోసం ఉద్యమకారుల సంక్షేమం కోసం 19 సెప్టెంబర్ 2019న కొద్ది మంది ఉద్యమకారులతో సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆవిర్భవించింది. నాటి నుండి నిర్విరామంగా అనేక చైతన్య కార్యక్రమాలు చేస్తుంది. కరోనా మహమ్మారి విజ్రుంభించిన సమయంలో కూడా జూమ్ మీటింగుల ద్వారా ఉద్యమకారులను చైతన్య పరుస్తూ ఐక్యం చేస్తూ రాష్ట్రమంతా తిరుగుతూ ఇప్పటి వరకు వేలాది కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. వాటి ఫలితమే 2023 లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఉద్యమకారుల అంశాన్ని తన మేనిఫెస్టోలో పెట్టడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ తన ఆరు గ్యారంటీలలో కూడా ఉద్యమకారుల అంశాన్ని చేర్చింది. కానీ ఉద్యమకారుల కోసం స్పష్టమైన ప్రకటన ఏది కూడా ప్రభుత్వం నుండి అధికారికంగా రాలేదు. ప్రజాపాలన దరఖాస్తు ఫారంలో కూడా ఉద్యమకారుల వివరాలు సేకరించింది కానీ ఇంతవరకు ఏ ప్రకటన ఉద్యమకారులకు ఆశాజనకంగా ఇవ్వలేదు. ప్రజాపాలన దరఖాస్తులో కేసుల వివరాలు కూడా అడగడంతో కేసులు లేని అనేక మంది ఉద్యమకారులు మానసిక ఆందోళనకు గురి అవుతున్నారు. ఉద్యమకారులు అందరికి న్యాయం జరిగేలా స్పష్టమైన ప్రకటన చేసి అమలు చేయాల్సిన బాధ్యత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మీద ఉన్నది. కేసుల ప్రాతిపదికన, జైలు శిక్షల ప్రాతిపదికన ఉద్యమకారులను గుర్తిస్తామంటే అది చట్ట విరుద్ధం, రాజ్యాంగ విరుద్ధం అవుతుంది. ఎందుకంటే భారత దేశం అంతటా వర్తించే క్రిమినల్ ప్రొసీజర్ కోడ్, ఇండియన్ పీనల్ కోడ్ ప్రకారం పెట్టబడిన కేసులు, జైలు శిక్షలు ముద్దాయిలపై, నేరస్తులపై ప్రయోగించేవి. కాబట్టి ఆ ప్రాతిపదికన చేస్తే ముద్దాయిలను లేదా నేరస్తులను ఉద్యమకారులు అని గుర్తించినట్టు అవుతుంది. కానీ తెలంగాణ ఉద్యమం చేసిన కొందరిపైన వివిధ రకాల నేరారోపనలతో ఉద్యమాన్ని అణచి వేసే లక్ష్యంగా కేసులు పెట్టిన విషయం వాస్తవమే కానీ అదే ప్రాతిపదికన ఉద్యమకారులను గుర్తిస్తే అది చట్ట విరుద్ధమే అవుతుంది. అయితే అలాంటి వారిపైన అప్పటి నుండి ఇప్పటివరకు కోర్టుల్లో విచారణలు పూర్తి అయ్యే ఉంటాయి. కాకపోతే వేగంగా విచారణలు చేపించాలి. తప్పుడు కేసులు అని ఋజువైన బాధితులకు అప్పటి ప్రభుత్వం చేసిన తప్పులకు బాధ్యత వహిస్తూ ఆ బాధితులందరికీ తగిన నష్టపరిహారం చెల్లించటం సరియైన న్యాయం తప్ప ఆ కేసుల ప్రాతిపదికన వారిని ఉద్యమకారులు అని గుర్తిస్తామంటే అది రాజ్యాంగ విరుద్దమే అవుతుంది.

ఉత్తరాఖండ్ ఉదాహరణ: ఉత్తరాఖండ్ రాష్ట్రం కూడా అనేక ఉద్యమాలతోనే 09 నవంబర్ 2000 న ఏర్పాటయింది. రాష్ట్రం సిద్ధించిన అనతి కాలంలోనే ఉద్యమకారులను గుర్తించి అందరికి ఫ్రీ బస్సు పాస్ లు, విధాన సభ సచివాలయం లోకి ప్రత్యేక ప్రవేశాలను కల్పించారు. ఉద్యమకారులకు జిల్లా మేజిస్ట్రేట్‌తో గుర్తింపు కార్డులు జారీ చేశారు. అంతే కాకుండా 11/08/2004 న రెండు జి.ఓ.లు ఒకటి: 1269 ద్వారా 7 రోజులు ఆపైన రోజులు జైలు శిక్ష అనుభవించిన వారికి లేదా గాయాలైన వారికి ఏ పరీక్ష లేకుండా విద్యార్హతలను బట్టి గ్రూప్ 3 మరియు గ్రూప్ 4 పోస్టుల్లో ఉద్యోగాలు కల్పించారు. రెండు:1270 ద్వారా 7 రోజుల కన్నా తక్కువ జైలు శిక్ష అనుభవించిన వారికి అన్ని ప్రభుత్వ ఉద్యోగాలలో (గ్రూప్ 4 నుండి గ్రూప్ 1 వరకు) 10% హారిజంటల్ రిజర్వేషన్‌ను కల్పించారు. 50 సంవత్సరాల పైబడిన ఉద్యమకారులకు వారి కుటుంబ సభ్యులకు ఉద్యమకారుల లబ్ది అవకాశాలు కల్పించారు. 2007లో కరునేష్ జోషి మరియు 2009 లో నారాయణ్ సింగ్ రానా గార్ల రిట్ పిటిషన్ల వలన 11/5/2010 న ఆ రాష్ట్ర హైకోర్టు జడ్జ్ ఆ జి.ఓ.లు రాజ్యాంగంలోని ఆర్టికల్ 309 కు విరుద్ధంగా ఉన్నాయనడంతో 20/05/2010న ప్రభుత్వం ఆర్టికల్ 309 ప్రకారం కొన్ని రూల్స్ ఫ్రేం చేసింది. ఈ రూల్స్ ప్రకారం ఉద్యమకారులకు రాష్ట్ర పబ్లిక్ సర్విస్ కమిషన్ పరిధి దాటి ఒక్కసారికి గ్రూప్ 3 మరియు గ్రూప్ 4 ఉద్యోగ అవకాశాలు కల్పించింది. తదనంతర జి.ఓ లు 2006 లో, 2011 లో ఇచ్చిన జి.ఓ.ల ద్వారా రిజర్వేషన్లు ఉద్యమకారుల కుటుంబ సభ్యులందరికీ (భాగస్వామి, కొడుకులు, పెళ్ళికాని లేదా వితంతువైన కూతుర్లు మాత్రమే కుటుంబ సభ్యులు) వర్తిస్తాయని చెప్పింది. రాష్ట్ర హై కోర్టు పై రిట్ ను పిల్ గా స్వీకరించి, ఉద్యోగాలు పొందిన వారందరి డేటాను పరిశీలించి, శాంతియుతంగా ఉద్యమం చేసిన అమాయకులకు పరపతిలేని వారికి ఎవరికీ కూడా ఉద్యోగాలు ఇవ్వలేదు రౌడీలకు మాత్రమె ఉద్యోగాలు ఇచ్చారు అని 26/08/2013న హైకోర్టు డివిజన్ బెంచ్ అనడంతో ఆ రాష్ట్ర ప్రభుత్వం "ఉత్తరాఖండ్ ఉద్యమకారుల మరియు వారిపై ఆధారపడిన వారికి ప్రభుత్వ ఉద్యోగాల్లో రిజర్వేషన్ చట్టం - 2015" ముసాయిదాను తయారు చేసింది. రాష్ట్ర అసెంబ్లీ 2016 లో ఆ బిల్ పాస్ చేసింది కానీ గవర్నర్ ఆమోదం పొందలేదు. 2017లో హై కోర్టు డివిజన్ బెంచ్ లోని ఇద్దరు జడ్జిలలో ఒకరు జస్టిస్ ధ్యాని గారు ఉద్యమకారులకు న్యాయం జరగాలని అభిప్రాయపడ్డారు. ఉద్యమకారుల నిర్వచనం సరిగా లేకపోయినా అది ఎగ్జిక్యుటివ్ బాడీ తీసుకున్న నిర్ణయం కాబట్టి ఎవరూ తల దూర్చక్కర్లేదని ప్రభుత్వ నిర్ణయానికి అనుకూలంగా తీర్పిచ్చారు. కానీ మరో జడ్జిగారు అయిన జస్టిస్ సుధాంశు దులియా గారు మాత్రం చాలా నేర్పుతో సుదీర్ఘంగా, లోతుగా చర్చిస్తూ 55 పేజీల తీర్పిచ్చారు. ఉద్యమకారులకు న్యాయం జరగాలి, ఆర్టికల్ 309 ప్రకారం రాష్ట్ర ప్రభుత్వానికి రూల్స్ చేసే అధికారం ఉంది కానీ చేసిన రూల్స్ లో ఉద్యమకారులను గుర్తించే విధానం, ఉద్యమకారులు అంటే ప్రభుత్వం ఇచ్చిన నిర్వచనం రాజ్యాంగంలోని ఆర్టికల్ 14 మరియు ఆర్టికల్ 16 లకు విరుద్ధంగా ఉన్నదని అన్నారు. గాయమవడం అనే పదాన్ని నిర్వచించలేదని, %ఖాజ% సెక్షన్ 44 ప్రకారం తీసుకుంటే కూడా అది చట్ట విరుద్ధం అవుతుందని అన్నారు. స్వంత ఖర్చులతో కొందరు ఉద్యమకారులు వారి విలువైన పనులను వదులుకొని, విలువైన సమయాన్ని వెచ్చించి ర్యాలీలలో పాల్గొన్న వారిని, ధర్నాలు చేసిన వారిని, సాహిత్య పోరాటం చేసిన వారిని ఉద్యమకారులు కాదంటే ఎలా అని ప్రభుత్వాన్ని తులనాడారు. పేద ప్రజలుగా భావించి ఏదైనా లబ్ది చేయాలంటే ఉద్యమకారులు అందరిని పేద ప్రజలుగా భావించలేమని, ఆ ప్రకారంగా కూడా లబ్ది చేయడం కుదరదని చెప్పారు. స్వాతంత్ర సమరయోధులుగా భావించోచ్చా అంటే స్వాతంత్ర్య సమరయోధులు వలసవాద ప్రభుత్వంపై ఉద్యమించారు కానీ ఇక్కడ ఉద్యమకారులు స్వాతంత్ర భారత ప్రభుత్వంలోనే ఉద్యమించారు కాబట్టి స్వాతంత్ర్య సమర యోధులు అనడం వీలు కాదని కూడా చెప్పారు. అలాగే మహారాష్ట్రలో ప్రాజెక్ట్ ప్రభావిత ప్రజలకు ఇచ్చే లబ్ది మాదిరిగా ఉద్యమకరులందరికి లబ్ది ఇవ్వడం కూడా వీలు కాదని ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేఖంగా తీర్పిచ్చారు. మొత్తంగా ఉత్తరఖండ్ ప్రభుత్వం ఉద్యమకారులను నిర్వచించడంలో నిర్ధారించడంలో శాస్త్రీయత, తార్కికత లేకపోవడం కనబడుతుంది. ఒక జడ్జ్ గారు ప్రభుత్వ ఆర్డర్లను పక్కకు పెట్టినా మరొక జడ్జ్ గారు జోక్యం చేసుకోకపోయినా ఇద్దరి దృష్టిలో శాస్త్రీయమైన తార్కిక నిర్వచనం కావాలనేది నిర్వివాదాంశం. శాస్త్రీయమైన తార్కిక నిర్వచనం లేకుండా చట్టం చేసినా కూడా మళ్ళీ ఉద్యమకారుల ఉద్యమాలు ఆగవు అని కూడా నిస్సదేహంగా చెప్పవచ్చు.

దీన్ని బట్టి మన తెలంగాణ ప్రభుత్వం కూడా తగు జాగ్రత్తలు తీసుకొని ఆర్టికల్ 14 మరియు 16లకు బంగం కలగకుండా ఆర్టికల్ 309 ప్రకారం రూల్స్ ఫ్రేం చేసి ఉద్యమం చేసిన ప్రతి ఒక్కరికి న్యాయం చేయాల్సిన అవసరం ఉంది. ఆర్టికల్ 14 మరియు 16 లకు లోబడే ఉద్యమకారులను నిర్వచించాల్సిన బాధ్యత కూడా ఉంది. నాకున్న పరిమిత జ్ఞానం ప్రకారం ఉద్యమకారులంటే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం పార్టీలు, సంఘాలకు అతీతంగా 1969 ఉద్యమ సందర్భంలో గానీ 1996 నుండి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం వరకు గానీ కనీసం 6 నెలల కాలం పాటు తెలంగాణ రాష్ట్ర అవతరణ కోసం ఏ రకంగా పని చేసినా కూడా వారిని ఉద్యమకారులు అనవచ్చని నా అభిప్రాయం. 6 నెలలు సహవాసం చేస్తే వారు వీరైనారు అని సామెతలో ఉన్నట్టు, 6 నెలలు ఉద్యమం చేసిన వారికి ఉద్యమ స్ఫూర్తి మనసులో నాటుకుపోతుందని భావించి 6 నెలల కాలం అని అనడం జరిగింది. సవరణలు అవసరమైతే ఎవరైనా విజ్ఞులు, ప్రాజ్ఞులు, మేధావులు సవరించవచ్చు.

ఉద్యమకారుల గుర్తింపు ప్రక్రియ కూడా ఈ క్రింది విధంగా ఉంటే బాగుంటుందని భావిస్తున్నా. ప్రభుత్వం స్వయంగా కానీ లేదా ఏదైనా కమిటీ లేదా కమిషన్ వేసి గానీ ఒక బహిరంగ నోటిఫికేషన్ జారీ చేసి నిర్ణీత గడువులోగా ఉద్యమకారులు అని భావించే వారందరి దగ్గరి నుండి దరఖాస్తు, సెల్ఫ్ అటెస్టేడ్ అఫ్ఫిడవిట్ తో (అఫ్ఫిడవిట్ లో ఉద్యమకారులు వారు ఉద్యమం చేసిన కార్యక్రమాలు, అందుబాటులో ఉన్న ఆధారాలు మరియు వారి కుటుంబ సభ్యులందరి విద్యా, ఆర్థిక వివరాలు తెలుపుతూ) స్వీకరించాలి. అలా స్వీకరించిన అన్ని దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి సమగ్రంగా విచారణలు చేసి సరియైన ఉద్యమకారుల దరఖాస్తులను మాత్రమె పరిగణించి అలాంటి ఉద్యమకరులందరికి గుర్తింపు కార్డులు జారీ చేయాలి. అలాంటి ఉద్యమకారులలో వారికి ఇప్పటి వరకు జరిగిన లబ్ది ప్రాతిపదికన మరియు వారి పేదరిక ప్రాతిపది కన పేద ఉద్యమకారులకు ఇప్పటి వరకు ఏ లబ్ది అందని వారికి ప్రథమ ప్రాధాన్యతగా ఉద్యమకారుల సంక్షేమ పతకాలను అమలు చేస్తూ ఉద్యమకారులు అందరికి న్యాయం చేస్తే బాగుంటుంది. తెలంగాణ ప్రభుత్వం ఈ విన్నపాన్ని పరిగణలోకి తీసుకొని ఒక మంచి నిర్ణయాన్ని త్వరలోనే ప్రకటించాలని ఆశిస్తున్నాను.



- మోకాటి రాంబాబు,
రాష్ట్ర కో-ఆర్డినేటర్, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం,
7799080866.

# సాహితీ సౌరభములు

ఆకాశమంత అవకాశం ఉన్న అందిపుచ్చుకునే అవకాశం అరుదుగా ఏ కొద్దిమంది కో మాత్రమే వస్తుంది. అలా తను విద్యార్థిగా ఏ కళాశాలలో చదువుకున్నాడో ఆ కళాశాలలోనే ఆచార్యులుగా, ప్రధానాచార్యులుగా విధులు నిర్వహించడం అపురూపమైన విషయం. అలా ఆ అవకాశాన్ని దక్కించుకున్న అరుదైన సాహితీ మూర్తులలో డాక్టర్ యల్లంభట్ల నాగయ్య ముఖ్యులు. జనగామ జిల్లా పాలకుర్తి మండలంలోని గూడూరు గ్రామానికి చెందిన సంప్రదాయ కుటుంబంలో జన్మించిన నాగయ్య గారు బహుశా ఆ పరిసర ప్రభావం వల్ల కాబోలు మహాకవి పాల్కురికి సోమనాథుడు, బమ్మెర పోతనల ప్రభావంతో తెలుగు భాషా సాహిత్యాల పట్ల అభిరుచిని పెంపొందించుకొని వరంగల్ లోని విశ్వేశ్వర సంస్కృత ఆంధ్ర కళాశాలలో విద్యార్థిగా, ఆచార్యులుగా, ప్రధానాచార్యులుగా రాణిస్తూనే పలు గ్రంధాలు రాశారు. ముఖ్యంగా క్రీస్తు శకం 1124 లో విరియాల మల్లడు వేయించిన




శాసనంగా గూడూరు వారి స్వగ్రామం. డాక్టర్ నాగయ్య గారు తెలంగాణ ఉద్యమం ఊపందుకుంటున్న సమయంలో భాషా సాహిత్యాల నేపథ్యంగా సైద్ధాంతిక నేపథ్యాన్ని సమకూర్చాలనే దృక్పథంతో కళాశాల తరపున తెలంగాణ ప్రాచీన సాహిత్యం, తెలంగాణ ఆధునిక సాహిత్యం, తెలంగాణ సమకాలీన సాహిత్యం అంటూ ముచ్చటగా మూడు విలువైన , గ్రంథాలకు సంపాదకత్వం వహించి ప్రచురించారు. అంతకు మునుపే విశ్వేశ్వర తరంగిణి, తెలంగాణ సంస్కృతాంధ్ర కవులు రచయితలు, తెలుగులో చారిత్రక కావ్యాలు, స్వాతంత్రోద్యమ స్ఫూర్తితో వెలువడిన దేశభక్తి కవిత్వం, వేయిపడగలు పున సమీక్ష మొదలైన గ్రంథాలు వెలువరించారు. సంస్కృతాంధాలలో నిష్ణాతులైన నాగయ్య గారు ప్రముఖ రచయిత ఆర్.ఎస్.సుదర్శనం నవలలపై పరిశోధన చేసి కాకతీయ విశ్వవిద్యాలయం నుంచి డాక్టరేట్ డిగ్రీని అందుకున్నారు. కవి పండితుల నిలయంగా భావింపబడే మడికొండ సాహితీ మూర్తుల కృషిని వివరించారు. ముఖ్యంగా వరంగల్లులోనూ ఇతర ప్రాంతాలలోనూ జరిగిన సాహితీ సదస్సులలో వారు సమర్పించిన పాతిక వ్యాసాలను సాహితీ సౌరభములు పేరుతో విలువైన విమర్శన గ్రంధాన్ని వెలువరించారు. ఇవన్నీ కూడా వస్తునిష్ఠ గల వ్యాసాలు కావడం విశేషం. ఇవన్నీ డాక్టర్ నాగయ్య గారి నిరంతర అధ్యయనానికి, పరిశీలనకు,పరిశోధనకు అద్దం పడుతూనే తెలుగు సాహిత్య విమర్శను పరిపుష్టం చేస్తున్నాయి. 242 పుటలు గల ఈ గ్రంథం తెలుగు భాషా సాహిత్య విద్యార్థులకే కాక బోధకులకు ఆచార్యులకు కూడా అది ప్రధాన ఆకర గ్రంథం గా నిలుస్తుంది. ఈ గ్రంథాన్ని తనకు పాఠాలు చెప్పిన గురువర్యులకు అంకితం ఇవ్వడం బంగారానికి పరిమళం అబ్బినట్లు అయింది.

సమాజం సాహిత్యం అనే వ్యాసంలో సమాజ వ్యక్తీకరణమే సాహిత్యం అంటూ ప్రపంచంలోని ఏ దేశ ప్రజల పైన అయినా కూడా ఆయా దేశాలలో ఉత్పత్తి అయ్యే సాహిత్యం ఎంతో ప్రభావం చూపుతుంది. సమాజంలోని ప్రజలకు అనుభవం సమకూర్చటం, విజ్ఞానానికి ప్రోత్సాహం ఇవ్వటం, మానవతా దృక్పథం కలిగించటం ద్వారా సాహిత్యం ఎక్కువ ప్రయోజన కారి కాగలదు అంటూ ఉపదేశించే వాటికంటే ఆలోచన రేకెత్తించే రచనలే గొప్పవి అన్నారు. మడికొండ వాస్తవ్యులైన పల్లా దుర్గయ్య గారు ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు శాఖ నుండి 1942లో ఎంఏ పట్టాను పుచ్చుకున్న పండితులు. వారు ప్రబంధ వాంగ్మయ వికాసం పై ప్రామాణికమైన పరిశోధన చేసి డాక్టరేట్ డిగ్రీని సాధించారు. అల్లసాని పెద్దన మను చరిత్ర ప్రబంధ రాజం. భువన విజయంలో ఆయనది కీలక పాత్ర. పెద్దన ప్రవరుని గుణగణాలను వర్ణిస్తూ అపురి బాయకుండు...... విలాసుడై అనే పద్యంలో మకరాంక శశాంక శబ్దాలు మన్మధ చంద్రుని అర్థ పరంగా కాకుండా మకరాంకుడనగా మొసలి గుర్తు టెక్కముగలవా డనియు, శశాంకుడనగా కుందేలు గుర్తు మచ్చ కలవాడనియు, ఇరువురు అందగాండ్రే అయినా వీరిలో ఒక్కొక్కరికి ఒక్కొక్క లోపం ఉందని కానీ ఈ లోపాలు ఏమి లేకుండా మనసు చేత ఊహించుకొని తెలుసుకొనదగిన సౌందర్య తెలుసుకొనదగి, ప్రవరుడని వ్యాఖ్యానించారు. ఇది దుర్గయ్య గారి లోనారసిన లోకజ్ఞత అని చెప్పవచ్చు. బహుభాషా వేత్త, రాజనీతిజ్ఞులు స్వర్గీయ పీ.వీ.నరసింహారావు సాహిత్య రచనల అందలి విశేషాలను వివరిస్తూ నాగయ్య ప్రత్యేక వ్యాసాన్ని రాశారు. తొలినాళ్లలో పద్యాలు, భావ కవితలు రాసిన ఆయన రచనల్ని గమనించినప్పుడు భారతీయ తాత్వికచింతన అనేది అంతర్వాహినిగా గోచరిస్తు ఒదన్నారు. ఆయన రాజకీయ రంగంలో తల మునుకలై ఉన్న తామరాకుపై నీటి బొట్టులా తమ ప్రత్యేకతను చాటు కున్నారు. వివిధ హోదాలలో ఉండి పలు రంగాలకు సంబంధించి అనేక సంస్కరణలు చేపట్టారు. స్వాతంత్ర రజోత్సవ వేళ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా 15.8.1972 అర్ధరాత్రి సమయాన అసెంబ్లీలో వినిపించిన ఈ నిద్రాణ నిశీధి మహిత జాగృతి పుంజముగా వెలుగుటయే నా తపస్సు, వెలిగించుట నా ప్రతిజ్ఞ అనే కవిత పివి సాహిత్య తత్వానికి అద్దం పడుతుంది. అలాగే ప్రజా కవి కాళోజీ షష్టిపూర్తి సందర్భంగా బ్రహ్మనీకు పొరపాటున పాపుల వయసు ఇచ్చుగాక, కాలుడు మా కాళన్నను కలకాలం మరచుగాక అన్న కవితోక్తులు ఆయన ఆత్మీయతను చాటుతున్నాయి.పీవీ రచనలు అనగానే చాలామందికి గుర్తొచ్చే కథ గొల్ల రామక్క, ఆనాటి సామాజిక పరిస్థితులలో ఎటు దిక్కు మొక్కు లేని ఒక ముసలి పేదరాలు ఒక విప్లవ యువకుడికి ఆశ్రయం ఇచ్చిన వైనం ఈ కథలో పాఠకులకు ఆశ్చర్యం గొలుపుతుంది. పీడిత ప్రజా ఉద్యమాల పట్ల గ్రామీణ ప్రజలకు ఉన్న నిబద్ధత నిమగ్నత ఈ కథ వల్ల తెలుస్తుంది. కవి సామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ గారి వేయి పడగలను సహస్రఫణ్ పేరుతో హిందీలోకి అనువదించారు. హిందీ మూలాన్ని తాను తెలుగులోకి తెచ్చాను అనుకుంటున్నట్లు ఉందని ఒక సందర్భం లో విశ్వనాథ చమత్కరించారని అంటారు. అలాగే పివి ఆత్మకథ 752 పేజీలు గల లోపలి మనిషి దానొక ఆత్మకథాత్మక చారిత్రక నవలగా చెప్పవచ్చు. ఆనంద్ పాత్రలో ఉన్నది పివియే. అందులో ఒక చోట కొంతమంది జన సమూహాన్ని అలగా జనం అనుకుంటారు. అచింతేంద్రయతి ఆస్థాన పండితుడని అతడే వేయి స్తంభాల గుడి శాసనాన్ని రచించాడని చెప్పారు. గజ సాహిని అయిన జయపసే నాన్ని నృత్తరత్నావళి అనే గ్రంధాన్ని రచించాడని దాని ఆధారంగానే రామప్ప శిల్పాలను తీర్చిదిద్దారని వివరించారు. ముఖ్యంగా విద్యానాధుని ప్రతాపరుద్ర యశోభూషణం అలంకార శాస్త్ర సర్వస్వ సంగ్రహంగా అభివర్ణించారు. అద్దంకి గంగాధరుడు తాను రచించిన తపతి సంవరనోపాఖ్యానమును అతనికి అంకితం ఇచ్చాడు. పొన్నగంటి తెలగన్న యయాతి చరిత్ర, సారంగు తమ్మయ్య వైజయంతి విలాసము, మరింగంటి సింగరాచార్యుల రామాయణము, రామదాసు కీర్తనలు, శతకము గోలకొండ నవాబుల కాలంలోనే వెలువడ్డ రచనలు అన్నారు. ఆంగ్లభాష సాహిత్యాల పరిచయం వల్ల తెలుగులో ఏర్పడిన అనేక ప్రక్రియల్లో ఏకాంకిక ఒకటిని వస్తు స్థల కాలైక్యములు కలిగి పరిమిత కాలంలో ఒకే అంకముగా ప్రదర్శింపబడేది ఏకాంకిక అన్నారు. మానవ మనుగడకు సంబంధించి అతని అనుభవాన్ని, అనుభూతిని, మానసిక స్థితిని ఏకాంకికలో చిత్రించవచ్చు అని చెబుతూ పరిమిత సంఖ్యలో పాత్రలు, క్లుప్తమైన సంభాషణలు, కథనంలో వేగం ఉండాలన్నారు. అలాగే సర్వారాయుడు రచించిన గ్రామ కచేరి తొలి ఏకాంకికగా పేర్కొన్నారు. ఈ వ్యాసం ఏకాంకిక ప్రక్రియను పాఠకులకు సరళ సుబోధకంగా పరిచయం చేస్తున్నది. అధిక్షేప కవులుగా చేతనావర్త కవుల్లో ఒకరైన ఆచార్య పేర్వారం జగన్నాథం గారి విమర్శ గ్రంథాలైన సాహిత్యవలోకనం, సాహితీ వసంతం, జగన్నాటకం, సాహితీ సౌరభం, అభ్యుదయ కవిత్వానంతర ధోరణులు, సాహిత్యం సమాజం రాజకీయాలు, మొదలైన గ్రంథాలను అనుశీలించి దేశీయత భూమికగా వారు సాహిత్య విమర్శను సంపన్నం చేశారన్నారు.

ఇలా డాక్టర్ యల్లంభట్ల నాగయ్య వెలువరించిన సాహితీ సౌరభములు తెలుగు సాహిత్య విమర్శకు మరో కొత్త చేర్పు. ఉత్తమ విమర్శకునికి కావలసిన నిశిత పరిశీలన, నిష్పక్షపాత బుద్ధి, అధ్యయనం, అవగాహన, అనుభవం, పరిశోధన తత్వం వెరసి నాగయ్య గారు ఉన్నత ఉత్తమ విమర్శకుడు అనడానికి సాహితీ సౌరభములు సాక్ష్యంగా నిలుస్తున్నది. ఈ సాహిత్య పరిమళాలు పరివ్యాప్తం కావాలని ఆశిస్తూ వారిని అభినందిస్తున్నాను.



డాక్టర్ శంకరమంచి
శ్యాంప్రసాద్
99 891 48 305

# డోనాల్డ్ ట్రంప్ తలతిక్క విధానాలు!



అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ తలతిక్క విధానాలు అక్కడ ఉంటున్న విదేశీయులను మాత్రమే కాదు మొత్తం ఇతర దేశాల లోను కలకలం ఒకవైపు టారీఫ్ పెంపును ట్రంపు ప్రతిష్టాత్మకంగా తీసుకొని అమెరికా ఆర్థిక పరిస్థితి నీ బాగు చేయడం కోసం టారీ ఫ్ లు విధించడమే అని వెనకడుగు వేసే పరిస్థితి లేదని స్పష్టంగా పేర్కొంటున్నారు. ఇందులో భారతదేశం కూడా ఉంది భారతదేశ వ్యవసాయంగా ఉత్పత్తులను కూడా ట్రంప్ టార్గెట్ చేశారు.

**లక్షల మంది లీగల్ స్టేటస్ క్యాన్సిల్!**

5.30 లక్షల మంది లీగల్ స్టేటస్ క్యాన్సిల్‌ను అమెరికాలో ఆ దేశ అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ నిర్ణయంతో అమెరికాలోని మనవాళ్ళు లో అభద్రత చోటు చేసుకోవడం పెరిగింది. ఇప్పటికే అక్రమ వలసదారులపై ట్రంప్ సర్కార్ ఉక్కుపాదం మోపారు. ఇప్పుడు తాత్కాలిక వలసదారులపై ట్రంప్ కన్నెర్ర చేశాడు. దేశంలో తాత్కాలిక నివాస హోదాను రద్దు చేస్తున్నట్లు ప్రకటన చేశారు. ఈ నిర్ణయంతో అమెరికాను వీడనున్న వారు దాదాపు 5.30 లక్షల మంది ఉంటారు, అంటున్నారు. వీరందరూ క్యూబా, హైతీ, నికరాగ్వా, వెనిజులా దేశాలకు చెందిన పౌరులు డొనాల్డ్ ట్రంప్ రెండోసారి అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత నుంచి వలసల విషయంలో కఠినంగా వ్యవహరిస్తున్నారు.అక్రమవలసదారులపై ట్రంప్ సర్కార్ ఉక్కుపాదం మోపుతోంది. వారిని దేశం నుంచి వెళ్లగొడుతున్న తీరు ,విషయం తెలిసిందే. ఇప్పుడు తాత్కాలిక వలసదారులపై ట్రంప్ కన్నెర్ర చేశారు. దేశంలో తాత్కాలిక నివాస హోదాను రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. దాదాపు ఒక నెలలో వారిని దేశం నుంచి బహిష్కరించే అవకాశం ఉందని హోంల్యాండ్ సెక్యూరిటీ విభాగం శుక్రవారం తెలిపింది.

**ఏప్రిల్ 24తో వారి లీగల్ స్టేటస్ రద్దవుతుందని వెల్లడించారు**

అమెరికాపై భారత్ నిర్ణయం తీసుకోవాలి. అమెరికా మద్యం మీద భారత్ 150 శాతం టారిఫ్ పెడితే మేము వారి వ్యవసాయ ఉత్పత్తుల మీద 100 శాతం టారిఫ్ పెడుతమని అమెరికా వైట్ హౌస్ ప్రతినిధి పేర్కొంటారు.భారత్ సహ ఇతర దేశాలపై టారిఫ్ తదితర విషయాలు చెప్పడానికి ఏప్రిల్ 2 న వైట్ హౌస్ కు రావాలని పాత్రికేయులకు, ఆమె ఆహ్వానం పలుకుతుంది.భారత దేశంకు ఇది సంకట సమయం, పీఎం నరేంద్ర మోడి విపక్షాల మద్దతు తీసుకోవాలి.అహం పక్కకు పెట్టాలి

**ట్రంప్ హెచ్చరికలు.**

అంతర్జాతీయంగా ఇది దేశం కు అమెరికా నుంచి అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ చేస్తున్న హెచ్చరిక గా పరిగణించాలి! దోస్తులైన, శత్రువులైన అందరూ అమెరికాకు ద్రోహం చేశారని, అందరి మీద టారిఫ్ పెట్టుడే అంటాడు. ట్రంప్ ఇలా రెండు వారాల క్రితమే పేర్కొనడం చూసాము. ఇప్పుడు ఏప్రిల్ రెండో తారీఖు నాడు పెద్ద ఎత్తున ఇందుకోసం పత్రికా సమావేశాన్ని కూడా వైట్ హౌస్ లో ఏర్పాటు చేస్తున్నారు. ఈలోపు విపక్షాల ను పిలిచి వారి సలహాలు తీసుకోవాలి. పీఎం నరేంద్ర మోడీ ఈ సంకట పరిస్థితి నుంచి దేశాన్ని బయటపడేయాలి! కనీసం ఇప్పుడైనా కలిసి పని చేయండి.

**1994 పివి నరసింహారావు కాలంలో**

ఉదాహరణకు పీవీ నరసింహారావు పీఎంగా ఉన్నపుడు పాకిస్తాన్ ఇండియా పై మానవ హక్కుల ఉల్లంఘనలు ఆరోపణలు చేస్తుంది. ఆ సమయంలో ఒక ప్రతినిధి వర్గం ను పంపిస్తారు. అప్పుడు దానికి మనం మాజీ ప్రధాని వాజ్పేయి నాయకత్వం వహించారు. అప్పుడు విదేశాంగ మంత్రిగా సల్మాన్ ఖుర్షీద్, జమ్ము కాశ్మీర్ ముఖ్యమంత్రిగా ఫారుక్ అబ్దుల్లా కూడా బృందంలోఉన్నారు. అలాగే 2001లో అమెరికాతో సమస్య ఏర్పడింది. అప్పుడు వాజపేయి ప్రధానిగా ఉన్నారు. అప్పుడు బర్ధన్, సుర్జిత్ సిపిఐ, సిపిఎం లీడర్ల ను వాజ్పేయి ఉదయం బ్రేక్ ఫాస్ట్ కు పిలిచి చర్చిస్తారు.

**ఇరాక్ మీద యుద్ధానికి సపోర్ట్ కోరితే!**

ఇరాక్‌పై యుద్ధానికి తమకు సపోర్ట్ చేయాలని అమెరికా కోరుతుంది. 17,000 మంది భారత సైనికులను పంపాలంటుంది. దానికి వాజ్పేయి నిరాకరిస్తారు. అయితే డిప్యూటీ పిఎం అద్వానీ మాత్రం పంపిస్తే తప్పేందంటారు. అయినా చివరికి దీనిపై అందరూ కలిసి అమెరికా ప్రతిపాదనను తిరస్కరించి అమెరికాను ఈ విషయంలో కన్విన్స్ చేయగలిగారు .ఇది కేవలం అధికార విపక్ష పార్టీల ఏకాభిప్రాయంతోనే సాధ్యమైంది అని పేర్కొ నవచ్చు! ఇలాంటి చాలా విషయాలు అంతర్జాతీయ, జాతీయపరంగా సమస్యల పరిష్కారానికి అఖిలపక్షం అంతా కలిసి నిర్ణయాలు తీసుకున్న దాఖలాలు ఉన్నాయి. మద్యం టారిఫ్‌కు వ్యవసాయ ఉత్పత్తి కి సంబంధం ఏమిటి? ప్రస్తుతం అమెరికా వైఖరి భారతదేశానికి ప్రమాదకరంగా తయారైంది. మన ఆర్థిక పరిస్థితిని కుదేలు చేసే ఆలోచనలు మాత్రమే కాదు వ్యవసాయ రంగం పైన కూడా భారీగా భారం వేసే పరిస్థితి కనిపిస్తున్నది. మద్యం ధరలు పెంచితే దానికి దారి వేస్తే దాన్ని వ్యవసాయ రంగం ఉత్పత్తులతో ముడి వేయడం పోల్చడం ఎంతవరకు సమంజసం ఇలాంటి విషయాలపై వెంటనే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఫాల్స్ ప్రెస్టేజ్ కు పోకుండా రాహుల్ గాంధీ సహ అందర్నీ చర్చలకు ఆహ్వానించాలి. తప్పనిసరిగా ఇది మన దేశ ప్రతిష్టకు, ఆర్థిక పరమైన విషయానికి సంబంధించింది కాబట్టి అందరూ కలిసి వస్తారు. ఎవరి సలహాలు వారు ఇస్తారు! వాటిని పాటించాల్సిన బాధ్యత విస్మరించరాదు. 11 ఏళ్ల నరేంద్ర మోడీ పాలనలో ఒక్కసారి కూడా విపక్షాలతో ఆయన మంచిగా ఉన్న సందర్భం లేదు. అయినప్పటికీ విషయం చాలా తీవ్రమైంది. కాబట్టి అందరినీ ఆయన తెలిసి మాట్లాడాలి. విపక్షాలు కూడా విషయంపై సీరియస్‌గా స్పందించాలి. ఈరోజు కాకుంటే రేపటికి సమయం లేదు ఏప్రిల్ 2 ఎంతో దూరం లేదు.



ఎండి.మునీర్
సీనియర్ జర్నలిస్ట్, విశ్లేషకులు,
9951865223,

# వేసవి కాలం దృష్ట్యా గ్రామాల్లో తాగునీటి సమస్య రావొద్దు

- ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక పారదర్శంగా జరగాలి
- రేషన్ షాపుల్లో ఉగాది నుండి సన్న బియ్యం పంపిణీ జరగాలి
- కొత్త రేషన్ కార్డుల అర్హుల ఎంపిక ప్రాసెస్ పూర్తి చేయాలి
- మండల, జిల్లా అధికారులు సమన్వయం చేసుకొని సమస్య పరిష్కారానికి చొరవ చూపాలి
- హుస్నాబాద్ నియోజకవర్గ అభివృద్ధిపై సమీక్షా సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్

**హుస్నాబాద్, మార్చి 23 (జనంసాక్షి) :** హుస్నాబాద్ నియోజకవర్గంలోని మూడు జిల్లాల్లో ఉన్న ఏడు మండలాల్లో వేసవి కాలం దృష్ట్యా తాగునీటికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సిద్దిపేట, కరీంనగర్, హనుమకొండ జిల్లాల అడిషనల్ కలెక్టర్‌లు, జిల్లా, మండల స్థాయి అధికారులు, పంచాయతీ సెక్రటరీలతో సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు. గ్రామాల్లో తాగునీటితో పాటు ఇతర ఏ సమస్యలు వచ్చిన అధికారుల దృష్టికి తీసుకురావాలని మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. సమస్య నా దృష్టికి తీసుకురాకుండా అధికారులు సమస్య పరిష్కారం చేయకుండా ప్రజలు ఇబ్బందులు పడితే అధికారులదే బాధ్యత అని హెచ్చరించారు.గ్రామాల్లో తాత్కాలిక బావులు ,బోర్లను తీసుకొని పైప్ లైన్ మోటార్లు బిగించి నీటి సదుపాయం కల్పించాలని ఆదేశించారు. నియోజకవర్గంలోని వివిధ మండలాల్లోనీ ఏ ఏ గ్రామంలో ఏ సమస్యలు ఉన్నాయని మంచి నీటి సమస్యలు కాకుండా రోడ్లు ఇతర ఏ సమస్యలు ఉన్నా ఆరా తీశారు. గ్రామాల్లో ఉన్న సమస్యల పై ఇప్పటికే ఉన్న ప్రొసీడింగ్స్ ను మూడు రోజుల్లో క్లియర్ చేస్తామని తరువాత సమస్యలు లేకుండా




చూడాలన్నారు. ఎల్కతుర్తి మండలం ధామర గ్రామంలో మంచి నీటికి ఇబ్బందులు ఉండడం ధర్మసాగర్ నుండి దామర పైప్ లైన్ వేయడానికి మంత్రి పొన్నం ప్రభాకర్ తక్షణమే 20 లక్షలు మంజూరు చేశారు. ఆర్డబ్ల్యూఎస్ సమస్యల పై టోల్ ఫ్రీ నెంబర్‌కి కాల్ చేసి సమస్యపై పిర్యాదు చేయాలన్నారు. నవాబ్ పేట లో వాగులో ఉన్న బావి నుండి పైప్ లైన్ కోసం నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. గ్రామాల్లో పంచాయతీ సెక్రటరీ, మండల అధికారులు ,జిల్లా అధికారులు , ఏఈ, డీఈ, ఈ ఈ, ఎస్ఈ సమన్వయం చేసుకోవాలని సూచించారు.

**ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక పారదర్శకంగా జరగాలి**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్లు నియోజకవర్గానికి 3500 ఇళ్లు మంజూరు అయ్యాయని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరగాలని ఆదేశించారు. ప్రతి గ్రామానికి ఇందిరమ్మ ఇళ్లు రావాలన్నారు. ఇళ్లు లేని పేదలకు మొదటి ప్రాధాన్యత కల్పించాలని ఇందులో రాజకీయ ప్రభావం ఉండదన్నారు. త్వరలోనే లబ్ధిదారుల ఎంపిక పూర్తి చేసి ఇళ్ల నిర్మాణాలు చేపట్టేలా వారికి సహకరించాలని సూచించారు.

**రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం పంపిణీ**

ఉగాది నుండి రాష్ట్ర ప్రభుత్వం రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. లబ్ధిదారులకు కచ్చితంగా సన్న బియ్యం పంపిణీ చేయాలని ,దొడ్డు బియ్యం కలపడం ,ఇప్పటికే ఉన్న దొడ్డు బియ్యం ఇవ్వడం లాంటివి చేయవద్దని సూచించారు.కొత్త రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియకు ఎంపిక ప్రాసెస్ వేగంగా పూర్తి చేయాలని సూచించారు. హుస్నాబాద్ నియోజకవర్గం ఉన్న మూడు జిల్లాల పరిధిలో రేషన్ కార్డుల లబ్దిదారుల ఎంపికకు మీ సేవ ,ప్రజా పాలన ద్వారా గ్రామ సభల్లో వచ్చిన అప్లికేషన్‌లలో అర్హుల ఎంపిక పూర్తి చేయగానే రేషన్ కార్డుల పంపిణీ జరుగుతుందని తెలిపారు.వరి ధాన్యం కొనుగోలు విషయంలో అధికారులు రైతులకు ఇబ్బందులు లేకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అధికారులు సమన్వయం చేసుకొని కొనుగోలు ప్రక్రియ జరగాలి. అధిక తూకం చేస్తే చర్యలు ఉంటాయి. ప్రతి కొనుగోలు కేంద్రం వద్ద వాటర్ , లైటింగ్ ఏర్పాటు చేసుకోవాలన్నారు.

**రాజీవ్ యువ వికాసం గ్రామ స్థాయి వరకు వెళ్లాలి**

రాష్ట్ర ప్రభుత్వం యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపర్చడానికి ప్రతిష్టాత్మకంగా తీసుకొస్తున్న రాజీవ్ యువ వికాసం గ్రామ స్థాయి వరకు వెళ్లాలి. ఎస్సీ ,ఎస్టీ, బీసీ,మైనార్టీ లకు అర్హులైన వారికి కుల వృత్తులు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి 50 వేల నుండి 4 లక్షల వరకు ఆర్థిక సహాయం చేయడానికి ఇప్పటికే అప్లికేషన్లు ప్రారంభం అయ్యాయి.దీనిని గ్రామాల్లో పెద్ద ఎత్తున ఉపయోగించుకునేల అవగాహన కల్పించాలనీ సూచించారు. నియోజకవర్గంలో ఉన్న ఈజీఎస్ పనులు వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం రెండు లక్షల రైతు రుణమాఫీ ,200 యూనిట్ల ఉచిత విద్యుత్ ,500 కి గ్యాస్ ,సన్న వడ్లకు బోనస్ అందిస్తున్నామని తెలిపారు. ఒక హుస్నాబాద్ నియోజకవర్గంలోని 250 కోట్ల రూపాయలు రుణమాఫీ జరిగిందన్నారు. సమీక్ష సమావేశంలో కరీంనగర్, సిద్దిపేట, హనుమకొండ, మూడు జిల్లాల అడిషనల్ కలెక్టర్లు, మండల అధికారులు, హుస్నాబాద్ అన్ని గ్రామాల పంచాయతీ సెక్రటరీలు పాల్గొన్నారు.

## గీతా కార్మికులకు రక్షణగా కాటమయ్యా రక్షక కవచములు




- కాటమయ్యా రక్షక కిట్లు పంపిణీ చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్

**హుస్నాబాద్, మార్చి 23 (జనంసాక్షి) :** హుస్నాబాద్ తిరుమల గార్డెన్స్ లో వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ సిద్దిపేట ఆధ్వర్యంలో కాటమయ్యా రక్షక కవచములు (సేఫ్టీ కిట్స్) పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ముఖ్య అతిథిగా రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరయ్యారు. ఈమేరకు కాటమయ్య రక్షక కవచాలు ఎలా ఉపయోగించాలి అనే దానిపై శిక్షకులు వివరణ ఇచ్చారు.హుస్నాబాద్ నియోజకవర్గంలో మొదటి దశలో 300 రెండవ దశలో 500 కిట్స్ పంపించేనున్నట్లు తెలిపారు. సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గీతా కార్మికులు రేణుకా ఎల్లమ్మ ఆశీస్సులతో అందరూ బాగుండాలని అన్నారు. హుస్నాబాద్‌లో గతంలో కాటమయ్య రక్షక కవచాలు పంపిణీ చేసినట్లు గుర్తు చేశారు. హుస్నాబాద్‌లో మరో 500 మందికి కాటమయ్య రక్షణ కవచాలు పంపిణీ చేశారు.మొదటి దశలో 10 వేలు, రెండవ దశలో 10 వేలు పంపిణీ జరుగుతుంది ... మూడవ దశలో కూడా 10 వేలు పంపిణీ చేయనున్నారు.శిక్షణ ఇచ్చిన తరువాతనే కాటమయ్య కిట్స్ పంపిణీ చేయనున్నారు.జూన్ తరువాత తెలంగాణలో 40 లక్షల తాటి ఈత మొక్కలు పెంపకం జరుగునంది.ప్రభుత్వం చెరువు కట్టలు స్థలాలు ఏర్పాటు చేసి, బోర్లు సంక్షన్ చేయనున్నారు. మొక్కలు పెంచి పెరిగేలా చర్యలు చేపట్టనున్నారు.

ఫారెస్ట్, ఎక్సైజ్ ,పంచాయతీ రాజ్ చెట్లు పెంచి పెరగడానికి నీళ్ళు పోయడానికి గీతా పారిశ్రామిక శాఖతో సమన్వయం చేసుకోనున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 40 లక్షల ఈత తాటి మొక్కలు పెంచడానికి గీత కార్మికులు సిద్ధం చేసుకోవాలి.హైదారాబాద్ లో ఉన్న నీరాకేఫ్ టూరిజం నుండి గీతా పారిశ్రామిక కార్పొరేషన్‌కి అప్పగించారు. కాటమయ్య రక్షక కవచాలు తాటిచెట్లు ఎక్కేవారు మాత్రమే తీసుకోని వాడాలని మంత్రి సూచించారు. కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ గరిమా అగర్వాల్ , సిద్దిపేట గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి, గీతా కార్పొరేషన్ ఎండి ఉదయ్, హుస్నాబాద్ , కోహెడ ,సైదాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ లు తిరుపతి రెడ్డి, బోయిని నిర్మల ,సుధాకర్ తదితర అధికారులు , ముఖ్య నేతలు పాల్గొన్నారు.

## రాజగోపాల్ పేట గ్రామంలో ఈతవనం దగ్ధం

- గుర్తుతెలియని వ్యక్తుల వల్ల సుమారుగా 300 ఈత చెట్లు దగ్ధం



**నంగునూరు, మార్చి 23 (జనం సాక్షి) :** సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం రాజగోపాల్ పేట గ్రామంలోని గౌడ సొసైటీ కి సంబంధించిన ఐదు ఎకరాలలో ఈత వనంలో సుమారుగా 300 చెట్లు అగ్నికి పూర్తిగా మంటల్లో మాడి పోయాయి. గుర్తుతెలియని వ్యక్తుల చర్యలకు ఈతవనం పూర్తిగా దగ్ధం కావడంతో వృత్తిని నమ్ముకున్న గీత కార్మికులకు జీవనోపాధి కోల్పోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. సుమారుగా 20 కుటుంబాలు నమ్ముకున్న గీతా కార్మిక వృత్తిని ఉపాధి కోల్పోవడంతో తీవ్ర ఆవేదన గురవుతున్నారు. ఈ సంఘటన పట్ల అధికారులు ప్రభుత్వం చర్యలు తీసుకొని ఇలాంటి చర్యలకు పాల్పడ్డ వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వం గీత కార్మికులను ఆదుకోవాలని కోరారు. గత ప్రభుత్వంలో స్థానిక ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు బోరు మోటారు మంజూరు చేశారని తెలిపారు. పెంచిన ఈత వనంలోని చెట్లు గీత కార్మికులకు చేతికందే లోపే ఇలాంటి సంఘటన జరగడం చాలా బాధాకరమని గౌడ సంఘం మాజీ అధ్యక్షులు రంగు శ్రీనివాస్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్‌తో పాటు అధికారులు, జిల్లా కలెక్టర్, ఎక్సైజ్ అధికారులు పరిశీలించి గీత కార్మికులకు న్యాయం చేకూర్చాలని కోరారు.

# ప్రజల సంక్షేమమే మా లక్ష్యం

- ఎంఎల్‌ఏ గూడెం మహిపాల్ రెడ్డి
- రెండు లక్షల 50 వేల రూపాయల విలువైన ఎల్‌ఓసి అందజేత

**పటాన్‌చెరు, మార్చి 23 (జనంసాక్షి) :** నియోజకవర్గ పరిధిలోని ప్రజల సంక్షేమం, ఆర్థికాభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నామని పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్‌చెరు మండలం ఐనోలు గ్రామానికి చెందిన రాములు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. మెరుగైన వైద్యం కోసం. స్థానిక నాయకులు ఎమ్మెల్యే జీఎంఆర్ దృష్టికి తీసుకొని రాగా.. ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా సాయం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ మేరకు మంజూరైన రెండు లక్షల 50 వేల రూపాయల ఎల్‌ఓసి అనుమతి పత్రాలను రాములు కుటుంబ సభ్యులకు ఎంఎల్‌ఏ జీఎంఆర్ అందచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, గ్రామ మాజీ సర్పంచ్ శంకర్ రెడ్డి, సీనియర్ నాయకులు శంకర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



## ఇసుక అక్రమంగా రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవు

**కోహెడ, మార్చి 23 (జనం సాక్షి) :** మండలంలోని తంగళ్లపల్లి గ్రామ శివారు లో అక్రమంగా డంపు చేసిన సుమారు 60 టన్నుల ఇసుకను పట్టుకున్న కోహెడ పోలీసులు తెలిపారు. గ్రామ శివారులో గుర్తుతెలియని కొంతమంది వ్యక్తులు ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక డంపు చేసినారని నమ్మదగిన సమాచారంతో కోహెడ పోలీసులు వెళ్లి డంపును స్వాధీనం చేసుకొని తదుపరి తగిన చర్యల నిమిత్తం కోహెడ తహశీల్దార్ సురేఖకు వివరాలు అందజేసినట్లు ఎస్సై పుల్లా అభిలాష్ తెలిపారు. అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు.



## పిల్ల పుట్టకముందే కుల్ల కుడుతున్న విపక్షాలు

- బిజెపి రాష్ట్ర సీనియర్ నేత నాగురావు నామాజీ



**నారాయణపేట జిల్లా బ్యూరో, మార్చి 23 (జనం సాక్షి) :** డిలిమిటేశన్ విషయంలో విపక్షాల పార్టీలు పిల్ల పుట్టక ముందే కుల్ల కుట్టినట్లు వ్యవహరిస్తున్నాయని బిజెపి రాష్ట్ర సీనియర్ నేత నాగు రావు నామాజీ ఒక ప్రకటనలో విమర్శించారు. అసలు కేంద్ర ప్రభుత్వం డిలిమిటేషన్ విషయంపై ఎలాంటి నిర్ణయం తీసుకాకున్నా దక్షణ భారత దేశం లోని విపక్షాల పార్టీలు రాద్దాంతం సృష్టిస్తున్నాయనీ అన్నారు.నిన్న చెన్నైలో జరిగిన విపక్ష పార్టీల సమావేశంలో పాల్గొన్న పార్టీలన్నీ ఒక దొంగల ముఠా అని అన్నారు.వారు సాధించిన అభివృద్ధి చెప్పుకోవడానికి ఏమీ లేక ప్రాంతీయ ద్వేషాలను రెచ్చగొడుతున్నయని అన్నారు.ఆ సమావేశంలో పాల్గొన్న సిఎం లు,పార్టీల నాయకులు పీకల్లోతు అవినీతిలో కూరుకున్న పార్టీలే నని అన్నారు. అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు, పార్టీలు మద్యం కుంభకోణంలో ఆరోపణలు ఎదుర్కొంటున్నయనే అన్నారు. వారి అవినీతి మరకలు బయటపడొద్దనే కానీ పోని డిలిమిటేషన్ కు తెర తీశాయని అన్నారు. ఎందరు ఎన్ని కుట్రలు చేసినా బిజెపి నీ అడ్డుకోలేరని స్పష్టం చేశారు.కాగా రాష్ట్రంలో కయ్యం ఆడుతూ కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు అక్కడ ఎలా కలిగాయని ప్రశ్నించారు. దీంతో బిఆర్ఎస్, కాంగ్రెస్ ఒక్కటేనన్న విషయం రుజువైందని అన్నారు. రానున్న రోజుల్లో ఆరెండు పార్టీల కు తగిన బుద్ధి చెప్పాలని ప్రజలను కోరారు.

## నేరాల నిర్మూలన, శాంతి భద్రతల పరిరక్షణకు కార్డెన్ అండ్ సెర్చ్

- వనపర్తి డీఎస్పీ వెంకటేశ్వరావు

**వనపర్తి క్రైమ్, మార్చి 23 (జనంసాక్షి) :** నేరాల నిర్మూలన, శాంతి భద్రతల పరిరక్షణ కై కార్డెన్ అండ్ సెర్చ్ చేయడం జరుగుతుందని, వనపర్తి డీఎస్పీ వెంకటేశ్వరావు అన్నారు. ఆదివారం వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఆదేశాల మేరకు వనపర్తి సీఐ,ఎం. క్రిష్ణ, వనపర్తి పట్టణ ఎస్సై, హరిప్రసాద్, ఆధ్వర్యంలో సీఐలు 2, ఎస్సైలు 12 మంది మొత్తం 88 మంది పోలీసు అధికారులు, సిబ్బందితో కలిసి వనపర్తి టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని రాంనగర్ కాలనీలలో పోలీసులు ఆకస్మికంగా కార్డెన్ అండ్ సెర్చ్ తనిఖీలు నిర్వహించి సుమారు 300 ఇళ్లను సోదాలు చేశారు. పత్రాలు సరిగా లేని మరియు నెంబర్ ప్లేట్ లేని 1, కార్లు 3, ఆటో 62 ద్విచక్రవాహనాలు మొత్తం 66 వాహనాలు అదుపులోకి తీసుకొని సీజ్ చేసి వనపర్తి టౌన్ పోలీస్‌స్టేషన్ కు తీసుకువెళ్లారు. సంబంధిత వాహనాల యజమానులు తమ వాహనాల పత్రాలను చూపించి వాహనాలను తీసుకువెళ్లాలని అన్నారు.ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ నేరాల నిర్మూలన కొరకే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించడం జరుగుతుందని, ప్రజల రక్షణ, ప్రజలకు భద్రత భావం, సెన్సాఫ్ సెక్యూరిటీ కల్పించడం గురించి , ఎవరైనా కొత్త వ్యక్తులు గాని నేరస్తులు గాని వచ్చి షెల్టర్ తీసుకుంటున్నారా అనే విషయం కూడా తెలుస్తుందని , ఈ కార్యక్రమం ద్వారా తెలుస్తుందని అన్నారు. ప్రభుత్వ పాలసీకి వ్యతిరేకంగా నిషేధిత గుట్కా ల మరియు గుడుంబా తయారీ, గంజాయిని విక్రహిచడం, పీడీస్ రైస్ అక్రమ రవాణా, కలప అక్రమ రవాణా వంటి చట్టవ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. గుడుంబా, గుట్కా, గంజాయి లాంటి అక్రమ వ్యాపారం, చట్ట వ్యతిరేకమైన కార్యాకలాపాలకు పాల్పడకూడదన్నారు. వాహనాలు నడిపేటప్పుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలి అని సూచించారు. డ్రైవింగ్ లైసెన్స్ అందరు కలిగి ఉండాలి అన్నారు. చిన్న పిల్లలకు వాహనాలు ఇవ్వరాదని సూచించారు. వాహనాల సంబందించిన ధ్రువపత్రాలు రిజిస్ట్రేషన్, ఇన్సూరెన్స్, పొల్యూషన్ కలిగి ఉండాలి అన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా ఉండి ఏదైనా ప్రమాదం జరిగిన సమయంలో ఇన్సూరెన్స్ వర్తించదు మరియు ఇన్సూరెన్స్ గడువు ముగిశాక ముందే దానిని రెనివల్ చేపించుకోవాలని సూచించారు. మహిళల భద్రతే పోలీసుల లక్ష్యం అన్నారు. మహిళలు, యువతులు, చిన్నపిల్లలతో మర్యాదగా ప్రవర్తించి వారిని గౌరవించాలి. మన కుటుంబసభ్యులతో ఎంత మర్యాదగా ఉంటామో బయట వారితో కూడా అలాగే మెదలాలని సూచించారు. మహిళ పట్ల, చిన్న పిల్లలపట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన, వారిని మానసిక, శారీరకంగా హింసించిన వారిపట్ల చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటాం కేసులు నమోదు చేయడం జరుగుతుంది అని తెలిపారు. ప్రజలు, మహిళలు ఆపద సమయంలో, ఎవరైనా



చట్టవ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడిన, యువకులు గుంపులుగా ఏర్పడి బహిరంగ మద్యపానం సేవించిన, ప్రజా శాంతికి భంగం కలిగించే విధంగా ప్రవర్తించిన వెంటనే స్థానిక పోలీసులకు లేదా డయల్ 100 కు కాల్ చేసి సమాచారం ఇవ్వాలని తెలిపారు. సమాచారం ఇచ్చే అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయి అన్నారు. ప్రజల రక్షణ, ప్రజలకు పోలీసులు ఎప్పుడూ అందుబాటులో ఉంటారు అనే భరోసా నమ్మకం కలిగించే కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమంలో భాగంగానే కమ్యూనిటీ కాంటాక్ట్ పోలీసింగ్ ప్రోగ్రాం కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని దీనికి ప్రజలు సహకరించాలని కోరారు. కాలనీలలో మరింత స్వీయ రక్షణ కొరకు సీసీ. కెమెరాలను అమర్చుకోవాలని ఈ విషయంలో పోలీసుల సహకారం ఉంటుందని, భద్రతా పరమైన అంశాలలో సీసీ కెమెరాలు కీలక పాత్ర వహిస్తాయని తెలిపారు. మీ కాలనీలో ఎవరైనా కొత్తవారు అనుమానాస్పదంగా తిరుగుతూ ఉంటే వెంటనే డయల్ 100కు గాని సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ చేసిన వెంటనే చర్యలు చేపడతామన్నారు. తనిఖీలు నిర్వహించడం వలన నేరాల రేటు తగ్గుతాయని ప్రజలకు మరింత రక్షణ కల్పించవచ్చని తెలిపారు. సైబర్ నేరగాళ్ల పట్ల జాగ్రత్తగా ఉండాలని మనకు తెలిసినటువంటి నెంబర్ నుంచి వచ్చిన మెసేజ్లను లింకును ఓపెన్ చేయొద్దని, అత్యాశకు పోయి లాటరీ వచ్చిందని, లోన్ వచ్చిందని వచ్చిన, ఏదైనా గిఫ్ట్‌లు వచ్చాయని ఫోన్ కాల్స్ వచ్చిన మెసేజ్ లు వచ్చినా వెంటనే వాటికి సమాధానమిస్తూ ఓటిపి లను పిన్ నెంబర్లను చెప్పకూడదు. సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయిన ట్లయితే వెంటనే 1930 లేదా డయాల్ 100 కి కాల్ చేసి ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో వనపర్తి సిఐ, ఎం, కృష్ణ, కొత్తకోట సిఐ, రాంబాబువనపర్తి పట్టణ ఎస్సై ,హరిప్రసాద్,వనపర్తి రూరల్ ఎస్సై, జలేందర్ రెడ్డి, అన్ని పోలీస్టేషన్ల ఎస్సైలు, ఏఎస్సైలు, హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుల్స్, మహిళ కానిస్టేబుళ్లు. హెూంగార్డ్స్, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మెదక్ - రామాయంపేట బస్టాండ్స్ ఆధునీకరణపై పటిష్ట చర్యలు





- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్
- మెదక్ టు రామాయంపేట సైకిల్‌పై కలెక్టర్ పర్యటన

**మెదక్ జిల్లా బ్యూరో, మార్చి 23 (జనం సాక్షి) :** రామాయంపేట మెదక్ బస్టాండ్స్ ఆధునీకరణ పై పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. ఆదివారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా కలెక్టర్ రాహుల్ రాజ్ మెదక్ నుండి రామాయంపేట బస్టాండ్ వరకు సైకిల్ పై వెళ్లి రామయంపేట బస్టాండ్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం అక్కడి నుండి తిరుగుప్రయాణంలో ఆర్టీసీ బస్సులో మెదక్ చేరుకున్నారు. రామాయంపేట బస్టాండ్‌లో త్రాగునీరు, ప్రయాణికులు సేదతీరు బస్టాండ్‌లో ఉన్న బెంచీలు, ఇతర వసతులను పరిశీలించారు. శుభ్రత కు సంబంధించి ఆర్టీసీ డిఎంకు పలు సూచనలు చేశారు. అనంతరం రామాయంపేట టు మెదక్ ఆర్టీసీ బస్సులో కలెక్టర్ దంపతులు ప్రయాణిస్తూ మహాలక్ష్మి పథకం గురించి మహిళలను అడిగి ఆరా తీశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మెదక్ నియోజకవర్గ అభివృద్ధిపై శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు అహర్నిశలు కృషి చేస్తున్నారని, వారి సహకారంతో ఆర్టీసీ బస్టాండ్లను ఆధునికరించి బస్టాండ్లో మెరుగైన సౌకర్యాలు కల్పించాలని ఉద్దేశంతో ముందుకు పోతున్నామని చెప్పారు. అందులో భాగంగానే మెదక్,రామాయంపేట బస్టాండ్‌ను సందర్శించడం జరిగిందన్నారు. మహిళా సాధికారత లక్ష్యంగా మహిళలకు ఆర్టీసీ మహాలక్ష్మి పథకం సత్ఫలితాలు దిశగా ముందుకు పోతుందని, సరిపడా బస్సులు ప్రయాణికులకు కేటాయించి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. మహిళా శక్తి ద్వారా మహిళా సంఘాలకే స్వయంగా బస్సులు కొనుగోలు చేయించి ఆర్టీసీకి అద్దెకి తిప్పిన ఎడల వారి ఆర్థిక అభివృద్ధికి ఎంతో దోహదం చేసిన వాళ్ళవుతామని తెలిపారు. బస్టాండ్లోలో తాగునీరు, పరిశుభ్రత, ప్రయాణికులకు సౌకర్యాలు బాగుగా ఉన్నాయని చెప్పారు. ఇంకా మెరుగైన సౌకర్యాలపై దృష్టి సారిస్తామని అన్నారు. మెదక్ బస్టాండ్ లో ఎక్స్ట్రా ప్లాట్ఫామ్స్ ఏర్పాటు చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. నూతన బస్సులు మెదక్ జిల్లాకు మంజూరయ్యే విధంగా నివేదికలు పంపించామని చెప్పారు. ప్రభుత్వం ఆర్టీసీ అభివృద్ధి చేసే దిశగా సానుకూల ధోరణితో వ్యవహరిస్తుందని వివరించారు. మహిళా ప్రయాణికులకు ఎక్కువ బస్సులు కేటాయించి వారి ప్రయాణానికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా మహాలక్ష్మి పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డిఎం సురేఖ సంబంధిత ఆర్టీసీ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

**మెదక్ టు రామయంపేటకు కలెక్టర్ దంపతుల సైక్లింగ్**

మెదక్ కలెక్టర్ రాహుల్‌రాజ్, ఆయన సతీమణి మెదక్ నుండి రామాయంపేట బస్టాండ్ వరకు సైక్లింగ్ చేశారు. క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా ఈరోజు ఉదయం సుమారుగా 22.7 కిలోమీటర్లు సైకిల్ పై మెదక్ నుంచి రామయంపేట పట్టణానికి చేరుకున్నారు. రామాయంపేట పట్టణంలోని ఆర్టీసీ బస్టాండు ఆకస్మికంగా తనిఖీ చేశారు. బస్టాండ్లో శుభ్రతకు సంబంధించి ఆర్టీసీ డీఎం సురేఖకు పలు సూచనలు చేశారు. అనంతరం అక్కడి నుండి తిరుగు ప్రయాణంలో ఆర్టీసీ బస్సులో ఇరువురికి టికెట్ తీసుకొని మెదక్ చేరుకున్నారు. ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తూ మహాలక్ష్మి పథకం గురించి మహిళలను అడిగి ఆరా తీశారు. ఆర్టీసీ బస్టాండ్లను ఆధునికీకరించి బస్టాండ్లలో మెరుగైన సౌకర్యాలు కల్పించా అనే ఉద్దేశంతో ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ఇందులో భాగంగానే మెదక్, రామాయంపేట బస్టాండ్లను సందర్శించడం జరుగుతుందన్నారు.

# ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఇందిరమ్మ కమిటీ సభ్యులు పని చేయాలి

- ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి

**తాండూరు, మార్చి 23 (జనంసాక్షి) :** ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఇందిరమ్మ కమిటీ సభ్యులు పని చేయాలని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని ఎస్వీఆర్ గార్డెన్స్ లో నియోజకవర్గ పరిధిలో గల ఇందిరమ్మ కమిటీ సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరైయ్యారు.ఏడాది పాలనలో చేసిన అభివృద్ధి, సంక్షేమంపై సభను ఉద్దేశించి పలువురు నేతలు మాట్లాడారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇళు మంజూరు చేయాలనేదే సీఎం లక్ష్యమన్నారు. ప్రతి పేదోడి సొంతింటి కళ నెరవేరే సమయం ఇది. దీనిలో భాగంగానే ముఖ్యమంత్రి ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 3500 ఇండ్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. మన తాండూరు అసెంబ్లీ పరిధిలో కూడా మండలానికి ఒక గ్రామం పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రారంభించడం జరిగిందన్నారు.ఇందిరమ్మ ఇళ్ల మంజూరు విషయంలో ఎలాంటి



పైరవీలకు తావు లేకుండా నిజమైన అర్హులకే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు, పార్టీ కార్యకర్తలు, నాయకులు సమిష్టి నిర్ణయాలు తీసుకొని అర్హులను ఎంపిక చేయాల్సి ఉంటుందని సూచించారు. ప్రజల కోసం పని చేస్తూ పార్టీ బలోపేతానికి కూడా ఇందిరమ్మ కమిటీ సభ్యులు, నాయకులు కృషి చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంబడే ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ పకడ్బందిగా అమలు చేసి చూపుతున్నా మన్నారు. వచ్చే రెండేళ్లలో తాండూర్ లో రహదారుల సమస్య ఉండదని వేల్లడించారు.గతంలో ఎన్నడు లేని విధంగా గ్రామాలలో సీసీరోడ్లు, డ్రైనేజీ నిర్మాణానికి అధిక మొత్తంలో నిధులు తెచ్చి, నాణ్యమైన పనులు చేసే విధంగా అధికారులను నాయకులను ప్రోత్సహించడం జరిగింది. ఈ ప్రాంతం బాగుపడాలంటే ఇక్కడ విద్యావ్యవస్థ అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో తాండూర్ నియోజకవర్గానికి 200 కోట్ల రూపాయలతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణానికి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. తాండూర్‌లో ఏ చిన్నపాటి వర్షం పడిన సముద్రాన్ని తలపిస్తుంది, భవిష్యత్తులో ఇలా జరగకూడదనే ఉద్దేశంతో గొల్లచెరువు, చిలుక వాగు ప్రక్షాళన పనులు ప్రారంభమయ్యాయి. అతి త్వరలో తాండూర్ మున్సిపల్ పరిధిలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం, కాగ్న నది నుండి మంచి నీటి సరఫరా కూడా చేపట్టబోతున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలో గల ఇందిరమ్మ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సోలార్ ప్యానళ్ల ఏర్పాటుతో ఎన్నో ప్రయోజనాలు



**ఉప్పల్, మార్చి 23 (జనం సాక్షి) :** కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి విద్యుత్ ఉత్పత్తి కోసం సోలార్ ఫ్యానళ్ల ఏర్పాటుతో ఎన్నో రకాల ప్రయోజనాలు ఉన్నాయని ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.ప్రత్యామ్నాయ విద్యుత్తు ఉత్పత్తితో వినియోగదారులకు లాభదాయకంగా కూడా ఉంటుందన్నారు.ఉప్పల్ డివిజన్ గణేష్ నగర్ లోని అపురూప జగపతి హైట్స్ లో ఏర్పాటు చేసిన చేసిన సోలార్ ఫ్యానళ్ల ను కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి ప్రారంభించారు.స్వచ్ఛందంగా సోలార్ ఫ్యానళ్లను అసోసియేషన్ ఏర్పాటు చేసుకోవడాన్ని ఈ సందర్భంగా కార్పొరేటర్ రజితాపరమేశ్వర్ రెడ్డి అభినందించారు. సోలార్ ఫ్యానళ్ల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం కూడా సహకారంతో ప్రోత్సాహాన్ని కూడా అందిస్తోందన్నారు.కార్యక్రమంలో అపురూప జగపతి హైట్స్ అధ్యక్షులు సుబ్బలక్ష్మి ,భాస్కర్ ,సాయి ,పవన్ ,శంకర్ ,ప్రవీణ్ ,కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి ముసుగు తొలగింపు

- జనంసాక్షి కథనానికి అధికారుల స్పందన

**పి.ఏ.పల్లి, మార్చి 23 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్రంలో ఉపాధ్యాయ,గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల కారణంగా ఉమ్మడి మండల వ్యాప్తంగా వివిధ రాజకీయ పార్టీల నాయకుల విగ్రహాలకు, శంకుస్థాపన శిలాఫలకాలకు ఎన్నికల కోడ్ కారణంగా అధికారులు ముసుగులు వేశారు. కానీ ఎన్నికల కోడ్ ముగిసి కొన్ని రోజులు గడుస్తున్నా కూడా అధికారులు వివిధ రాజకీయ పార్టీ నాయకుల విగ్రహాలకు, శంకుస్థాపన శిలాఫలకాలకు ముసుగులు తొలగించలేదు. ఈ నెల 21న ప్రచురించిన ఎన్నికల కోడ్ ముగిసిన..ముసుగులు తొలగించలే..! అనే జనంసాక్షి శీర్షిక కథనానికి అధికారులు స్పందించారు. మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి అధికారులు ముసుగులు తొలగించారు. ఈ విషయాన్ని వెలుగులోకి తెచ్చిన జనంసాక్షి పత్రికను పలు రాజకీయ పార్టీల నాయకులు, ప్రజలు కృతజ్ఞతలు తెలుపుకున్నారు.





# విద్యార్థుల ఇండ్లను సందర్శించిన ఎంఈఓ



**మల్దకల్, మార్చి 23 (జనంసాక్షి) :** మండల పరిధిలోని మల్దకల్,పెద్దొడ్డి గ్రామములలోని మల్దకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థుల ఇండ్లకు,వసతి గృహము (ఎస్సీ హాస్టల్)వెళ్లి వారు చదువు చున్నారా లేదా అని ఎంఈఓ సురేష్ పరిశీలించారు.విద్యార్థుల తల్లి తండ్రులను,హాస్టల్ వార్డెన్ ను కలిసి పరీక్షలు పూర్తి అయ్యేవరకు వారము రోజులు విద్యార్థులు సెల్ ఫోన్ లకు దూరంగా ఉంటూ సమయం వృథా చేయకుండా మిగతా పరీక్షలు చక్కగా వ్రాసే విధముగా చూడమని ఆదేశించారు. ఆదివారం ఉదయం ఐదు గంటలకు ప్రతి విద్యార్థి ఇంటికి వెళ్లి సందర్శించారు.ఉత్తీర్ణత శాతాన్ని పెంచేందుకు చదువుపై ప్రత్యేక దృష్టి పెట్టారు. ఆయన వెంట ఉపాధ్యాయులు జాకీర్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# లోక కళ్యాణం కోసమే గోమాత కళ్యాణం

- గోమాత ఆదరణతో సకలదేవుల పూజ ఫలం
- సనాతన ధర్మ ప్రకారం గోమాత లక్ష్మీదేవి స్వరూపం
- ఏప్రిల్ 4న అంబాత్రయ క్షేత్రంలో గోమాత కళ్యాణం
- హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ రాక
- శ్రీశ్రీశ్రీ ఆదిత్య పరాశ్రీ స్వామి



**నారాయణపేట జిల్లా బ్యూరో, మార్చి 23 (జనం సాక్షి) :** లోకకళ్యాణం కోసం గోమాత కళ్యాణం కార్యక్రమం ఐదవ సారి అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నామని అంబాత్రయ క్షేత్రం వ్యవస్థాపకులు శ్రీశ్రీశ్రీ ఆదిత్య పరా శ్రీ స్వామి అన్నారు. ఆదివారం ఉట్కూర్ మండలంలోని బిజ్వార్ గ్రామంలో వెలసిన అంబాత్రయ క్షేత్రంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. 2021లో మొదటిసారి గోమాత కల్యాణం నిర్వహించమన్నారు.వచ్చే నెల నాలుగవ తేదీన శుక్రవారం ఉదయం 9,9 నిమిషాలకు 5వ సారి నిర్వహించనున్న గోమాత కల్యాణానికి వధువు పేరు అరుంధతి వరుడు పేరు వశిష్ట వధూవరులకు గోమాత కళ్యాణం జరుపుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోని ఉన్నతాధికారులకు అలాగే తెలంగాణ రాష్ట్రానికి చెందిన హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ కు ఆహ్వానం అందజేయడం జరిగిందని తెలిపారు. సనాతన ధర్మం ప్రకారం గోమాత లక్ష్మీదేవి స్వరూపమని గోమాత ఆరాధనతో సకల దేవుళ్ళ పూజ ఫలం లభిస్తుందని తెలిపారు. కావున హిందూవు బంధువులందరూ అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

# గ్రామదేవతల క్షేత్రాలపై పరిశోధనలు జరగాలి

**హయత్‌నగర్, మార్చి 23 (జనం సాక్షి) :** ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంచిర్యాల తెలుగు శాఖ, తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి, పీ ఏం ఉషా ల ఆధ్వర్యంలో " తెలంగాణ క్షేత్రాలు – అక్షర దర్శనం " అనే అంశంపై రెండు రోజుల జాతీయ సదస్సును నిర్వహించారు. ఈ సదస్సులో కవి, రచయిత, గాయకులు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇబ్రహీంపట్నం తెలుగు శాఖ సహాయ ఆచార్యులు డాక్టర్ చింతల రాకేశ్ భవాని పాల్గొని " రంగారెడ్డి జిల్లా క్షేత్రాలు – అక్షర దర్శనం " అనే అంశంపై పత్ర సమర్పణ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రాకేశ్ భవాని మాట్లాడుతూ సదస్సు ద్వారా రంగారెడ్డి జిల్లాలో ఎంతో సాహిత్య, చారిత్రక ప్రాధాన్యత కలిగి వెలుగు లోకి రాని క్షేత్రాలు ఎన్నో ఉన్నాయని వాటిని తన పరిశోధన పత్రంలో వివరించినట్లు వారు తెలియజేశారు. క్షేత్రాలకు సంబంధించి సాహిత్యపరమైన అనేక విషయాలపై లోతైన పరిశోధన చేయవలసిన ఆవశ్యకత ఎంతో ఉన్నదని అన్నారు. జిల్లాలో



ప్రాచుర్యం లేని ఆనేక క్షేత్రాలకు సంబంధించి అనేక విషయాలను, గ్రామ దేవతలకు సంబంధించిన క్షేత్రాలపై పరిశోధన చేయవలసిన అవసరం ఉందన్నారు. డాక్టర్ రాకేశ్ భవాని ని సదస్సు చైర్మన్ డాక్టర్ చక్రపాణి, చరిత్ర పరిశోధకులు డాక్టర్ సంఘనపట్ల నరసయ్య, కన్వీనర్ డాక్టర్ హరీశ్, కో కన్వీనర్ రాజు మోరే, అకాడమిక్ కో ఆర్డినేటర్ డాక్టర్ గంగయ్యలు శాలువాతో సన్మానించి, ప్రశంసా పత్రం, జ్ఞాపికతో సత్కరించారు.

# నిరు పేదలకు వైద్య సేవలు అభినందనీయం

- వినాయక సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వైద్య శిబిరం
- కర్ణాటకలోని కాళికాదేవి జాతర ఉత్సవాలలో వైద్య సేవలు



**తాండూరు, మార్చి 23 (జనంసాక్షి) :** వినాయక సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ద్వారా పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించడం అభినందనీయమని కల్కి భగవాన్ అన్నారు. ఆదివారం కర్ణాటక రాష్ట్రం చించోల్లి తాలూకా కొరివి తాండాలో జరిగిన కాళికాదేవి జాతర ఉత్సవాలలో తాండూరు వినాయక సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. జాతరలో ఆసుపత్రి వైద్యులు పేదలకు ఉచితంగా వైద్య పరీక్షలు చేశారు.బీపీ, షుగర్, జ్వరం తదితర సమస్యలకు పరీక్షలు చేసి మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన కల్కి భగవాన్, సంత్ విఠల్ మహారాజ్ లు ఆసుపత్రి సామాజిక సేవను కొనియాడుతూ అభినందించారు. ఇదేవిధంగా పేదలకు మెరుగైన వైద్య సేవలను అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు డా. మాలాశ్రీ, డా. ఆకాంక్ష, డా. తుకారాం, పవార్ తదితరులు పాల్గొన్నారు.

# పద్మశాలీలు అన్ని రంగాలలో ఎదగాలి

**నంగునూరు, మార్చి 23 (జనం సాక్షి) :** పద్మశాలీలు అన్ని రంగాలలో ఎదగాలని సిద్దిపేట జిల్లా అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్, సీనియర్ న్యాయవాది దాడుల ఆత్మ రాములు అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేత సిద్దిపేట జిల్లా అదనపు పీపీగా సీనియర్ న్యాయవాదిగా నియమితులైన సాదుల రాములును పద్మశాలి సమాజం ఆధ్వర్యంలో ఆదివారం నంగునూరులో ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయవాది సాదుల ఆత్మ రాములు మాట్లాడుతూ తన సేవలను గుర్తించి కాంగ్రెస్ ప్రభుత్వం సిద్దిపేట్ జిల్లా కోర్టు అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా నియమించిందని, తనకు బాధ్యతలు అప్పగించిన కాంగ్రెస్ ప్రభుత్వానికి, ప్రభుత్వ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. పద్మశాలి ముద్దుబిడ్డ, ఎమ్మెల్యే కొండా సురేఖ, మంత్రులు దామోదర రాజనర్సింహ, పొన్నం ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు జగ్గారెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు నర్సారెడ్డి, కాంగ్రెస్



పార్టీ సిద్దిపేట నియోజకవర్గ ఇంచార్జి పూజల హరికృష్ణలకు కృతజ్ఞతలు తెలిపారు. వచ్చే స్థానిక ఎన్నికలలో పద్మశాలి సమాజ ఐక్యత చాటాలని సూచించారు. అనంతరం ఇటీవల ఆల్ ఇండియా బార్ కౌన్సిల్ ఎగ్జామినేషన్స్ (ఏఐబిఈ)లో ఉత్తీర్ణత సాధించిన కారంపూరి రాజేష్ ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సమాజ అధ్యక్షుడు రచ్చ సిద్దు, గౌరవ అధ్యక్షుడు దాసరి రామలింగం, మాజీ అధ్యక్షుడు దాసరి రవికుమార్, ఆకుబత్తిని రాము, అరగొండ శశికుమార్ తదితర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# యాదవులు తమ వాటా కోసం పోరాటానికి సిద్ధమవ్వాలి

- వికారాబాద్ జిల్లా అధ్యక్షులు జింకల యాదయ్య యాదవ్
- లగచర్ల గ్రామ యాదవ మహాసభ సంఘం నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక



**బొంరాస్‌పేట, మార్చి 23 (జనం సాక్షి) :** యాదవులు అందరూ ఐక్యంగా ఉంటూ జనాభా తమాషా ప్రకారం తమ వాటా కోసం పోరాటానికి సిద్ధం కావాలని అఖిలభారత యాదవ మహాసభ సంఘం వికారాబాద్ జిల్లా అధ్యక్షులు జింకల యాదయ్య యాదవ్ అన్నారు. ఆదివారం దుద్యాల మండల పరిధిలోని లగచర్ల గ్రామ అఖిలభారత యాదవ మహాసభ సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా రమేష్ యాదవ్, ప్రధాన కార్యదర్శిగా వెంకట్రాములు యాదవ్, ఉపాధ్యక్షుడిగా మహేష్ యాదవ్, రాజు యాదవ్, కోశాధికారిగా శ్రీనివాస్ యాదవ్, కార్యదర్శిగా రమేష్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్, గౌరవ అధ్యక్షులుగా కృష్ణ యాదవ్, సలహాదారుగా భాస్కర్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్ ఇతర కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా అధ్యక్షులు జింకల యాదయ్య యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పి.రాఘవేందర్ యాదవ్, నియోజకవర్గ అధ్యక్షులు మన్నే బస్వరాజ్ యాదవ్, మండలాధ్యక్షులు నర్సింలు యాదవ్, యాదగిరి పటేల్, ప్రధాన కార్యదర్శి వెంకటేష్ యాదవ్, ఉపాధ్యక్షులు నర్సింలు యాదవ్, ప్రభాకర్ యాదవ్, అనంతయ్య యాదవ్, కోశాధికారి హనుమంతు యాదవ్, కిష్టప్ప యాదవ్, రమేష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లి నియోజకవర్గ సర్వతోముఖాభివృద్ధికి సహకరిస్తా...

**శేరిలింగంపల్లి, మార్చి 23 (జనంసాక్షి) :** శేరిలింగంపల్లి నియోజకవర్గ సమగ్ర సంతులిత సర్వతో ముఖాభివృద్ధికి సర్వశక్తులు ఒడ్డి సంపూర్ణ సహకారాన్ని అందిస్తానని రాష్ట్ర ప్రజాపద్దుల కమిటీ చైర్మన్ అరికెపూడి గాంధీ పేర్కొన్నారు. ఈ మేరకు నియోజకవర్గ పరిధిలోని ఆయా డివిజన్లలో 3.49 కోట్ల 80 వేల రూపాయలతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు డివిజన్ కార్పొరేటర్లతో కలిసి ఆదివారం పిఎసి చైర్మన్ అరికెపూడి ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇందులో భాగంగా మియాపూర్ డివిజన్ పరిధి శ్రీ సాయి నగర్ కాలనీలో 38 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించ తలపెట్టిన సిసి రోడ్డు పనులకు, డాక్టర్స్ రెడ్డీస్ కాలనీలో 44.80 లక్షల అంచనా వ్యయంతో చేపటంనున్న సిసి రోడ్డు, హెచ్ఎంటి స్వర్ణపురి కాలనీలో 44 లక్షల రూపాయలతో నిర్మించ తలపెట్టిన సిసి రోడ్డు పనులకు జిహెచ్ఎంసి స్టాండింగ్ కౌన్సిల్ నెంబర్, మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తోకలిసి రాష్ట్ర ప్రజాపద్దుల కమిటీ చైర్మన్ శంకుస్థాపన పనులలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సాయినగర్ కాలనీలో ఏర్పాటు చేసిన సమావేశంలో కార్పొరేటర్ ఉప్పలపాటితో కలిసి అరికెపూడి మాట్లాడుతూ డివిజన్ పరిధి సాయి నగర్ కాలనీలో 38 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించ తలపెట్టిన సిసి రోడ్ల నిర్మాణం పనులను ప్రారంభించుకోవడం హర్షనీయమని, సాయి నగర్ కాలనీతోపాటు డాక్టర్స్ రెడ్డిస్ కాలనీ, హెచ్ఎంటి స్వర్ణపురి కాలనీలో సైతం పలు సిసి రోడ్డు పనులకు ఆదివారం శంకుస్థాపన గావించడం జరిగిందన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి తాను కంకణబద్ధుడినై ముందుకు సాగుతున్నానని, డివిజన్లు ప్రాంతాలకతీతంగా నియోజకవర్గ మొత్తాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పథంవైపు



పయనించేలా తోడ్పాటునందిస్తానన్నారు. మియాపూర్ డివిజన్ పరిధి సాయినగర్ కాలనీ అభివృద్ధికి తాను కట్టుబడి ఉన్నానని, అద్భుతంగా తీర్చిదిద్దడమే తన ముందున్న లక్ష్యమని పిఎసి చైర్మన్ అరికపూడి, డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి వివరించారు. సాయినగర్ కాలనీ ప్రజలు సిసి రోడ్ల నిర్మాణంతోపాటు తన దృష్టికి తీసుకువచ్చిన ఇతర సమస్యలనుకూడా తప్పకుండా పరిష్కరించడానికి కృషి చేస్తానని, ఇందుకోసం సంబంధిత అధికారుల సహకారం, రాష్ట్ర ప్రభుత్వ సహకారం, అండదండలతో ప్రతి పనిని పూర్తి చేయడానికి చిత్తశుద్ధితో ముందుకు సాగుతాం అన్నారు. సాయినగర్ కాలనీతోపాటు మియాపూర్ డివిజన్ పరిధిలోని ఇతర ప్రాంతాలలోసైతం మౌలికవసతులు కల్పించడమే ప్రధాన ధ్యేయంగా ముందుకు సాగుతున్నానని అరికెపూడి పునరుద్ఘాటించారు. సిసి రోడ్లు తదితర అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని ఈ సందర్భంగా జిహెచ్ఎంసి అధికారులకు సూచించారు. రోడ్ల నిర్మాణపు పనులకు నాణ్యతా ప్రమాణాల విషయంలో ఎక్కడా రాజీ పడకూడదని, ప్రజలకు ట్రాఫిక్ రహిత, సుఖవంతమైన, మెరుగైన రవాణా సౌకర్యం కొరకు శాయ శక్తుల కృషి చేస్తామని పిఎసి చైర్మన్ అరికెపూడి, కార్పొరేటర్ ఉప్పలపాటి ఆశాభావం వ్యక్తంచేశారు. మియాపూర్ డివిజన్ ప్రజలకు అందుబాటులో ఉంటూ రోడ్లు, డ్రైనేజి, మంచినీటి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని వారు భరోసాను వ్యక్తం చేశారు. డివిజన్ పరిధిలో మంజూరైన అభివృధి పనులను పూర్తి చేసి ప్రజలకు విడతల వారిగా అందుబాటులోకి తీసుకువచ్చేలా కృషి చేస్తామని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సాయి నగర్ కాలనీ బస్తీ నాయకులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చందానగర్ డివిజన్ పరిధిలో...

చందానగర్ డివిజన్ పరిధిలోని దీప్తి శ్రీనగర్, శాంతినగర్, కెఎస్ఆర్ ఎన్ క్లేవ్, వేముకుంట, సత్య ఎన్ క్లేవ్ తదితర కాలనీల పరిధిలో 2.05 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు చందానగర్ డివిజన్ కార్పొరేటర్ మంజులా రఘునాథ్ రెడ్డితో కలిసి ఆదివారం ఆయన శంకుస్థాపన గావించారు. ఇందులో భాగంగా చందానగర్ డివిజన్ పరిధి దీప్తి శ్రీనగర్, శాంతినగర్, కేఎస్ఆర్ ఎంక్లేవ్ కాలనీ పరిధిలో 1.25 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించతలపెట్టిన సిసి రోడ్డు పనులకు, వేముకుంట, సత్య ఎంక్లేవ్ కాలనీల పరిధిలో 98 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టబోయే సిసి రోడ్డు నిర్మాణం పనులకు, వరద నీటి కాల్వ నిర్మాణపు పనులకు వారు శంకుస్థాపన గావించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, కాలనీవాసులు, కాలనీల అసోసియేషన్ ప్రతినిధులు, మహిళలు తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.25 వేల పరిహారం ఇవ్వాలి

- ఇప్పటికైనా పంటలకు నీరు అందించాలి
- ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి





**చేర్యాల మార్చి 22 (జనంసాక్షి) :** చేర్యాల ప్రాంతంలో నీటి ఎద్దడి నెలకొని రైతులు ఇబ్బంది పడుతూ చేతికొచ్చే పంట ఎండిపోయి దిక్కుతోచని స్థితిలో దుఃఖిస్తున్న విషయాన్ని ఎన్నిసార్లు ప్రభుత్వానికి విన్నవించుకున్న దున్నపోతు మీద వాన పడినట్లే ఉందని గ్రహించి ఈరోజు దేవాదుల ఎత్తిపోతల పథకం ఫేజ్-3లో భాగంగా నిర్మించిన దేవన్నపేట పంపు హౌస్ నుండి మోటార్లు ప్రారంభించి నీటిని విడుదల చెయ్యాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ పార్టీ ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకత్వంతో కలిసి జనగామ ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి దేవాదుల ప్రాజెక్టు ఫేజ్-3ను సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. పల్లా మాట్లాడుతూ..దేవాదుల కథ రాస్తే రామాయణం అంత వింటే మహాభారతం 2004-2014 వరకు ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం దేవాదులను పెద్దగా గొప్పగా చెప్పించి 40వేల ఎకరాలకే నీరు ఇచ్చింది. తెలంగాణ వచ్చిన తర్వాత కెసిఆర్ 5లక్షల14వేల ఎకరాలకు నిధుల కేటాయించారు. ఫేస్ 1, ఫేస్ 2 పూర్తి చేసి ఫేస్3లో భాగంగా రామప్ప దగ్గర నుండి దేవన్నపేట వరకు, దేవన్న పేట దగ్గర నుండి ధర్మసాగర్ వరకు పంపులకు సంబందించిన కార్యక్రమానికి రూ.1250కోట్ల నిధులు కేటాయించారు. గత రెండు ప్రభుత్వాలు పనులు చేపించి నిధులు విడుదల చేసి టెండర్ కార్యక్రమం పూర్తి చేసి టన్నెల్ పనులు పూర్తి చేసి మోటార్లను తెప్పించింది. కానీ ఆ మోటార్లను ఆన్ చేయమంటే ఈ ప్రభుత్వానికి అవగాహన లేదు. మోటార్లు ఎక్కడ ఉంటాయో తెలియదు. పంపులు ఎక్కడ ఉంటాయో తెలియదు. టన్నెల్ గురించి అసలే తెలియదు. మాటలు మాత్రం మస్తు మాట్లాడుతుంటారు. ఇవాళ జనగామ ప్రాంతంలో తపాస్ పల్లి, కన్నెబోయినగూడెం, లద్దునూర్, బొమ్మకూరు, చిటకోడూరు, గండి రామారం రిజర్వాయర్‌లకు నీరు రావాలంటే ధర్మసాగర్ నుండి రావాలని, ఏడు రిజర్వాయర్ లు ఉండే స్టేషన్ ఘన్ పూర్ కు సంబందించి ధర్మసాగర్ కు చలి వాగు నుండి రావాలని, ఈ విషయం గురించి కనీసం ఒక్క అధికార పార్టీ ఎమ్మెల్యే, మంత్రులు మాట్లాడలేదు. చివరికి నేను ఇక్కడ ఉన్న ఏఈ, డిఈ, ఎస్ఈ, సిఈ, ఇరిగేషన్ సెక్రటరీ, మంత్రి దృష్టికి తీసుకువెళ్తే రూ.6కోట్లు విడుదల చేస్తే 34 రోజుల నుండి స్ట్రైక్ చేస్తున్న వర్కర్లు విరమించుకున్నారు. ఈ ప్రాంతంలో దాదాపు రూ.600కోట్ల పంట నష్టం జరిగింది. జనగామ జిల్లాలోని తపాస్ పల్లి, స్టేషన్ ఘన్ పూర్, ధర్మసాగర్, పాలకుర్తిలోని అన్ని ప్రాంతాల్లో దేవాదుల ఆయకట్టులో ఉన్న భూములు 50 శాతం పూర్తిగా ఎండిపోయాయి. ఈనాడు రూ.600 కోట్ల నష్టం ఎవరు ఇస్తారని ప్రశ్నించారు. చేతకాని చేవలేని దద్దమ్మ ప్రభుత్వం రైతాంగంకు వెంటనే క్షమాపణ చెప్పి పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.25వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.


రేషన్ డీలర్ ఒకరు
బియ్యం పంచేది మరొకరు
నెలల తరబడి షాపు ముఖం చూడని కొంతమంది రేషన్ డీలర్లు
జనంసాక్షి 20 Mar 2025 - Page 1
https://epaper.janamsakshi.org/clip/322838



# రేషన్ డీలర్లకు నోటిసులు జారీ

**జనంసాక్షి కథనానికి స్పందన.**

**మంచిర్యాల ప్రతినిధి మార్చి 23 జనంసాక్షి :** డీలర్ ఒకరు రేషన్ బియ్యం పంచేది మరొకరు. అనే శీర్షికతో ఈ నెల 19న జనంసాక్షి పేపర్‌లో ప్రచురితమైన కథనానికి జిల్లా పౌర సరఫరాల శాఖ స్పందించింది. జిల్లాలో కొంత మంది రేషన్ డీలర్లు వారి స్థానంలో బియ్యం పంపిణీ చేయడానికి బినామీలకు అవకాశం కల్పించి నెలసరి లీజు డబ్బులు తీసుకువెళ్తున్నట్లు కథనం ప్రచురితం కాగా, ఈ పాస్ యంత్రంలో ఇతరులకు ఫింగర్ ప్రింట్ తంబు ఆథరైజేషన్ ఇప్పించి వారి వేలిముద్రలను అధికారులతో నమోదు చేయించారని విషయం సంచలనం అయిన విషయం విధితమే. కుటుంబసభ్యుల పేరుతో లీజ్ బినామీ దారులకు అథారిటీ ఇప్పించి బియ్యం పంపిణీ చేస్తున్నారని రాసిన కథనానికి సివిల్ సప్లై అధికారులు స్పందించి 32 మంది రేషన్ డీలర్లకు నోటిస్‌లు జారీచేశారు. విచారణ చేపిట్టి తగు చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. అయితే విచారణ ఎంత పారదర్శకంగా ఉంటుందో వేచి చూడాల్సిందే ?

# మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు

**రంజాన్ పండగ ను ప్రశాతంగ జరుపుకోవాలి : ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి**



**తాండూరు మార్చి 23(జనంసాక్షి) :** పవిత్ర రంజాన్ మాసంలో ఇఫ్తార్ విందు మతసామరస్యతను చాటుతుందని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని క్లాసిక్ గార్డెన్‌లో ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్ర మానికి ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, తాండూరు సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, నాయకులు హాజర య్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ముస్లిం సోదరులకు ఫలహారాలు అందించి ఉపవాస దీక్షలను విరమింపజేశారు. ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సబ్ కలెక్టర్ తో పాటు ముస్లిం పెద్దలకు పండ్లు తినిపించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో ఇఫ్తార్ విందులు ఆత్మీయతను చాటుతాయన్నారు. అదేవిధంగా మతసామస్యతకు ప్రతీకగా నిలుస్తాయన్నారు. రంజాన్ మాసం అనంతరం ముస్లిం సోదరులు పండగను భక్తిశ్రద్ధలతో, ప్రశాంతంగా జరుపుకొ వాలని ఆకాంక్షించా రు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కుమారుడు అవినాష్ రెడ్డి, తాండూరు మార్కెట్ కమిటి చైర్మన్ పట్లోళ్ల బాల్ రెడ్డి, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు ఉత్తమ్ చంద్. మాజీ డీపీసీ సభ్యులు పట్లోళ్ల నర్సింలు, అజయ్ ప్రసాద్, మైనార్టీ నాయకులు అబ్దుల్ హాది, మసూద్, మాజీ వై స్ చైర్మన్ సాజిద్ అలీ, పలువురు ముస్లిం పెద్దలు, మైనార్టీ యువకులు పాల్గొన్నారు.

## బీరప్ప సదరం భవనం ప్రారంభించిన హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ



**రాజేంద్రనగర్, మార్చి 23 (జనంసాక్షి) :** మణికొండ బీరప్ప మల్లన్న స్వామి కళ్యాణోత్సవం కన్నుల పండువగా జరిగింది. ఈ సందర్భంగా బీరప్ప సదరం భవనం ప్రారంభోత్సవం కు ముఖ్య అతిథులుగా హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ హాజరై ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవం కు ప్రత్యేక ఆహ్వానంతో విచ్చేసిన ఆయనకు కురుమ సంఘం సభ్యులతో కలిసి మణికొండ కురుమ సంఘం మాజీ అధ్యక్షులు బుదోళ్ళ శ్రీరాములు ఘనంగా సన్మానించారు. మణికొండ బీరప్ప మల్లన్న స్వామి కళ్యాణోత్సవంలో మణికొండ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ కె. నరేందర్ రెడ్డి పాల్గొని స్వామివార్లను దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో జె. సిద్ధప్ప, బి. రవికాంత్ రెడ్డి, రాజేష్ బి. శివకుమార్, సతీష్ కుమార్, డి. బాబు, పెంటా రెడ్డి, కాశీనాథ్, పద్మారావు కె. రాజు రెడ్డి , బి లక్ష్మణ్ రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.



# రక్త దానం.. ఓ మనిషికి జీవన దానం!

**అమర వీరుల ఆశయాల సాధనకు కృషి చేద్దాం : డాక్టర్ మాదాల రవి**

**హయత్ నగర్, మార్చి 23(జనంసాక్షి) :** ఎల్‌బి నగర్ చింతలకుంట లోని వాసవీ శ్రీ నిలయం లో భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ ల అమర వీరుల సంస్మరణ సభ, రక్తదాన శిబిరం ను మా భూమి సాహితీ సాంస్కృతిక చైతన్య వేదిక ఆధ్వర్యం లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నిర్మాత, మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ మాదాల రవి, నటి, వ్యాఖ్యాత, ఉదయభాను, ప్రత్యేక అతిథిగా అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్, సిఐడి మాధవీలత లు అమర వీరుల సంస్మరణ సభ కు హాజరై, తలసేమియా తో బాధపడుతున్న చిన్నారుల కోసం రక్తదాన శిబిరాన్ని ప్రారంభించినారు. ఈ సంధర్భంగా డాక్టర్ మాదాల రవి మాట్లాడుతూ జీవితంలో రెండు దానాలు గొప్పవి అన్నదానం, రక్తదానం మొదటిది సాటి మనిషి కడుపు నింపితే... రెండవది సాటి మనిషి ప్రాణాలు నిలబెడుతుంది. రక్త దానం అనేది మనందరి కనీస బాధ్యత. ఆసుపత్రికి వెళ్ళే ప్రతి ఏడుగురిలో ఒకరికి రక్తం అవసరమవుతుంది. కొన్నిసార్లు రక్తం దొరక్క చాలా మంది మరణిస్తున్నారు. రక్తం మనకు ప్రకృతి ప్రసాదించిన అత్యంత విలువైన బహుమతి. రక్తదానం చేయడం అంటే ఓ మనిషికి జీవనదానం చేయడమే. మనం ఇచ్చే రక్తం ఆ రోజు కాకపోయిన మరో రోజు ఎవరికో ఒకరికి ఉపయోగపడుతుంది అనీ అన్నారు. ఈ నాడు దేశ యువత భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ ల అమరత్వాన్ని తలచుకొని దేశం కోసం, సమైక్యత కోసం కృషి చేయాలని అన్నారు. వాసవీ శ్రీ నిలయం లో ఒకవైపు రక్త దాన శిబిరం మరో వైపు షహీద్ దివస్(అమర వీరుల సంస్మరణ సభ) నిర్వహించడం లో మాభూమి సంస్థ కృషిని వారు అభినందించారు. ఉదయ భాను, మాధవీ లత లు మాట్లాడుతూ అమర వీరుల ఆశయాల సాధనకు మనమంతా కృషి చేయాలనీ పిలుపునిచ్చారు. రక్తదాన శిబిరంలో 100 మందికి పైగా స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో మాభూమి - సాహితీ సాంస్కృతిక చైతన్య వేదిక సభ్యులు నరసింహా, ప్రసాద్, ఉదయశంకర్, నాగిరెడ్డి, కేశవ రావు, ఎన్ ఎస్ ఆర్ మూర్తి, శరణ్య, పద్మలత, అలివేలు మంగ, ఇంజమూరి రఘునందన్, శంకర్, వాసవీ శ్రీ నిలయం నివాసితులు, తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించడం దేశ చరిత్రలోనే చారిత్రాత్మకం

**టీ.పీసీసీ ఉపాధ్యక్షుడు, మేడ్చల్ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్**



**జవహర్ నగర్ మార్చి 23 జనంసాక్షి :** మున్సిపల్ కార్పొరేషన్ అంబేద్కర్ నగర్ రోజ్ గార్డెన్ నుంచి బాలాజీ నగర్ అంబేద్కర్ విగ్రహం వరకు జవహర్‌నగర్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన టీ.పీసీసీ ఉపాధ్యక్షుడు, మేడ్చల్ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ మహనీయుల విగ్రహాలకు పుష్పాంజలి ఘటించి, సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, రేవంత్ రెడ్డి పాలనలో అన్ని వర్గాలకు సముచిత గౌరవం లభిస్తోందని, దేశంలోనే తొలిసారి బీసీ కుల గణన చేపట్టడం, ఎస్సీల వర్గీకరణ చారిత్రక నిర్ణయంగా నిలిచిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జవహర్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ శాంతి కోటేష్ గౌడ్, మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు గోనే మహేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు శంకర్ గౌడ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వినయ్ కుమార్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు విజయ, సదానంద్, మాజీ కార్పొరేటర్లు, కాంటెస్టెంట్ కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రేయసి చనిపోయిందని
# ప్రేమికుడి ఆత్మహత్యాయత్నం

**మొదట గదిలో ఫ్యాన్‌కు ఉరి వేసుకునే యత్నం**

**ప్రయత్నం వికటించడంతో.. హాస్టల్ బిల్డింగ్ పైనుంచి దూకి ఆత్మహత్యయత్నం**



**షాద్ నగర్ (జనంసాక్షి) :** ప్రేయసి చనిపోయిందని ప్రేమికుడు ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు మొదట హాస్టల్ గదిలో ఫ్యానుకు టవల్‌తో ఉరి వేసుకునే ప్రయత్నం చేశాడు ఆ ప్రయత్నం విఫలమవడంతో హాస్టల్ భవనంపై నుండి కిందికి దూకాడు ఈ దృశ్యాలు సిసి కెమెరాలలో రికార్డు అయ్యాయి తీవ్రంగా గాయపడిన ఆ యువకుడిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు కుటుంబ సభ్యులు.. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని ప్రభుత్వ బాలుర వసతి గృహంపై నుండి దూకి వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం అనంత సాగర్ గ్రామానికి చెందిన చందు ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు ఇటీవలె ఇంటర్ పరీక్షలు వ్రాసి హాస్టల్ లోనే ఉంటున్నాడు చందు ఆదివారం నాడు హాస్టల్ గదిలో మొదట ఫ్యాన్ కు ఉరి వేసుకోడానికి ప్రయత్నించి విఫలమై హాస్టల్ బిల్డింగ్‌పై నుండి కిందకు దూకడంతో తీవ్రంగా గాయాడ్డాడు తీవ్రంగా గాయపడిన చందును కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు అయితే ఈ మధ్యకాలంలోనే తను ప్రేమించిన ప్రేయసి చనిపోయిందని చందు ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించినట్లు చందు సోదరుడు విష్ణు షాద్ నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# వృధాగా వద్దు పొదుపుగా వాడుదాం

**జిల్లా భూగర్భ జల అధికారి మాధవరావు**




**రంగారెడ్డి (జనంసాక్షి) :** ప్రపంచ నీటి దినోత్సవం" సందర్భంగా భూగర్భజలాలు హిమానీ నదుల - సంరక్షణపై రంగారెడ్డి జిల్లా కందుకూరు గ్రామంలో ప్లాంట్ లిపిడ్స్ ఇండస్ట్రీ సహకారంతో పిఆర్డిపి ఎన్జీవో ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించరు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రంగారెడ్డి జిల్లా భూగర్భ జల అధికారి ఎస్. మాధవరావు రానున్న ఎండకాల తీవ్రత దృష్ట్యా నీటిని వృథా చేయకుండా చాలా పొదుపుగా వాడుకుంటూ ప్రతి ఒక్కరూ బాధ్యతగా తమ ఇండ్లలో వ్యవసాయ క్షేత్రాల్లో మరియు ఇండస్ట్రీస్ ఆవరణలో వాన నీటి సంరక్షణ నిర్మాణాలు, ఇంకుడు గుంతలు,మరియు ఫాంపాండ్స్ తప్పక నిర్మించాలని తద్వారా భావి తరాలకు నీటి సంపదను వారసత్వంగా ఇవ్వాలని కోరారు నీటి పొదుపు ప్రతిజ్ఞ జరిపించారు. ఈ కార్యక్రమంలో ఇండస్ట్రీస్ యాజమాన్యం, సిబ్బంది, కార్మికులు మరియు భూగర్భజలశాఖ అధికారులు పాల్గొన్నారు ..





# తుప్పు పడుతున్న సిమెంటు పరిశ్రమ

- జిల్లాలో ఉన్న ఏకైక సీసీఐ ఫ్యాక్టరీ
- 27 ఏళ్లుగా ఫ్యాక్టరీ మూసివేత
- మూలన పడ్డ భారీ యంత్రాలు
- అడవిని తలపిస్తున్న పరిశ్రమ పరిసరాలు

**ఆదిలాబాద్ ప్రతినిధి, (జనంసాక్షి) :**

*వెనుకబడి ఉన్న ఆదిలాబాద్ జిల్లాలో ఏకైక ఫ్యాక్టరీ ఏదైనా ఉందంటే అది ఒక్క సిమెంటు పరిశ్రమ మాత్రమే, అది కూడా మూణ్ణాళ్ల ముచ్చటగానే మారింది. ఇప్పుడు సిమెంటు పరిశ్రమ ఉంది కానీ గత 27 ఏళ్ళ నుంచి సిమెంటు ఉత్పత్తి లేక పూర్తిగా నిలిచిపోయింది. ఉన్న ఒక్క ఈ పరిశ్రమ ఇక కనుమరుగు కానుందేమో! జిల్లా సిమెంటు పరిశ్రమపై జనంసాక్షి అందిస్తున్న ప్రత్యేక కథనం.*

అడవుల జిల్లా అదిలాబాద్ జిల్లా పూర్తిగా వెనుకబడిన జిల్లా సహజ వనరులు పుష్కలంగా ఉన్న జిల్లాలో సున్నపు రాయి నిలువలు ఎక్కువగా ఉండడడంను గుర్తించి ఈ ప్రాంతంలో ఓ సిమెంటు పరిశ్రమ ఏర్పాటు చెయ్యాలనే ఆలోచనతో అప్పటి కేంద్ర ప్రభుత్వం జిల్లాలో సిమెంటు పరిశ్రమను స్థాపించేందుకు 1977 నుంచి ప్రతిపాదనలు మొదలు పెట్టింది. ఇందుకోసం సిమెంటు ఉత్పత్తి కోసం అయ్యే మొత్తం 1000 ఎకరాల స్థలంను ఎంపిక చేసి సిమెంటు పరిశ్రమను లాండ సాంగి గ్రామ శివారు ప్రాంతంలో నెలకొల్పింది. 1980 లో అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు, కేంద్ర పరిశ్రమ శాఖ మంత్రి ఎన్డీ తివారీ చేతులు మీదుగా వందలాది కార్మికుల మధ్య అట్టహాసంగా పరిశ్రమ స్థాపించబడింది. 1984 సంవత్సరం నుంచి సిమెంటు ఉత్పత్తి చేయడం ప్రారంభించింది. మూడు వేల మంది కార్మికులతో కలిసి ప్రతీ రోజుకు 1200 వందల టన్నుల కొద్ది సిమెంటును ఉత్పత్తి చేస్తూ మంచి లాభాల బాటలో నడవసాగింది. ఇలా సుమారు 3వేల మందికి జిల్లాలో ఈ పరిశ్రమ ఉపాది కల్పించింది. దీంతో సిమెంటు ఉత్పత్తి చేస్తూ జిల్లా అభివృద్ధి పథంలో పయనించింది. వేల మంది కార్మికులతో ఫ్యాక్టరీ నిత్యం కల కల లాడుతు ఉండేది. ఇలా 20ఏళ్ల పాటు ఈ పరిశ్రమ లాభాల బాటలో నడుస్తూ పోయింది. కానీ ఉన్నట్టుండి పరిశ్రమకు ఆటంకం వచ్చి పడింది. ఈ ఫ్యాక్టరీతో ఎక్కువగా నష్టాలు వస్తున్నాయి అనే నెపంతో పరిశ్రమను 1998 సంవత్సరంలో సిమెంటు ఉత్పత్తిని నిలిపి వేసింది అప్పటి కేంద్ర ప్రభుత్వం. దీంతో చేసేదేం లేక అప్పటి వరకు ఉత్పత్తి అయి ఉన్న ఫ్యాక్టరీ లో మిగిలిపోయిన సిమెంటును రెండు వేల సంవత్సరం వరకు మార్కెట్లో అమ్ముడు పోయింది. అనంతరం పరిశ్రమ రెండు వేల సంవత్సరంలో అప్పటి కేంద్ర ప్రభుత్వం పరిశ్రమను మూసి వేస్తున్నట్లు ప్రకటించింది. దీంతో అందులో పనిచేసే వేలాది కార్మికులు రోడ్డున పడ్డ పరిస్థితి నెలకొంది. ఎన్నో కుటుంబాలు ఉపాధి లేక వీధిన పడ్డాయి. ఇలా పరిశ్రమ అప్పటి నుంచి నేటి వరకు మూత పడి దాదాపు 27 సంవత్సరాలు కావస్తుంది. అప్పటి కేంద్ర ప్రభుత్వం దేశంలో కొత్త సంస్కరణలు తీసుక రావడం కారణంగా జిల్లాలో ఫ్యాక్టరీ మూసి వేసే పరిస్తితి వచ్చింది. అప్పటి నుంచి కార్మికులు 27 సంవత్సరాల నుంచి ఫ్యాక్టరీ మూసి వెయ్యొద్దని ఎన్నో పోరాటాలు చేస్తూ ఇప్పటికీ కోర్టుల చుట్టూ తిరుగుతూనే ఉన్నారు. కానీ ఇంత వరకు ఫ్యాక్టరీ తెరుచు కోవడంలేదు. 1000 ఎకరాల విశాల స్థలంలో చెట్లు పెద్ద సంఖ్యలో పెరిగి పోయి చిట్టడవిని తలపిస్తుంది. కార్మికులు ఉండాల్సిన స్థలంలో విష సర్పాలు, అడవిపందులు, ఇతర జంతువులు అందులో సంచరిస్తున్నాయి. కార్మికులు లేక అక్కడ నిర్మించిన క్వార్టర్స్ శితిలవస్తకు చేరుకున్నాయి. సిమెంటు పరిశ్రమను తిరిగి ప్రారంభించాలని కేంద్ర ప్రభుత్వం కు ప్రతిపాదనలు పంపినా, కార్మికులు ఎన్నో ఏళ్లుగా పోరాటాలు చేస్తున్నప్పటికీ వారి ఆశలు ఫలించడం లేదు. ఇలా ఏళ్లుగా ఎటువంటి ఫలితం లేకుండ పోతుంది. పరిశ్రమలో ఉన్న పెద్ద పెద్ద భారీ యంత్రాలు పూర్తిగా తుప్పు పట్టి ఎందుకు పనికి రాకుండా పోతున్నాయి. ఉన్నది ఒకటే అది కూడా లేకుండా పోయే. వెనుక బడి ఉన్న జిల్లాలో ఏదైనా పరిశ్రమ ఉందంటే అది ఒక్క సీసీఐ సిమెంటు పరిశ్రమ ఇప్పుడు అది కూడా మూత బడడంతో జిల్లాలో ఒక్క పరిశ్రమ లేకుండా పోయింది. దీంతో జిల్లా ఇంకా అభివృద్ధికి ఆమడ దూరంలో పోయింది.

**రోడ్డున పడ్డ కార్మికులు :**
సిమెంటు పరిశ్రమ ఇవ్వాలా కాకున్నా రేపైనా ప్రారంభం కాకుండా పోతుందా అనే ఆశతో ఇప్పటికీ వెయ్యి కళ్ళతో అందులో పని చేసిన కార్మికులు నిత్యం ఎదురు చూస్తున్నారు. 27 ఏళుగా పరిశ్రమ మూత బడడంతో కార్మికుల కుటుంబాలు రోడ్డున పడ్డాయి.

## 27 ఏళ్లుగా పోరాటాలు చేస్తూనే ఉన్నాం.



**ఎస్. విలాస్.**
ఆల్ ఇండియా సిమెంటు వర్కర్స్ ఫెడరేషన్ జనరల్ సెక్రటరీ, సీసీఐ ఎంప్లాయిస్ యూనియన్ న్యూ ఢిల్లీ.
సిమెంటు పరిశ్రమను తిరిగి ప్రారంభించాలని గత 27 ఏళ్ల నుంచి ఎన్నో పోరాటాలు చేస్తూనే ఉన్నాం. కార్మికులతో కలిసి కోర్టుల చుట్టూ ఇప్పటికీ తిరుగుతున్నాం. కేంద్ర రాష్ట ప్రభుత్వాల ప్రజా ప్రతినిధులను కలిసి ఫ్యాక్టరీ ప్రారంభించేందుకు కృషి చెయ్యాలని వినతి పత్రాలను ఇస్తూ వస్తున్నాం. ఎలాగైనా పరిశ్రమను కాపాడు కుంటాం.

# ఉగాది నుంచి రాష్ట్రవ్యాప్తంగా సన్నబియ్యం

**• మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

**పాలకవీడు, మార్చి 23 (జనంసాక్షి) :** ఉగాది నుండి రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి ఒక్కరికి 6 కేజీల సన్నబియ్యం ఉచితంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా హుజూర్నగర్ పట్టణం నుండి పంపిణి ప్రారంభిస్తామని రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం పాలకవీడు మండలం జానపహాడ్ లోని దర్గా దర్శించుకొని దేక్కన్ సిమెంట్ అతిధి గృహం నందు రాష్ట్ర ఆర్ అండ్ బి, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలతో కలిసి ఉమ్మడి జిల్లా అభివృద్ధి పై చర్చించుకున్నారు. అనంతరం ఇట్టి విషయాలను రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రెస్ మీట్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గతంలో వేలకోట్లు ఖర్చు పెట్టి దొడ్డు రకం బియ్యం ఇవ్వటంతో వాటిని తినకుండా కోళ్ల ఫారాలకి, బీర్ల కంపెనిలకి, రీ సైకిలింగ్, కాకినాడ పోర్ట్ ద్వారా అక్రమంగా తరలించి దుర్వినియోగ పర్చారని అందుకే ప్రజల కొరకు ప్రతి ఒక్కరు సన్న బియ్యం తినేలా సోనియాగాంధీ, నాయకత్వంలో ప్రవేశ పెట్టిన ఆహార భద్రత చట్టంని పటిష్ట పరుస్తూ తెలంగాణలోని 3.2 కోట్ల మందికి(84 శాతం) కడుపు నింపేలా ఉగాది నాడు



ప్రారంభించి ఏప్రిల్ నెల నుండి ప్రతి ఒక్కరికి 6 కేజీల సన్నబియ్యం అందిస్తామని తెలిపారు. తదుపరి రాష్ట్ర ఆర్ అండ్ బి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలో 2000 కోట్లతో పలు రోడ్లు నిర్మించి ఉమ్మడి జిల్లాను అభివృద్ధిలో నెంబర్ 1గా ఉంచుతామని వివరించారు. ఈ కార్యక్రమంలో నల్గొండ ఎంపీ రఘు వీర్ రెడ్డి,ఉమ్మడి నల్గొండ జిల్లా ఎమ్మెల్యేలు,పద్మావతి రెడ్డి, బి.లక్ష్మా రెడ్డి, జై వీర్ రెడ్డి,కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి,మందుల సామెల్, వేముల వీరేశం, బాలు నాయక్,బీర్ల ఐలయ్య, అనిల్ కుమార్ రెడ్డి,ఎమ్మెల్సీశంకర్ నాయక్, మదర్ డైరీ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వర్షాకాలంలోపు రోడ్డు అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

**• మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి**

**ఖమ్మం రూరల్, మార్చి 23 (జనం సాక్షి) :** వర్షాకాలంలోపు ఏదులాపురం మునిసిపాలిటీలో చేపట్టిన రోడ్డు అభివృద్ధి పనులు పూర్తి చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఆదివారం మంత్రి ఏదులాపురం మునిసిపల్ ప్రాంతంలో పర్యటించి పలు రోడ్డు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసారు. గుర్రాలపాడులో 2 కోట్ల 85 లక్షలతో గుర్రాలపాడు నుండి కొత్త నారాయణపురం వరకు బీ.టీ. రోడ్డు నిర్మాణం, వెంకటగిరిలో 2 కోట్ల 4 లక్షలతో వెంకటగిరి ఎస్సీ, బీసీ కాలనీ నుండి ఖమ్మం గుదిమళ్ళ జెడ్పీ రోడ్డు వరకు



బిటి రోడ్డు, గుదిమళ్ళలో కోటి 95 లక్షలతో గుదిమల్ల నుండి తొర్రివాగు డొంక రైస్ మిల్లు వరకు చేపట్టిన బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమంలో మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాధ బాబు, మద్ది మల్లారెడ్డి, తమ్మినేని నవీన్, ధరావత్ రామ్మూర్తి, భూక్య సురేష్ నాయక్, వెంపటి రవి, ఆర్ అండ్ బి ఎస్ఇ హేమలత, ఆర్డీఓ నరసింహారావు, పంచాయతీ రాజ్ ఈఈ వెంకట్ రెడ్డి, మునిసిపల్ కమీషనర్ ఏ. శ్రీనివాస్ రెడ్డి, ఖమ్మం రూరల్ మండల తహసీల్దార్ రాంప్రసాద్, వివిధ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## డంపింగ్‌యార్డ్‌కు వ్యతిరేకంగా 34వ రోజుకు చేరిన రిలే నిరాహారదీక్షలు



**నర్సాపూర్, మార్చి 23 (జనం సాక్షి) :** ప్యారానగర్‌లో డంపింగ్ యార్డ్ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ నర్సాపూర్ పట్టణంలో రిలే నిరాహార దీక్షలో 34 రోజుకు చేరింది, ఆదివారం నాడు ఆర్యవైశ్య సంఘం సభ్యులు కూర్చున్నారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సభ్యులకు మున్సిపల్ మాజీ చైర్మన్ దుర్గప్పగారి అశోక్ గౌడ్ సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయులు గౌడ్, గోడ రాజేందర్, శ్రీనివాస్ గుప్తా, మిర్యాల చంద్రశేఖర్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## విద్యుద్ఘాతానికి రైతు మృతి



**పాపన్నపేట, మార్చి 23 (జనంసాక్షి) :** విద్యుదాఘాతంతో ఓ రైతు మృతి చెందిన సంఘటన మండల కేంద్రం పాపన్నపేటలో ఆదివారం వెలుగు చూసింది.స్థానిక ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.గ్రామానికి చెందిన బట్టి బాలయ్య (57) పొలాన్ని కౌలుకు తీసుకొని వ్యవసాయం చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు.కౌలు తీసుకున్న పొలం వద్ద బోరు మోటారు పని చేయకపోవడంతో దానిని బాగు చేసేందుకు ఆదివారం పొలం వద్దకు వెళ్ళాడు.మోటారు స్టార్టర్ మరమ్మతు చేస్తున్నప్పుడు ప్రమాదవశత్తూ విద్యుత్ ఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానికులు గమనించి కుటుంబీకులకు సమాచారం అందించారు. దీంతో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు.పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని మెదక్ జిల్లా ఆసుపత్రికి తరలించారు. మృతుడి భార్య కిష్టమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వెల్లడించారు.

## స్కేటింగ్‌లో నెంబర్‌వన్ షాబాద్ విద్యార్థి



**షాబాద్, మార్చి 23 (జనంసాక్షి) :** క్రీడల పట్ల ఆసక్తి ఉన్నటువంటి చిన్నారులను ప్రోత్సహిస్తే అభ్యున్నత స్థాయికి ఎదుగుతారని స్కేటింగ్ కోచ్ శంకర్ నాయక్ అన్నారు. ఆదివారం హైదరాబాద్ అండర్ 10 కాంపిటీషన్ లో ఎస్ఎస్ రోలర్ స్కేటింగ్ ఛాంపియన్షిప్ మొదటి స్థానాన్ని షాబాద్ కు చెందిన లంబాడి నవీష్ కైవసం చేసుకోవడం గర్వకారణం అని స్కేటింగ్ కోచ్ శంకర్ నాయక్ అన్నారు. కార్యక్రమంలో వారు మాట్లాడుతూ... తల్లిదండ్రులకు పిల్లలపై ఉన్న నమ్మకమే క్రీడల పట్ల ఉన్న ఆసక్తి ఇలాంటి గెలుపులను సాధిస్తుందని అన్నారు. ప్రతి తల్లిదండ్రి క్రీడలను ప్రోత్సహిస్తూ తమ పిల్లల్ని ముందుకు నడిపించాలని కోరారు. కార్యక్రమంలో విజేత తల్లిదండ్రులు లంబాడి మల్లేష్ కోచ్‌కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# ఫామ్‌హౌస్‌లో కేసీఆర్ పగటి కలలు కంటున్నారు

**కరీంనగర్ బ్యూరో, మార్చి 23 (జనం సాక్షి) :** అసెంబ్లీకి రాకుండా, ప్రతిపక్ష పాత్ర పోషించకుండా లక్షల రూపాయల జీతాలు తీసుకొని ప్రజా సమస్యలను పక్కదారి పట్టిస్తూ పదేళ్ల పాలనలో ఆర్థిక విధ్వంసం సృష్టించి ఫామ్ హౌస్ నుండి బయటకు వచ్చిన ప్రతిసారి చంద్రబాబు గురించి, కూటమి గురించి ప్రగల్భాలు పలకడం, మళ్ళీ యువత మేలు కోవాలని సెంటిమెంట్ రగల్చడం చంద్రబాబు పేరు వింటేనే




ఎందుకు కేసీఆర్ వనికి పోతున్నారు. చంద్రబాబుపై విమర్శలు చేయడం కేసీఆర్ అసమర్థతను బయటపేడుతుంది. తెలంగాణలో కూటమి ఏర్పాటు చేస్తే కేసీఆర్ పార్టీకి పుట్టగతులు ఉండవని, పదేళ్లలో తెలంగాణ ప్రజలకు ఎలాంటి పాలన అందించారో రైతులు, అన్ని వర్గాల ప్రజలు ఇంకా మరిచిపోలేదని, చంద్రబాబు గురించి మాట్లాడే హక్కు అర్హత కేసిఆర్ కు లేదని టిడిపి పార్లమెంట్ నియోజకవర్గ కన్వీనర్ వంచ శ్రీనివాసరెడ్డి తీవ్రంగా హెచ్చరించారు.

## సబ్సిడీ వ్యవసాయ పనిముట్లకు దరఖాస్తు చేసుకోవాలి

**తలకొండపల్లి, మార్చి 23 (జనంసాక్షి) :** ప్రభుత్వం ఎస్సీ ఎస్టీ మహిళ రైతులకు 50 శాతం సబ్సిడీపై వ్యవసాయ పనిముట్లను అందజేస్తుందని తలకొండపల్లి మండల వ్యవసాయ అధికారి రేణుక చక్రవర్తి తెలిపారు.మండల వ్యవసాయ అధికారి



జనంసాక్షి విలేఖరితో మాట్లాడుతూ..వ్యవసాయ యాంత్రీకరణ పథకం ద్వారా ఎస్సీ ఎస్టీ మహిళా రైతులకు ప్రభుత్వం 50 శాతం సబ్సిడీతో,బ్యాటరీ స్పేయర్,పవర్ స్ప్రేయర్,రోటో వాటర్స్,కల్టివేటర్స్,కేజీ వీల్స్,బండ్ ఫార్మర్,పనిముట్లను అందజేస్తున్నట్లు తెలిపారు.ఆసక్తి ఉన్న మహిళా రైతులు తలకొండపల్లి వ్యవసాయ కార్యాలయంలో సంప్రదించి దరఖాస్తులు తీసుకొని పూర్తి చేసి ఆన్ లైన్ లో అప్లై చేయాలని సూచించారు.

# పోచంపల్లి అర్బన్ బ్యాంక్ 50వ సర్వసభ్య సమావేశం

- అతి త్వరలో 4 నూతన బ్రాంచ్‌లు ప్రారంభిస్తాం
- ఖాతాదారులకు మరింత మెరుగైన సేవలు అందిస్తాం
- పోచంపల్లి అర్బన్ బ్యాంక్ చైర్మన్ తడక రమేష్
- సైబర్ మోసాల పట్ల ఖాతాదారులు అప్రమత్తంగా ఉండాలి
- బ్యాంక్ సీఈవో సీత శ్రీనివాస్



**భూదాన్ పోచంపల్లి, మార్చి 23 (జనంసాక్షి) :** పోచంపల్లి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ 50వ సర్వసభ్య సమావేశం చైర్మన్ తడక రమేష్ అధ్యక్షతన నిర్వహించారు. భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలోని పోచంపల్లి సహకార సంఘం డై హౌస్‌లో ఆదివారం నాడు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు వైస్ చైర్మన్ భారత రాజేంద్రప్రసాద్, డైరెక్టర్లు కర్నాటి వెంకట బాలసుబ్రమణ్యం, ఏలే హరి శంకర్, సురపల్లి రమేష్, రాపోలు వేణు, గుండు కావ్య, కర్నాటి భార్గవి, కొండమడుగు ఎల్ల స్వామి, బిట్టు భాస్కర్, మొత్తాల నరసింహ, సీతా హరినాథ్, సీత సత్యనారాయణ, సిద్ధ గోని రంగయ్య గౌడ్, కుడికాల బాల నరసింహ, భోగ సిద్ధిరాములు, కొండ శంకరయ్య, భోగ విష్ణు, బండి యాదగిరి, సీనియర్ మేనేజర్ రాచకొండ మధుసూదన్, మేనేజర్ రచ్చ శ్రీనివాస్, గత పాలకవర్గ సభ్యులు, వ్యవస్థాపకులు, ఖాతాదారులు, వాటాదారులు తదితరులు పాల్గొన్నారు.

## అభ్యాసమే మనిషిని పరిపూర్ణుడిగా మారుస్తుంది

**సీఈఓ బుయ్యని సరళా శ్రీనివాస్ రెడ్డి**

**తాండూరు, మార్చి 23 (జనంసాక్షి) :** అభ్యాసమే మనిషిని పరిపూర్ణుడిగా మారుస్తుందని సీఈఓ బుయ్యని సరళా శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం తాండూర్ పట్టణం హిందూ ధార్మిక పరిషత్ ఆధ్వర్యంలో భాష్యం కళాశాలలో చేపట్టిన ఉచిత ఈ ప్యాక్ట్ శిక్షణ తరగతుల



ప్రారంభ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆర్బీఓఎల్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ బుయ్యని సరళా శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా సరళా రెడ్డి మాట్లాడుతు హిందూ ధార్మిక పరిషత్ తాండూర్ వారి ఉచిత శిక్షణ కార్యక్రమం అభినందనీయమన్నారు. శిక్షణ, ప్రతిదిన అనుసరణ విద్యార్థుల మేధాశక్తిని పెంచుతాయన్నారు. అభ్యాసమే మనిషిని పరిపూర్ణుడిగా మారుస్తుంది కావునా విద్యార్థినిలు అందరూ ఏకాగ్రత తో సాధన చేయాలని విద్యా రంగంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలి అని శుభా అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

## ప్రజా సమస్యలను పరిష్కరించి ఇచ్చిన హామీలను అమలు చేయాలి



**రామన్నపేట, మార్చి 23 (జనంసాక్షి) :** ప్రజా సమస్యలు పరిష్కరించి ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను పరిష్కరించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ డిమాండ్ చేశారు. సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో రామన్నపేట మండల సమగ్రాభివృద్ధి-ప్రజా సమస్యల పరిష్కారంకై మండల వ్యాప్తంగా ఆరు రోజుల పాటు చేపట్టిన ప్రజా చైతన్య పాదయాత్ర ప్రారంభ సభ ఆదివారం కొమ్మాయిగూడెంలో నిర్వహించారు. ప్రారంభ సభకు ముఖ్య అతిథిగా జాన్‌వెస్లీ హాజరై మాట్లాడుతూ గత సంవత్సర కాలం నుండి గ్రామాల్లో పంచాయతీ పాలకవర్గాలు లేక ప్రజా వ్యవస్థ అస్థవ్యస్తంగా మారిందని అన్నారు.

# పేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా పంపిణీ



**కల్లూరు, మార్చి 23 (జనం సాక్షి) :** పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని తోపుదు బండి ఫౌండేషన్ చైర్మన్ స్వర్గీయ సాదిక్ అలీ జ్ఞాపకార్థం ఆయన సతీమణి ఉషా సాదిక్ ఆధ్వర్యంలో పేద ముస్లిం కుటుంబాలకు 1,50,000 విలువ కలిగిన నిత్యవసర వస్తువులు రంజాన్ తోఫా ఆదివారం పంపిణీ చేశారు. కల్లూరు పట్టణంలోని విద్యానగర్ కాలనీలో పంచాయతీ మాజీ వార్డు సభ్యులు దయ్యాల కిషోర్ దత్తు గృహంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా తోపుదుండి ఫౌండేషన్ ఉషా సాదిక్ అలీ మాట్లాడుతూ సేవ అనేది ఒక్క మతానికో, సమాజానికో పరిమితం కాదు అది మనసున్న ప్రతి ఒక్కరి కర్తవ్యమే అన్నారు. ఈ కార్యక్రమంలో కిషోర్ దత్, సుజాత దయాల, శ్యామల అన్నపూర్ణ, రచనశ్రీ, రూపశ్రీ, హైసన్, మజ్హర్, నజీర్, మున్నీర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆయుష్మాన్ రెహబిలిటేషన్ సెంటర్‌ను ప్రారంభించిన దుద్దిల్ల శ్రీధర్ బాబు



**హయత్‌నగర్, మార్చి 23 (జనం సాక్షి) :** వనస్థలిపురంలోని ఎఫ్‌సిఐ కాలనీలో నూతన ఆయుష్మాన్ రెహబిలిటేషన్ సెంటర్‌ను రాష్ట్ర ఇన్ఫర్మేషన్ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీధర్ బాబు మాట్లాడుతూ యువ డాక్టర్లు సొంతంగా హాస్పటల్‌ను ఏర్పాటు చేసుకోవడం ఎంతో సంతోషంగా ఉందని వారు అన్నారు. పేద, మధ్య తరగతి ప్రజలకు మానవతా దృక్పథంతో వారికీ వైద్యాన్ని అందించాలని వారు కోరారు. హాస్పిటల్ యజమాన్యం డాక్టర్ జివికెఆర్ గౌడ్, డాక్టర్ మేడికొండ రాజేంద్ర కుమార్, డాక్టర్ బుగ్గోజు విజయ కుమార్, డాక్టర్ కసిరెడ్డి కృష్ణారెడ్డి లు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హైదరాబాదు నగరంలో మొట్ట మొదటి సారిగా ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ను ఉపయోగించి అధునాతన పద్ధతుల ద్వారా వైద్యాన్ని అందించడమే మా లక్ష్యం అని అన్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో వనస్థలిపురం కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్ రెడ్డి, ముద్దగొని రామ్మోహన్ గౌడ్, కొత్త రవీందర్ గౌడ్, వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి, సామ రంగారెడ్డి, జిట్ట రాజశేఖర్ రెడ్డి, బండి దీక్షిత్, వివిధ పార్టీల నాయకులు, హాస్పటల్ సిబ్బంది, కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలు పరిష్కరించేదాకా పోరాటం ఆగదు

**• సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్**

**రామన్నపేట, మార్చి 23 (జనంసాక్షి) :** మండలంలో నెలకొన్న ప్రజా సమస్యలు పరిష్కరించే దాకా సిపిఎం పోరాటం ఆగదని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ అన్నారు.గ్రామాల్లో నెలకొన్న సమస్యలని అధ్యయనం చేసి ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా చూడడమే ప్రజా చైతన్య పాదయాత్ర ముఖ్య ఉద్దేశం అన్నారు.రామన్నపేట గతంలో నియోజకవర్గ కేంద్రంగా, తాలూకాగా విలసిల్లి ఇప్పుడు అభివృద్ధికి ఆమడ దూరంగా ఉందన్నారు.ప్రస్తుతం జరగబోయే నియోజకవర్గాల పునర్విభజనలో రామన్నపేటను మళ్ళీ నియోజకవర్గంగా పునః రుద్ధరించాలి అన్నారు. తరలిపోతున్న ప్రభుత్వ కార్యాలయాలను కాపాడాలని అన్నారు.పజా సమస్యలపై జరిగే పాదయాత్రలో అన్ని వర్గాల ప్రజలు భాగస్వామ్యం కావాలని అన్నారు. అంబుజా సిమెంట్ ప్రతిపాధిత స్థలం గేటు ముందు రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, పాదయాత్ర బృందంతో కలసి నిరసన తెలిపారు. రామన్నపేట మండల కేంద్రంలో భగత్ సింగ్ చిత్ర పటానికి పూలమాల వేశారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పైళ్ల ఆశయ్య, బట్టుపల్లి అనురాధ, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మేక అశోక్ రెడ్డి,జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు, కల్లూరి మల్లేశం, బూర్గు కృష్ణా రెడ్డి, పాదయాత్ర బృందం సభ్యులు జల్లెల పెంటయ్య,బొడ్డుపల్లి వెంకటేశం, బోయిని ఆనంద్, కందుల హనుమంతు, గన్నేబోయిన విజయభాస్కర్, వేముల సైదులు, గొరిగే సోములు, బోడిగే రజిత, మేడి గణేష్, కొమ్ము అంజమ్మ, శానగొండ రాము, జిల్లా కమిటీ వనం ఉపేందర్, బల్గురు అంజయ్య,మండల కార్యదర్శివర్గ సభ్యులు కూరేళ్ళ నర్సింహా చారి, కల్లూరి నగేష్,మాజీ వైస్ ఎంపీపీ నాగటి ఉపేందర్, శాఖ కార్యదర్శి శానగొండ వెంకటేశ్వర్లు, పులి బిక్షం, మునికుంట్ల లెనిన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ టీబీ వ్యాధిపై అవగాహన కలిగి ఉండాలి

**• వెన్నెల హాస్పిటల్ ఆధ్వర్యంలో 2కే రన్**

**సూర్యాపేట ప్రతినిధి, మార్చి 23 (జనంసాక్షి) :** ప్రతి ఒక్కరూ టీబీ వ్యాధిపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా కేంద్రంలోని వెన్నెల హాస్పిటల్ డాక్టర్ మామిడి నరేష్ అన్నారు.వరల్డ్ టీబీ డే సందర్భంగా ఈ వ్యాధిపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఆదివారం వెన్నెల హాస్పిటల్ ఆధ్వర్యంలో ఎంజీ రోడ్డులోని మహాత్మా గాంధీ విగ్రహం నుండి సద్దలచెరువు మినీ ట్యాంక్ బండ్ వరకు 2కె రన్ నిర్వహించారు. ఈ సందర్భంగా మినీ ట్యాంక్ బండ్ వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో జనరల్ అండ్ ఛాతి వైద్య నిపుణులు డాక్టర్ నరేష్ మామిడి మాట్లాడుతూ రెండు వారాలకు మించి దగ్గు, ఆయాసం, బరువు తగ్గటం, ఆకలి లేకపోవడం వంటి లక్షణాలు ఉన్నవారు పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. టీబీ వ్యాధి నిర్ధారణ అయితే ఆరు నెలల పాటు చికిత్స తీసుకుంటే ఈ వ్యాధి నయమవుతుందని చెప్పారు.




వరల్డ్ టీబీ డే సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీల విజేతలకు,2 కె రన్ లో పాల్గొన్న వారికి బహుమతులను, సర్టిఫికెట్స్ అందజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ శివప్రసాద్, హెల్త్ అసిస్టెంట్ సురేష్, బయ్యా దయాకర్, బయ్యా నారాయణ, నవిల్లే నాగరాజు, పెరేల్లి రియాజ్, రావుల మాధురి, పుల్లూరి జె, చైతన్య, శ్రీకాంత్, సాయి, నజీర్ బాబీ తదితరులు పాల్గొన్నారు.




# ‘మహిళా సమ్మాన్ సేవింగ్స్ సర్టిఫికెట్’

### ఎక్కువ వడ్డీ అందించే పోస్టాఫీస్ స్కీమ్

**జనంసాక్షి:**మహిళలు, బాలికల కోసం కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాల్లో ‘మహిళా సమ్మాన్ సేవింగ్స్ సర్టిఫికెట్’ ఒకటి. ఈ పథకాన్ని కేంద్ర ఆర్థిక వ్యవహారాల శాఖ 2023 జూన్ 27న ప్రారంభించింది. ఇది ఈ నెల చివరి నాటికి క్లోజ్ అవుతుందని తెలుస్తోంది. ఇంతకీ ఈ పథకానికి అర్హులు ఎవరు?, ఎలా అప్లై చేయాలి? అనే వివరాలు ఇక్కడ తెలుసుకుందాం.

ఎవరు అర్హులు?

ఈ పథకం కోసం అప్లై చేసుకోవాలనుకునేవారు భారతీయులే ఉండాలి. ఈ స్కీమ్ కేవలం స్త్రీలకు మాత్రమే.వ్యక్తిగతంగా ఈ పథకానికి అప్లై చేసుకోవచ్చు. మైనర్ ఖాతా అయితే తండ్రి / సంరక్షకులు ఓపెన్ చేయవచ్చు. గరిష్ట వయోపరిమితి లేదు, కాబట్టి ఎవరైనా మహిళలు అప్లై చేసుకోవచ్చు.

ఎలా అప్లై చేసుకోవాలి?

మహిళా సమ్మాన్ సేవింగ్స్ సర్టిఫికెట్ స్కీమ్ కోసం అప్లై చేసుకోవాలనుకునేవారు.. సమీపంలో ఉండే పోస్ట్ ఆఫీస్ బ్రాంచ్ లేదా ఈ పథకం ఉన్న బ్యాంకులో అప్లై చేసుకోవాలి.ముందుగా అధికారిక వెబ్‌సైట్ నుంచి ఫామ్ డౌన్‌లోడ్ చేసుకుని, అవసరమైన వివరాలను ఫిల్ చేసిన తరువాత.. కావలసిన డాక్యుమెంట్స్ జతచేయాల్సి ఉంటుంది.ఎంత డిపాజిట్ చేస్తారో ధరఖాస్తులోనే వెల్లడించాలి (రూ. 1000 నుంచి రూ. 2 లక్షల వరకు). మహిళా సమ్మాన్ సేవింగ్స్ సర్టిఫికెట్ పథకానికి అప్లై చేసుకోవడానికి.. పాస్‌పోర్ట్ సైజ్ ఫొటో, బర్త్ సర్టిఫికెట్, ఆధార్ కార్డు, పాన్ కార్డు, డిపాజిట్ చేసే మొత్తం లేదా చెక్, అడ్రస్ ప్రూఫ్ కోసం పాస్‌పోర్ట్, డ్రైవింగ్ లైసెన్స్, ఓటర్ ఐడీ వంటి డాక్యుమెంట్స్ అవసరం.మహిళా సమ్మా న్ సేవింగ్స్ సర్టిఫికెట్ పథకంలో రూ. 1000 నుంచి రూ. 2 లక్షల వరకు పెట్టుబడి పెట్టవచ్చు. ఈ పథకం గడువు రెండేళ్లు. ఇందులో వడ్డీ 7.5 శా తం ఉంటుంది. అంటే మీరు ఇప్పుడు ఈ స్కీమ్ కింద ఇన్వెస్ట్ చేస్తే.. రెండు సంవత్సరాల తరువాత అసలు, వడ్డీ కలిపి తీసుకోవచ్చు. ఏదై నా అత్యవసర సమయంలో డిపాజిట్ మొత్తంలో 40 శాతం విత్‌డ్రా చేసుకో వచ్చు. ముందుగా విత్‌డ్రా చేసుకుంటే వడ్డీ రేటు తగ్గే అవకాశం ఉంటుంది.




# ఉపాధికి ఉందో మార్గం

## స్వయం ఉపాధి పెట్టుబడులకు దారులెన్నో...

**జనంసాక్షి:**స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక ఆర్థిక లక్ష్యాలను సాధించడానికి కేంద్రం పరిధిలో పలు పథకాలు ప్రతినెలా స్థిరమైన జీతం ఉన్న వ్యక్తులతో పోలిస్తే స్వయం ఉపాధి పొందుతున్న వ్యక్తులు క్రమం తప్పకుండా ఆదాయం సంపాదించడానికి, పొదుపు చేయడానికి కొన్ని ఇబ్బందులుంటాయి.ఇలాంటి వారు స్వల్ప, దీర్ఘకాల వ్యవధికి ఈపీఎఫ్ వంటి అధిక భద్రతనిచ్చే పొదుపు పథకంలో పెట్టుబడి పెట్టడానికి అవకాశముండదు. వృద్ధాప్యంలో రోజువారీ ఖర్చులకు ఇబ్బందులు పడే ఇలాంటివారు చాలామంది ఉంటారు. కాబట్టి, వీరు పనిచేసే వయసులో ఉన్నప్పుడు స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక ఆర్థిక లక్ష్యాలను సాధించడానికి తగిన పెట్టుబడులను ఎంచుకోవాల్సి ఉంటుంది. అంతేకాకుండా, కొన్నిసార్లు ఊహించని ఆర్థిక సంక్షోభాలు ఏర్పడుతుంటాయి. వీటిని ఎదుర్కోవడానికి అత్యవసర నిధి కూడా అవసరమే. మీరు స్వయం ఉపాధి పొందుతున్న వ్యక్తి అయితే ఈ పెట్టుబడి ఆప్షన్లను పరిగణించొచ్చు.పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ అనేది ప్రభుత్వ నియంత్రణలో ఉన్న పొదుపు పథకం. ఇది సురక్షితమైన స్థిర-ఆదాయ పెట్టుబడులలో ఒకటి. ఈ పథకానికి కేంద్ర ప్రభుత్వ హామీ కూడా ఉంది. సంప్రదాయ పథకాలను ఇష్టపడే స్వయం ఉపాధి పొందుతున్నవారు.. బ్యాంక్ ఎఫ్‌డీలు, ఇతర స్థిర-ఆదాయ పెట్టుబడుల కంటే ఎక్కువ రాబడిని పొందడానికి పెట్టుబడిని పరిగణించవచ్చు. %ఖ్రాఖీ% ప్రస్తుతం 7.1% వడ్డీ రేటును అందిస్తోంది. దీనికి 15 సంవత్సరాల లాక్-ఇన్ ఉంది. పదవీ విరమణ వంటి దీర్ఘకాలిక ఆర్థిక లక్ష్యాలకు ఇది తగిన ఎంపిక. ఏడాదికి కనిష్ఠంగా రూ.500 నుంచి, గరిష్ఠంగా రూ.1.50 లక్షల వరకు ఇందులో పెట్టుబడి పెట్టవచ్చు. మీరు మీ ఖాతాను తెరిచిన తర్వాత మూడో సంవత్సరం నుంచి ఆరో సంవత్సరం వరకు కొన్ని షరతులకు లోబడి బ్యాలెన్స్‌పై రుణం పొందవచ్చు. ఇది ఆర్థిక సంక్షోభ సమయంలో మీకు సహాయపడుతుంది. ఐటీ చట్టంలోని సెక్షన్ 80కింద సంవత్సరానికి గరిష్ఠంగా రూ. 1.5 లక్షల వరకు పన్ను మినహాయింపు పొందడానికి మీకు అర్హత ఉంటుంది. అంతేకాకుండా, సంపాదించిన వడ్డీ, మెచ్యూరిటీ ఆదాయంపై పూర్తి పన్ను మినహాయింపు ఉంటుంది. స్వయం ఉపాధి పొందే వ్యక్తులు తమ ఆదాయం నుంచి ప్రతి ఏడాది పీపీఎఫ్‌లో గరిష్ఠంగా రూ.1.5 లక్షలు డిపాజిట్ చేయడం ద్వారా 15 ఏళ్ల తర్వాత రూ.40.68 లక్షల



మొత్తాన్ని అందుకోవచ్చు. దీన్ని పదవీ విరమణ తర్వాత నెలవారీ ఖర్చులకు ఉపయోగించుకోవచ్చు. మీరు భారతదేశంలోని ఏ పోస్టాఫీసులోనైనా స్థిర-ఆదాయ పెట్టుబడి అయిన నేషనల్ సేవింగ్స్ సర్టిఫికె ట్‌లో పెట్టుబడి పెట్టవచ్చు. ఇది ప్రభుత్వ హామీతో కూడిన రాబడిని అందించే ప్రసిద్ధ పొదుపు పథకం. ‘ఎన్ఎస్సీ’ అనేది వన్-టైమ్ ఇన్వెస్ట్‌మెంట్. దీనికి ఐదు సంవత్సరాల లాక్-ఇన్ వ్యవధి ఉంటుంది. 5 ఏళ్ల వ్యవధిలో తమ పెట్టుబ డులపై పన్ను ఆదా చేయాలనుకునే వారికి, 5 సంవత్సరాల పన్ను ఆదా బ్యాంకు ఫిక్స్‌డ్ డిపాజిట్లు, ‘ఎన్ఎస్సీ’లు కూడా పన్ను ఆదా ప్రయోజనాన్ని అందిస్తాయి. అయితే ‘ఎన్ఎస్సీ’ పన్ను ఆదా చేసే 5 సంవత్సరాల బ్యాంకు ఫిక్స్‌డ్ డిపాజిట్ కంటే ఎక్కువ వడ్డీ రేటును అందిస్తుంది. ఎన్ఎస్సీ వడ్డీ రేటు ప్రస్తుతం 7.7 శాతంగా ఉంది. ఈ వడ్డీ ప్రముఖ బ్యాంకుల ఎఫ్‌డీల వడ్డీ రేట్లతో పోలిస్తే ఎక్కువే అని చెప్పొచ్చు.ఆర్థిక అత్యవసర పరిస్థితుల్లో మీరు రుణం కూడా పొందే అవకాశముంది. అంతేకాకుండా, ఇది సెక్షన్ 80కింద ఆర్థిక సంవత్సరానికి రూ. 1.5 లక్షల వరకు పన్ను మినహాయింపును అందిస్తుంది. పెట్టుబడిదారులకు నెలవారీ లేదా వార్షిక ప్రాతిపదికన వడ్డీ చెల్లింపు ఉండదు. పెట్టుబడి పెట్టిన అసలుతో పాటు మెచ్యూరిటీ సమయంలో మాత్రమే చెల్లిస్తారు. ఎన్ఎస్సీలో కనీస పెట్టుబడి రూ. 1,000. ఇది 5 సంవత్సరాల తర్వాత రూ. 1459 అవుతుంది. ఇందులో పెట్టుబడి పెట్టడానికి గరిష్ట పరిమితి లేదు. కానీ సెక్షన్ 80సీ కింద పన్ను ప్రయోజనం ఆర్థిక సంవత్సరానికి రూ. 1.5 లక్షల వరకు మాత్రమే ఉంటుంది. హామీతో కూడిన మెరుగైన రాబడిని కోరుకునే స్వయం ఉపాధి పొందే వ్యక్తులు పెట్టుబడిని పరిశీలించొచ్చు.ఎలాంటి ఉపాధి పొందేవారైనా బ్యాంక్ లేదా ఫిక్స్‌డ్ డిపాజి ట్‌లో పెట్టుబడి పెట్టవ చ్చు. ఇది మీ మూలధనాన్ని రక్షించే సురక్షితమైన పెట్టుబడి. ఒక నిర్దిష్ట కాలానికి బ్యాంకు హామీ ఉన్న వడ్డీ రేటును అందిస్తుంది. మీ పెట్టుబడి మొత్తం నిర్దిష్ట వడ్డీ రేటు వద్ద లాక్ అయి ఉంటుంది. మార్కెట్ హెచ్చుతగ్గుల ద్వారా ప్రభావితం కాదు. మీరు వ్యక్తిగత రుణాలు, క్రెడిట్ కార్డుల ద్వారా పొందే రుణాల కంటే తక్కువ వడ్డీ రేటుతో బ్యాంక్ ని హామీగా ఉంచి రుణం కూడా తీసుకోవచ్చు. పన్ను ఆదా చేసే లో మీ పెట్టుబడిపై ప్రతి ఆర్థిక సంవత్సరానికి రూ.1.5 లక్షల వరకు పన్ను మినహాయింపును కూడా పొందుతారు. అయితే, పన్ను ఆదా చేసే కి ఐదు సంవత్సరాల లాక్-ఇన్ వ్యవధిని కలిగి ఉంటాయి. కొన్ని ప్రభుత్వ బ్యాంకులు 3 ఏళ్ల కాలవ్యవధికి 6 నుంచి 7.40 శాతం వార్షిక వడ్డీ ఇస్తుండంగా, ప్రముఖ ప్రైవేట్ బ్యాంకులు 6.50% నుంచి 7.50 శాతం వరకు వార్షిక వడ్డీ అందిస్తున్నాయి.గడిచిన 6 నెలలు మినహాయిస్తే, గత కొన్ని సంవత్సరాల నుంచి ఎక్కువ మంది పెట్టుబడిదారులను ఆకర్షిస్తున్నవి మ్యూచువల్ ఫండ్లు అని చెప్పవచ్చు. గత కొన్నేళ్ల నుంచి అన్ని తరగతులకు చెందిన అన్ని వయసుల వారు మ్యూచువల్ ఫండ్లలో పెట్టుబడులు పెడుతున్నారు. స్వయం ఉపాధి పొందేవారు ఈక్విటీ మ్యూచువల్ ఫండ్ల పెట్టుబడులను ఆశ్రయించొచ్చు. వీరు ఈ ఫండ్లలో సిప్ విధానం ద్వారానే కాకుండా ఏక మొత్తం విధానంలో కూడా పెట్టుబడి పెట్టడానికి అవకాశముంది. రిస్క్ తీసుకోవడానికి ఆసక్తి చూపేవారు దీర్ఘకాలానికి ఆర్థిక లక్ష్యాలను సాధించడానికి మ్యూచువల్ ఫండ్లలో పెట్టుబడి పెట్టవచ్చు. ఇది ఫండ్‌కు సంబంధించిన పెట్టుబడి లక్ష్యాల ప్రకారం ఈక్విటీ, డెట్, స్టాక్స్, బంగారం, రియల్ ఎస్టేట్‌లో మీ మదుపును పెట్టుబడి పెడుతుంది.మీకు వివిధ రకాల మ్యూచువల్ ఫండ్లు ఉన్నాయి. వీటిలో మీ పెట్టుబడి అవసరాలు, రిస్క్ ప్రొఫైల్‌కు సరిపోయేలా తగిన పెట్టుబడిని ఎంచుకోవచ్చు. ఉదాహరణకు, మీరు అధిక రాబడిని ఆశిస్తూ రిస్క్ చేయడానికి సిద్ధంగా ఉంటే స్మాల్, మిడ్-క్యాప్ మ్యూచువల్ ఫండ్లలో పెట్టుబడి పెట్టవచ్చు. ఇంకా మీరు ఈక్విటీ, డెట్ సాధనాల మిశ్రమంలో పెట్టుబడి పెట్టే హైబ్రిడ్ ఫండ్‌లను కూడా ఎంచుకోవచ్చు.

### గుడ్ల ధరలు

| హైదరాబాద్ | వరంగల్ |
|---|---|
| ₹ 4.20 | ₹ 4.22 |

### బంగారం ధరలు (10 గ్రాములు)
హైదరాబాద్

| ₹ 82,300 (22 క్యారెట్లు) | ₹ 89,780 (24 క్యారెట్లు) |
|---|---|

### వెండి ధరలు (కేజీ)
హైదరాబాద్

₹ 1,10,000

# బోయింగ్ ‘కోతల’ మోత

### ఒక్క బెంగళూరు సెంటర్‌లోనే 180 మంది తొలగింపు

**జనంసాక్షి:**ప్రపంచవ్యాప్తంగా సవాళ్లను ఎదుర్కొంటోన్న అమెరికా విమాన తయారీ సంస్థ బోయింగ్ లేఆఫ్‌లను అమలు చేస్తోంది. గ్లోబల్ వర్క్ ఫోర్స్ తగ్గింపులో భాగంగా బెంగళూరులోని ఇంజినీరింగ్ టెక్నాలజీ సెంటర్ నుంచి 180 మంది ఉద్యోగులను తొలగించింది. ఈ విమాన తయారీ సంస్థ భారత్ లో సుమారు 7,000 మందికి ఉద్యోగాలు కల్పిస్తోంది. బోయింగ్ గత ఏడాది ప్రపంచవ్యాప్తంగా 10 శాతం ఉద్యోగుల కోతను ప్రకటించింది. భారత్‌లో ఇటీవల 2024 డిసెంబర్ త్రైమాసికంలో జరిగిన తొలగింపులు ఇందులో భాగంగానే జరిగాయి. కంపెనీ అధికారిక ప్రకటన విడుదల చేయనప్పటికీ, ఉద్యోగ కోతలు వ్యూహాత్మకంగా ఉన్నాయని, అయితే వీటి ప్రభావం కస్టమర్లు, కార్యకలాపాలపై పెద్దగా ఉండదని సంబంధిత వర్గాలు సూచిస్తున్నాయి.కంపెనీలో కొన్ని ఉద్యోగాలు తగ్గినప్పటికీ అదే సమయంలో సర్వీస్, సేఫ్టీ, నాణ్యతా ప్రమాణాలను నిర్వహించడానికి కొత్త ఉద్యోగాలను కూడా కంపెనీ సృష్టించింది. బెంగళూరు, చెన్నైలోని బోయింగ్ ఇండియా ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ సెంటర్ (బీఐఈటీసీ) అధునాతన ఏరోస్పేస్ పనులను నిర్వహిస్తోంది. కంపెనీ బెంగళూరు క్యాంపస్.. యూఎస్ వెలుపల అతిపెద్ద గ్లోబల్ పెట్టుబడులలో ఒకటి. ఇదిలావుండగా, జర్మనీ లగ్జరీ కార్ల తయారీ సంస్థ ఆడి 2029 నాటికి జర్మనీలో 7,500 ఉద్యోగాలను తగ్గించే ప్రణాళికలను ప్రకటించింది.

# జైల్లో కూడా మేమిద్దం కలిసే ఉంటాం..!

జనంసాక్షి: ఉత్తర ప్రదేశ్ మీరట్‌కు చెందిన మర్చంట్ నేవీ ఆఫీసర్ సౌరభ్ రాజ్‌పుత్ మర్డర్ కేసులో వెన్నులో వణుకు పుట్టించే విషయాలు వెలుగులోకి చూస్తుండగా.. ముస్కాన్ రాక్షసత్వంపై సోషల్ మీడియాలో తీవ్ర చర్చ నడుస్తోంది .భర్తను చంపాక అతనితో జాలీగా ట్రిప్పులు వేసిన ముస్కాన్.. అతని పుట్టినరోజుతో పాటు హెూలీ పార్టీ కూడా జరుపుకుంది. అయితే ఈ కేసులో వీరద్దర్నీ అరెస్ట్ చేసి ప్రస్తుతం పోలీస్ కస్టడీకి తీసుకున్నారు. దీనిలో భాగంగా చౌదరి చరణ్ సింగ్ జైల్ లో ఉన్న వీరిని పోలీసులు విచారిస్తున్నారు.భర్తను హత్య చేసి జైలు పాలయ్యానన్న కనీస పశ్చాత్తాపం కూడా ముస్కాన్ లో కనిపించడం లేదు. జైల్లో కూడా తామిద్దరం కలిసే ఉంటామని పట్టుబట్టారు. ఇద్దర్నీ వేరు వేరు సెల్ లో వేయ కండి.. తాము ఇద్దరం ఒకే చోట ఉంటామంటూ పోలీస్ అధికారులకు విజ్ఞప్తి చేశారు. అయితే ఇది జైలు నియమాలకు విరుద్ధమని, ఇలా ఒక పురుషుడు, ఒక మహిళ కలిసి ఉండటం సాధ్యం కాదని సదరు అధికారులు స్పష్టం చేశారు. ఇప్పటి వరకూ వారిద్దరితో మిగతా ఖైదీలు ఎవరూ మాట్లాడ లేదని జైలు సూపరెండెంట్ విరేష్ రాజ్ శర్మ తెలిపారు. తొలిరోజు వీరు ఏమీ తినలేదని, తర్వాత నుంచి భోజనం చేస్తున్నారన్నారు. అయితే ఒకే సెల్ లో ఉంచాలని కోరినట్లు విరేష్ రాజ్ శర్మ పేర్కొన్నారు. ఇది విరుద్ధం కావడంతో వారి అభ్యర్థనను తిరస్కరించినట్లు చెప్పారు. వీరిద్దరికి సెపరేట్ బారక్ లు ఇచ్చామని, దాంతో వారు కనీసం మాట్లాడే అవకాశం కూడా ఉండదన్నారు.వీరిద్దరూ డ్రగ్స్ కు బానిసలైన సంగతని విరేష్ రాజ్ శర్మ పేర్కొన్నారు. మెడికల్ రిపోర్ట్ లు ద్వారా ఈ విషయాన్ని తెలుసుకున్నట్లు ఆయన తెలిపారు. ఇందులో భాగంగా వీరికి ట్రీట్ మెంట్ కు కూడా ఇప్పించడానికి ఏర్పాట్లు చేసినట్లు ఇండియన్ న్యూస్ ఏజెన్సీ ఏఎన్ఐకి తెలియజేశారు.తమ తరపున వాదించడానికి లాయర్ కావాలని విజ్ఞప్తి చేశారు ఆ నిందితులిద్దరూ. తమ కుటుంబానికి న్యాయవాదిని ఏర్పాటు చేసుకునే స్థోమత లేదని, అందుచేత తమ తరపున వాదించడానికి ప్రత్యేక గవర్నమెంట్ లాయర్ ను ఏర్పాటు చేయాలని చెప్పినట్లు మరో సీనియర్ పోలీస్ అధికారి తెలిపారు.

## విశాఖ వాసికి బిల్ గేట్స్ ప్రశంస

**అక్కిరెడ్డిపాలెం:** అప్పుడే పుట్టిన శిశువుల్లో వచ్చే పచ్చకామెర్ల నివారణకు వినియోగించే ఎనలైట్-360 పరికరాన్ని గేట్స్ ఫౌండేషన్ చైర్మన్ బిల్ గేట్స్ పరిశీలించారు.అక్కిరెడ్డిపాలేనికి చెందిన ఎం.సుబ్రహ్మణ్యప్రసాద్ ఈ పరికరాన్ని తయారు చేశారు. దీనిని దేశ రాజధానిలో జరిగిన కార్యక్రమంలో ప్రదర్శించగా.. బిల్‌గేట్స్ ఎంతో ఆసక్తిగా పరిశీలించారు. పరికరం తయారుచేసిన ప్రసాద్‌ను అభినందించారు. ఈ పరికరం తయారీతో నూతన ఆవిష్కరణలకు అందించే ప్రతిష్టాత్మక ఆరోహణ్ సోషల్ ఇన్నోవేషన్ అవార్డు 2023ను ప్రసాద్ ఇప్పటికే సాధించారు. ప్రస్తుతం భారత్ పర్యటనలో ఉన్న బిల్ గేట్స్.. పోలియో నిర్మూలన, హెచ్ఐవీ నివారణ, క్షయ నిర్మూలన వంటి వాటికోసం భారతదేశం చేపట్టిన ప్రధాన ఆరోగ్య కార్యక్రమాలపై దృష్టి పెట్టారు. భారత్ కు వచ్చే ముందు బిల్ గేట్స్ ప్రశంసలు కురిపించారు. ఆరోగ్య సంరక్షణ, వ్యవసాయం, డిజిటల్ పరివర్తనలో భారత్ పురోగతి అనన్య సామాన్యమని బిల్ గేట్స్ అన్నారు.

# సకలం.. హరితం..

## హైదరాబాద్‌లోనూ గ్రీన్ బిల్డింగ్స్‌కు పెరుగుతున్న ఆదరణ



**జనంసాక్షి:**పర్యావరణ అనుకూలమైన హరిత భవనాలకు ఆదరణ పెరుగుతోంది. అపార్ట్‌మెంట్లు, విల్లాలు, గేటెడ్ కమ్యూనిటీలే కాదు ప్రభుత్వం నిర్మించిన సచివాలయం, పోలీసు కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్, జిల్లా కలెక్టరేట్లు, ఇతరత్రా ఆఫీసు భవనాలు సైతం పర్యావరణ ప్రమాణాలకు అనుగుణంగా నిర్మి స్తుండటమే ఇందుకు ఉదాహరణ.. స్వచ్ఛమైన గాలి, వెలుతురు రావడంతో పాటు సహజ వనరుల ను వినియోగించుకో వడం, విద్యుత్, నీటి పొదు పు, సౌరశక్తి వినియోగం, గృహోప కరణాలు సైతం ఇం డియన్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్(ఐజీబీసీ) అనుగుణంగా ఉండటమే హరిత భవనాల ప్రత్యేకత. గ్రీన్ బిల్డింగ్స్ లో 60 శాతం వరకు నీటి వృథాను అరికట్టవచ్చు. నిత్యావసరాలకు వినియోగించే నీరు బయటకు పంపకుండా వాటిని రీసైకిల్ చేసి తిరిగి మొక్కలు, బాత్‌రూమ్ అవసరాల కు వాడుకోవచ్చు. ఇంటి ఆవరణలో ఇంకుడు గుం తలను ఏర్పాటు చేసి వర్షపు నీటిని నిల్వ చేస్తారు. సాధారణ భవనాలతో పోలిస్తే గ్రీన్ బిల్డింగ్స్‌లో నిర్మాణ వ్యయం 8-10 శాతం అధికంగా ఉం టుంది. కానీ.. ఈ భవనాలలో నీరు, విద్యుత్ పొదుపు అవుతున్న కారణంగా ఇంటి నిర్మాణం కోసం అదనంగా వెచ్చించిన వ్య యం 2-3 ఏళ్లలో తిరిగి వస్తుందని నిపుణులు చెబు తున్నారు. ఇంటి నిర్మాణ సమయం లోనే రీసైకిల్ మెటీరియల్స్‌ను ఉపయోగిం చడం గ్రీన్ బిల్డింగ్స్ మరొక ప్రత్యేకత. పర్యావరణానికి హాని చేయని ఉత్పత్తులనే నిర్మాణంలో వాడుతుంటా రు. ఇటుకల నుంచి టైల్స్ వరకు గ్రీన్ ఉత్పత్తులు మార్కెట్‌లో లభ్యమ వుతున్నాయి. ప్రస్తుతం హైదరాబాద్‌లో 720కి పైగా గ్రీన్ బిల్డింగ్ ప్రాజెక్టులు ఐజీబీసీ వద్ద రిజిస్టర్ అయ్యాయి.

# జాతీయం అంతర్జాతీయం

### జడ్జి ఇంట్లో నోట్ల కట్టల వ్యవహారంలో

# కీలక మలుపు!

### ఇంటి సమీపంలోనూ చెత్త కుప్పలో కాలిన రూ.500 నోట్లు ప్రత్యక్షం

ఢిల్లీ(జనంసాక్షి): జస్టిస్ యశ్వంత్ వర్మ ఇంట్లో కాలిన నోట్ల కట్టల ఘటనలో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఇంట్లోనే కాదు ఇంటి సమీపంలో చెత్త కుప్పలో కాలిన రూ.500 నోట్లు ప్రత్యక్షమవ్వడంతో కాలిన నోట్ల కట్టల ఘటనలో కీలక మలుపు తిరిగినట్లైంది.హెూలీ పండుగ (మార్చి 14)న ఢిల్లీలో జస్టిస్ యశ్వంత్ వర్మ ఇంట్లో అగ్ని ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో పెద్ద ఎత్తున కాలిన నోట్ల కట్టలు వెలుగులోకి వచ్చాయి. ఇదే అంశంపై సుప్రీం కోర్టు విచారణకు ఆదేశించింది. ప్రస్తుతం,ఈ కేసు ప్రస్తుతం విచారణలో ఉంది.ఈ విచారణ నేపథ్యంలో,జస్టిస్ వర్మ నివాసానికి సమీపంలోని చెత్తను శుభ్రం చేస్తున్న సమయంలో కాలిన రూ.500 నోట్ల ముక్కలు కనిపించాయి. అందుకు సంబంధించిన వీడియోలో సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. దీంతో ఈ కాలిన నోట్లు ఎవరివన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయిమున్సిపల్ కార్మికుడు ఇంద్రజిత్ మీడియాతో మాట్లాడుతూ.. మేం నాలుగైదు రోజుల క్రితం ఈ వీధిని శుభ్రం చేసే సమయంలో మాకు కాలిన నోట్ల కనిపించాయి. అవి ఎక్కడ నుంచి వచ్చాయో మాకు తెలియదు. శుభ్రం చేయడం మా పని. శుభ్రం చేసే సమయంలో ఇప్పటికీ కాలిన నోట్ల ముక్కలు కనిపిస్తున్నాయని అన్నారు.

# సుశాంత్ కేసు క్లోజ్..

### రియాకు ఇదే నా శాల్యూట్..’!

ముంబై: సుమారు ఐదేళ్ల క్రితం బాలీవుడ్ నటుడు సుశాంత్ సింగ్ రాజ్ పుత్ మృతి కేసు పెద్ద సంచలనం. సుశాంత్ ఆత్మహత్య చేసుకోవడానికి గర్ల్ ఫ్రెండ్ రియా చక్రవర్తినే కారణమంటూ పెద్ద దుమారమే చెలరేగింది.2020, జూన్ 14వ తేదీన సుశాంత్ బాంద్రాలోని తన నివాసంలో విగతజీవిలా పడివున్నాడు. మెడకు ఉరి వేసుకుని ఉన్న సుశాంత్ మరణంపై అనేక అనుమానాలు తలెత్తాయి. దీనిపై దాదాపు ఐదేళ్ల పాటు విచారణ జరిపిన సీబీఐ.. ఎట్టకేలకు తుది రిపోర్ట్ ఇచ్చింది. సుశాంత్ మరణం వెనుక ఎవరి ప్రేరేపితం లేదని స్పష్టం చేసింది. అంటే ఈ కేసులో విచారణ ఎదుర్కొన్న సుశాంత్ గర్ల్‌ఫ్రెండ్ రియాకు భారీ ఊరట లభించినట్లయ్యింది.అయితే దీనిపై రియా లాయర్ సతీష్ మనీషిండే మాట్లాడుతూ..’ ఈ కేసులో ప్రతీకోణాన్ని క్షుణ్ణంగా పరిశీలించి తుది నివేదికను ఇచ్చిన సీబీఐకి కృతజ్ఞతలు. అటు ఎలక్ట్రానిక్ మీడియాతో పాటు సోషల్ మీడియాలో కూడా రియాపై అనేక రకాలైన తప్పుడు కథనాలు వచ్చాయి. అది కోవిడ్ వచ్చిన సమయం కావడంతో ప్రతీ ఒక్కరూ టీవీలు, సోషల్ మీడియాను ఎక్కువ చూశారు. ఈ క్రమంలోనే రియాపై ఎన్నో తప్పుడు వార్తలు చుట్టుముట్టాయి. నిరాధారమైన ఆరోపణలతో ఆమెను, ఆమె కుటుంబాన్ని నానా యాగీ చేశారు. ఈ రకంగా చేయడం వల్ల అమాయకులు చాలా నష్టపోతారు. కానీ చివరకు రియా పాత్ర ఏమీ లేదని క్లియరెన్స్ వచ్చింది. ఇక్కడ రియాకు సెల్యూట్ చేస్తున్నా. ఎన్నో అవమానాలను భరించి ఎటువంటి నోరు విప్పకుండా మౌనం పాటించిన రియాకు, ఆమె కుటుంబానికి సెల్యూట్ చేస్తున్నా’ అని రియా లాయర్ సతీష్ మనీషిండే తెలిపారు. సుశాంత్ మరణానికి సంబంధించి నమోదైన రెండు కేసుల్లో ఎవరి పాత్ర లేదని తెలిపింది.

# బాబోయ్.. బెంగుళూరు

## రూ.25 లక్షల వేతనం.. అన్నింటా కష్టాలే..

**జనంసాక్షి:**ఉద్యోగం చేయాలనుకునే చాలామంది.. ఢిల్లీ, ముంబై, బెంగళూరు లేదా హైదరాబాద్ వంటి నగరాలనే ఎంచుకుంటారు. అయితే బెంగళూరులో ఉండటం కష్టం అంటూ.. రూ.25 లక్షల వేతనం తీసుకునే ఓ కార్పొరేట్ ఉద్యోగి చెప్పిన మాటలు ఇప్పుడు వైరల్ అవుతున్నాయి. దీని గురించి మరిన్ని వివరాలు ఇక్కడ తెలుసుకుందాం.ఒక కార్పొరేట్ ఉద్యోగి 40 శాతం ఎక్కువ జీతం వచ్చే ఉద్యోగం కోసం పూణే నుంచి బెంగళూరుకు షిఫ్ట్ అయ్యారు. అయితే ఓ సంవత్సరం గడిచాక, బెంగళూరుకు రావడం తప్పు అయిందని పశ్చాత్తాపపడ్డాడు. ఈ విషయాలు ప్రస్తుతం లింక్డ్ఇన్ పోస్ట్‌లో వైరల్ అయ్యాయి. పూణేలో రూ. 18 లక్షల వేతనం వచ్చేది. బెంగళూరులో రూ. 25 లక్షలు వస్తున్నా ఏమీ మిగలడం లేదని, కొత్త ఉద్యోగంలో చేరి ఒక సంవత్సరం తర్వాత తన స్నేహితుడికి ఫోన్ చేసి తన నిరాశను వ్యక్తం చేశాడు కార్పొరేట్ ఉద్యోగి. నగరాలు మారకూడదు, పూణే చాలా బాగుందని అన్నాడు.కార్పొరేట్ ఉద్యోగి మాటలు విన్న, అతని ఫ్రెండ్ ఆశ్చర్యపోతూ.. 40 శాతం ఇంక్రిమెంట్ బాగానే ఉంది కదా. ఏమైంది అని అడిగితే.. బెంగళూరులో జీతాలు పెరిగేకొద్దీ ఖర్చులు కూడా పెరుగుతున్నాయి. అద్దెలు మరీ ఎక్కువగా ఉన్నాయి. ఇంటి యజమానులు మూడు లేదా నాలుగు నెలల రెంట్ అడ్వాన్స్ తీసుకుంటున్నారు. ట్రాఫిక్ కూడా విపరీతంగా ఉంది. పూణేలోని 15 రూపాయల వడాపావ్ మిస్ అవుతున్నా అని చెప్పాడు. కనీసం అక్కడ జీవితం, సేవింగ్స్ అన్నీ బాగున్నాయి. ప్రస్తుతం ఈ పోస్ట్ నెట్టింట్లో వైరల్ అవ్వడంతో నెటిజన్లు తమదైన రీతిలో స్పందిస్తూ.. తాము ఎదుర్కొన్న సొంత అనుభవాలను కూడా వెల్లడించారు. కొందరు బెంగళూరును సమర్థిస్తే.. మరికొందరు బెంగళూరులో బతకడం కష్టం అని అన్నారు.



జనంసాక్షి
www.janamsakshi.org
సోమవారం
24 మార్చి 2025

# ఇందిరా మహిళాశక్తి పథకం మహిళలకు దన్ను

- రూ 105 కోట్ల రుణాలు మంజూరు
- బ్యాంకు లింకేజీ ద్వారా 533 కోట్లు రుణాలు
- జిల్లాలో పలు యూనిట్లతో ఉపాధి



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మార్చి 23 (జనంసాక్షి)**
మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు స్వయం సమృద్ధి సాధించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన ఇందిరా మహిళా శక్తి పథకానికి శ్రీకారం చుట్టింది. మహిళా సంఘాలలోని సభ్యులకు రుణాలు అందిస్తూ ఆర్థికంగా మార్గం సుగమం చేసింది. పలువురు మహిళలు రాజన్న సిరిసిల్ల జిల్లాలో వివిధ యూనిట్లు స్థాపించి విజయవంతంగా ముందుకు వెళ్తున్నారు.

**రుణాలు మంజూరుతో ఉపాధి**

రాష్ట్రంలోని కోటి మంది మహిళా మణులను కోటీశ్వరులగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ఇందిరా మహిళాశక్తి పథకాన్ని ప్రజా ప్రభుత్వం ప్రారంభించి దాదాపు లక్ష కోట్ల రుణాలు అందేలా చర్యలు తీసుకుంటుంది. మహిళా సంఘాలతో పట్టణాలలో, జిల్లాలో ప్రజా సంచారం అధికంగా ఉండే ప్రాంతాలలో లాంచనంగా మూడు ఇందిరా మహిళాశక్తి క్యాంటీన్లు ప్రారంభించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం, ఇల్లంతకుంట, ప్రభుత్వ మెడికల్ కళాశాలలో రూ 3 లక్షల బ్యాంక్ రుణం అందజేసి, ఆయా చోట్ల ఏర్పాటు చేసిన క్యాంటీన్లను ప్రభుత్వ విప్, వేములవాడ ఎంఎల్ఏ ఆది శ్రీనివాస్, మానకొండూర్, చొప్పదండి ఎంఎల్ఏలు కవ్వంపల్లి సత్యనారాయణ, మేడిపల్లి సత్యం, కలెక్టర్ సందీప్ కుమార్ ఝాతో కలిసి ప్రారంభించి, పథకానికి జిల్లాలో ప్రారంభించారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో విభిన్నమైన యూనిట్లు స్థాపించి ఇందిరా మహిళాశక్తి కింద జిల్లాలోని ఆయా మండలాల్లో వివిధ యూనిట్లు ఏర్పాటు చేశారు. విభిన్నమైన వ్యాపార యూనిట్లు స్థాపించారు.డెయిరీ యూనిట్, కోల్డ్ ప్రెస్సింగ్ ఆయిల్ మిల్, మదర్ యూనిట్ (పెరటి కోళ్ల పెంపకం) కుట్టు మిషన్ కేంద్రం, బేకరీ, గిఫ్ట్ ఆర్టికల్స్, ఈవెంట్ మేనేజ్ మెంట్, మొబైల్ టిఫిన్ సెంటర్, చట్నీస్ అండ్ స్నాక్స్, మిల్లెట్స్ పౌడర్, రిటైల్ ఫిష్ ఔట్లెట్లు ఏర్పాటు చేసి వ్యాపారాలు చేస్తున్నారు. ఒక్కొకరికి వారి వ్యాపారాన్ని దృష్టిలో పెట్టుకొని రూ లక్ష నుంచి రూ పది లక్షల వరకు రుణాలు మంజూరు చేశారు. యూనిట్ నెలకొల్పిన వారు ఆర్థికంగా నిలదొక్కుకుని కుటుంబానికి అండగా నిలుస్తున్నారు.

**యూనిట్లకు రూ 105 కోట్ల రుణాలు మంజూరు**

బ్యాంకు లింకేజీ ద్వారా 533 కోట్లు రుణాలు మంజూరు చేయగా,శ్రీనిధి ద్వారా రూ 59 కోట్ల రుణాలు మంజూరు చేయాగా వారు వివిధ ఎంటర్ ప్రైజెస్ లు రూ 100 కోట్ల 91 లక్షలతో మొత్తం 5,123 యూనిట్ల ద్వారా పాడి గేదెల యూనిట్లు రూ కోటి 57 లక్షలతో 185 యూనిట్లను, పెరటి కోళ్ల పెంపకం రూ 93 లక్షలతో 621 యూనిట్లను, మదర్ యూనిట్స్ రూ 31 లక్షలతో 9 యూనిట్లు, మొబైల్ ఫిష్ ఔట్ లెట్ రూ 10 లక్షలతో ఫుడ్ ప్రాసెసింగ్ యూనీట్లు, రూ 98 లక్షలతో 53 యూనిట్లు, మిల్క్ పార్లర్ రూ 7.50 లక్షలతో మూడు యూనిట్లు, క్యాంటీన్లకు రూ 8 లక్షలతో మూడు యూనిట్లు, రూ 3 లక్షలతో ఈవెంట్ మేనేజ్మెంట్ యూనిట్ ఏర్పాటు చేసుకున్నారు.

**కోడి పిల్లలు పెంచుతున్నాం : ఆలూరి ప్రేమల**

ఇందిరా మహిళా శక్తి కింద రూ లక్ష రుణం తీసుకొని మా వ్యవసాయ పొలం వద్ద ఉన్న షెడ్ లో పెరటి కోడి పిల్లలు తీసుకు వచ్చి పెంచుతున్నామన్నారు. ఒక్కో పిల్లను రూ 35 లకు కొనుగోలు చేసి,45 రోజులపాటు పెంచి విక్రయిస్తున్నామన్నారు. వ్యాక్సిన్లు, దాణా ఇతర ఖర్చులు పోను దాదాపు రూ 30 వేలకుపైగా మిగులుతున్నాయన్నారు.

**మొబైల్ క్యాంటీన్ : టేకుమల్ల లక్ష్మి**




మా మహిళా సంఘం ద్వారా రూ మూడు లక్షల రుణం ఇందిరా మహిళా శక్తి కింద తీసుకునామన్నారు. వాటితో మొబైల్ క్యాంటీన్ కొనుగోలు చేశామని రద్దీ ఎక్కువ ఉన్న ప్రదేశాల్లో ఏర్పాటు చేసి మా వ్యాపారాన్ని కొనసాగిస్తున్నామన్నారు. మాకు రుణాలు అందించిన సీఎం రేవంత్ రెడ్డి, సహకరించిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝాకు కృతజ్ఞతలు తెలిపారు.

**పాల ఉత్పత్తుల కేంద్రం : వంకాయల సరిత,**



రాష్ట్ర ప్రభుత్వం, వేములవాడ ఎంఎల్ఏ ఆది శ్రీనివాస్ సహకారంతో రూ రెండు లక్షల రుణాన్ని పొందాను. డెయిరీ యూనిట్ ను రుద్రవరంలో ఏర్పాటు చేసుకున్న. పాలు, పెరుగు ఇతర పదార్థాలు అమ్మకం చేస్తున్నామన్నారు.

**మా కుటుంబానికి ఆర్థిక తోడ్పాటు : పసికంటి రాజమణి**



రాష్ట్ర ప్రభుత్వం నాకు ఇందిరా మహిళా శక్తి కింద రూ రెండు లక్షల రుణాన్ని పొందాను. సంకేపల్లిలో ఆయిల్ మిల్ ఏర్పాటు చేసుకొని,నువ్వుల నూనె,పల్లి నూనె,ఇతర నూనెలను అమ్మడం వల్ల అన్ని ఖర్చులు పోను నెలకు రూ 10 వేల ఆదాయం వస్తుందన్నారు. ఈ యూనిట్ ఏర్పాటు చేయడంతో నా కుటుంబానికి నా వంతుగా ఆర్థికంగా భరోసాగా ఉందన్నారు. నాకు చేయూత నిచ్చిన వేములవాడ ఎంఎల్ఏ ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా కు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

**ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా : శేషాద్రి, డీఆర్డీఓ**

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా ముందుకు వెళున్నామన్నారు.జిల్లాలోని ఆయా గ్రామాల్లో అర్హులైన మహిళలకు ఇందిరా మహిళా శక్తి కింద బ్యాంక్ ల నుంచి రుణాలు ఇప్పిస్తున్నామన్నారు.




**మహిళలకు మంచి అవకాశం : ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**



మహిళా మణులు ఆర్థికంగా బలపడి వారి కుటుంబం అభివృద్ధిలోకి వచ్చేందుకు సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి పథకాన్ని అమలు చేసిందన్నారు. ఈ మంచి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని చాలా మందికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలన్నారు.

**ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలి**
**కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**



ఇందిరా మహిళా శక్తి పథకాన్ని అర్హులైన మహిళలందరూ ఒక ప్రణాళికతో,మార్కెట్ డిమాండ్ ప్రకారం ఈ పథకాన్ని వినియోగించుకొని ఆర్థికంగా బలపడాలన్నారు. కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పిస్తూ స్వయం సమృద్ధి సాధించాలన్నారు.

## ఉగాది ఉత్సవాలకు మంత్రి శ్రీధర్ బాబుకు ఆహ్వానం



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కేంద్రంలోని స్వయం భూ ఆదివరాహ క్షేత్రంలో విశ్వవసునామ తెలుగు నూతన సంవత్సర ఉగాది పర్వదినాన నిర్వహించనున్న ఉగాది ఉత్సవాలు పాల్గొనాలని కోరుతూ రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు కు ఆలయ ఈవో కొసన కాంతారెడ్డి, ఆహ్వాన పత్రికను అందజేశారు.

## సమ్మక్క సారక్క గిరిజన వర్సిటి తొలి వీసీగా బోధన్ వాస్తవ్యులు వైఎల్.శ్రీనివాస్



**బోధన్, మార్చి 23 ( జనంసాక్షి ) :** రాష్ట్రంలోని సమ్మక్క సారక్క కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయ తొలి వైస్ ఛాన్సలర్ గా ప్రొఫెసర్ ఎడవల్లి లక్ష్మి శ్రీనివాస్ ను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నియమించారు. వైస్ ఛాన్సలర్ గా ఐదు సంవత్సరాలు కొనసాగుతారు. గిరిజన వర్సిటీ వీసీగా మన బోధన్ కు చెందిన వైఎల్. శ్రీనివాస్ కావడం ఎంతో గర్వకారణం. శ్రీనివాస్ తన గ్రాడ్యుయేషన్ వరకు బోధనలో చదువు కోవడం జరిగినది. ఉస్మానియా యూనివర్సిటి నుండి ఎంఎ ఇంగ్లీష్, ఎంఫిల్ పిహెచ్డి చేయడం జరిగింది. ఇంగ్లిష్ భారతీయ రచనలు, ఫిల్మ్ అండ్ మేడియా స్టడీస్, ఇంగ్లిష్ భాష బోధన తదితర అంశాలపై పరిశోధనలు చేశారు. అంతర్జాతీయ జర్నల్సెలో. ఈయన రాసిన 34 పైగా వ్యాసాలు ప్రచురితం కాగా 10 పాఠ్యపుస్తకాలను ఫ్రెంజిడ్జ్, మెక్ మిలిన్, బ్లాక్ స్వాన్ వంటి ప్రచురణ సంస్థలు ప్రచురించాయి. మొన్ననే గౌరవనీయులు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి వై ఎల్. శ్రీనివాస్ ను ఘనంగా సన్మానించడం జరిగినది. బోధన్ కు చెందిన వైఎల్ శ్రీనివాస్ తొలి సమ్మక్క సారక్క గిరిజన వర్సిటీ వైస్ చాన్సలర్ గా ఎన్నిక కావడం మన జిల్లాకు గర్వకారణం అని స్పష్టం చేశారు. ఈ మేరకు శనివారం వైఎల్ శ్రీనివాస్, సతీమణి పద్మలను బోధన్ లోని వారి స్వగృహంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఇందూరు మోడల్ పాఠశాల కరస్పాండెంట్ ట్రస్మా జిల్లా అధ్యక్షులు కొడాలి కిషోర్, ఏవో స్వాతి, అంజలి, విద్యా వికాస్ డైరెక్టర్ శ్రీనివాస్, లయన్ నరసింహ రెడ్డి, శశి భూషణ్, గంగాశంకర్, గౌసుద్దిన్, గణపతి రెడ్డి, ఆడ్లూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పంట రక్షణకు రైతు కష్టం



**తంగళ్ళపల్లి, మార్చి 23 (జనంసాక్షి) :** తంగళ్ళపల్లి మండలం లక్ష్మీపూర్ గ్రామంలో చేతికి అందొచ్చిన పంటను కాపాడుకునేందుకు ఓ యువ కౌలు రైతు చేస్తున్న అపర భగీరథ యత్నానికి పూనుకున్నాడు. గోపాలరావు పల్లె గ్రామానికి చెందిన కౌలు రైతు కోసిని రాజు(28) లక్ష్మీపూర్ గ్రామ శివారులోని ఓ వ్యక్తి వద్ద నుండి మూడు ఎకరాల పొలాన్ని కౌలుకు తీసుకొని అందులో వరి సాగు చేస్తున్నట్లు వెల్లడించాడు. వేసవికాలం పూర్తిగా రాక ముందుకే భూగర్భ జలాలు అడుగంటి పోవడంతో గత 20 రోజుల నుండి పొలంలో ఉన్న రెండు బోరు బావుల నుండి నీళ్ల తక్కువగా వస్తున్నాయని సాగునీరు ఎద్దడి నెలకొందని తెలిపాడు. చేతికిందొచ్చిన పంటను చూసినా ఆ యువ రైతు ఎలాగైనా పంటను కాపాడుకునే దృఢ నిశ్చయంతో తను చేసిన ప్రయత్నాలని విఫలమయ్యాయి. గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం బోరు బావులలో పూర్తిగా నీళ్లు ఎండిపోయాయని పేర్కొన్నారు.చివరకు చేసేదేమీ లేక ఒక వాటర్ ట్యాంకర్ ,ట్రాక్టర్ ను అద్దెకు తెచ్చుకొని ఉదయం నుండి రాత్రి వరకు రోజుకు 8 ట్యాంకర్ల నీటిని కొనుగోలు చేసి పంట పొలానికి ట్యాంకర్ ద్వారా నీరందిస్తూ 24 గంటలు పొలం వద్దనే పనిచేస్తూ పంటను కాపాడుకుంటున్నానని ఆ యువ రైతు ఆవేదన వ్యక్తం చేశాడు.

## మతిభ్రమించి మాట్లాడుతున్న పుట్ట మధు

**మంథని నియోజకవర్గానికి మంత్రి శ్రీధర్ బాబుతో మహర్దశ**



**మంథని (జనంసాక్షి) :** మంథని నియోజక వర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులను చూసి ఓర్వలేకనే పుట్ట మధు భ్రమ్హించినట్లు మాట్లాడుతున్నాడని మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రోడ్డ బాపు, డివిజన్ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు బర్ల శ్రీనివాస్ విమర్శించారు. ఆదివారం రామగిరి మండల కేంద్రంలోని ఐఎన్టీయూసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. మంథని నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే అన్ని రంగాల్లో అగ్రపథంలో నిలపాలన్న దృఢ లక్ష్యంతో,ముందుచూపు ప్రణాళికలతో నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి మంత్రి శ్రీధర్ బాబు అభివృద్ధి చర్యలు చేతల్లో చేసి చూపిస్తున్నారని శ్రీధర్ బాబు అన్నారు. ఉనికి కోసం మంథని ప్రజలకు మాయమాటలతో మంథనికి ఎలాంటి అభివృద్ధి నిధులు రావట్లేదని మంత్రి శ్రీధర్ బాబు పై దుష్ప్రచారాలు చేయడమే విధిగా పెట్టుకున్నారని, వారి మాటలు మంథనిలో పట్టించుకునే వారు ఎవరు లేరని అన్నారు. రామగిరి మండలంలోని రామగిరి ఖిల్లా అభివృద్ధి విషయంలో, నిధుల విషయంలో విమర్శించడం మధు అవివేకానికి నిదర్శనమని, పది సంవత్సరాలు అధికారంలో ఉండి రామగిరి ఖిల్లా సంబంధించి అభివృద్ధి విషయంలో ఒక్కరోజు మాట్లాడని నిధులు ఇవ్వని అప్పటి టిఆర్ఎస్ అప్పటి ఎమ్మెల్యే పుట్ట మధు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రామగిరి ఖిల్లా పర్యాటక అభివృద్ధి కి ఐదు కోట్లు కేటాయించడంతోపాటు రామగిరి ఖిల్లా అభివృద్ధికి ప్రత్యేక చొరవ తీసుకున్నారని పేర్కొన్నారు. ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు కాటం సత్యం, ఉమ్మడి కమాన్పూర్ మండలం మాజీ ఎంపీపీలు కోరుకుప్పుల నీరజా తులసి రామ్ గౌడ్, ఆరెల్లిదేవక్క కొమురయ్య గౌడ్, మాజీ జెడ్పిటిసిలు ఎల్లె శశిరేఖ రామ్మూర్తి, ఉమ్మడి ముత్తారం మండలం జడ్పిటిసి సభ్యులు మైదం భారతి వరప్రసాద్, సీనియర్ నాయకులు వనం రామచంద్రరావు, మాజీ ఎంపీటీసీ కొప్పుల గణపతి, మాజీ సర్పంచ్ లు తీగల సమ్మయ్య, ఎరుకల బాబురావు, దేవుని రజిత శ్రీనివాస్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు బండారి సదానందం, రైతు సంఘం నాయకులు ఉడుత శంకర్, మచ్చ కుర్తి శ్రీనివాసు, యూత్ కాంగ్రెస్ నాయకులు మట్ట రాజ్ కుమార్ భోగే ప్రకాష్, మోత్కూరి నవీన్, బంక్ మల్లేష్, గుగులోతుల ప్రవీణ్, రాంనగర్ చక్రి, బంకు సంపత్, బూడిద రాజేందర్, అధిక సంఖ్యలో నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## దేశ జీడీపీకి, డీలిమిటేషన్‌కు ఏం సంబంధం?

**టీచర్లు మీ భవిష్యత్ కోసం తపస్ పక్షాన ఉద్యమాలను ఉధృతం చేయండి : కేంద్ర మంత్రి బండి సంజయ్**




**కరీంనగర్ బ్యూరో, మార్చి 23 (జనంసాక్షి) :** కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మరోసారి కాంగ్రెస్, బీఆర్ఎస్, డీఎంకే, ఆప్, సీపీఎం పార్టీలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. లిక్కర్ దొంగలంతా ఒకే చోట సమావేశమై డీలిమిటేషన్ పేరుతో డ్రామాలాడుతున్నారని మండిపడ్డారు. "స్టాలిన్ ప్రభుత్వం రూ.వెయ్యి కోట్ల లిక్కర్ స్కాం చేసింది. కేరళలోనూ లిక్కర్ స్కాం బయటపడింది. ఆప్, బీఆర్ఎస్ నేతలు ఆల్రెడీ లిక్కర్ స్కాం చేసి జైలుకు పోయింది. వీళ్లంతా కలిసి డీలిమిటేషన్ పేరుతో డ్రామాలాడుతూ మోదీ ప్రభుత్వంపై విషం కక్కడమే పనిగా పెట్టుకున్నారు"అని దుయ్యబట్టారు. వాళ్లంతా దేశ జీడీపీకి, పార్లమెంట్ లో ప్రాతినిధ్యానికి లింకు పెట్టడంపై మండిపడ్డారు. "నిన్న చెన్నైయ్ లో స్టాలిన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో లిక్కర్ దొంగల ముఠా ఒకే చోట సమావేశమై విచిత్రమైన తీర్మానం చేశారు. దేశ జీడీపీలో దక్షిణాది వాటా 36 శాతం ఉన్నందున పార్లమెంట్ లో కూడా దక్షిణాదికి 36 శాతందాకా వాటా ఇవ్వాలని అడుగుతున్నరు. ఇదేం విచిత్రం? దేశ జీడీపీకి పార్లమెంట్ లో ప్రాతినిధ్యానికి సంబంధమేంది? అట్లనుకుంటే తెలంగాణ జీడీపీ లో వెనుకబడ్డ ఆసిఫాబాద్, ఆదిలాబాద్, ములుగు వంటి జిల్లాల ప్రాతినిధ్యం చాలా తక్కువ, అంత మాత్రాన అసెంబ్లీలో వాటికి ప్రాతినిధ్యం ఉండకూడదా? ఇదెక్కడికి దిక్కుమాలిన ప్రతిపాదన? దక్షిణాది పేరుతో రాజకీయాలు చేస్తూ డీలిమిటేషన్ ను అడ్డుకునే కుట్రలు చేయడమేంది?" అని ఫైర్ అయ్యారు. ఆదివారం రోజు మధ్యాహ్నం కరీంనగర్ లోని శుభం గార్డెన్ లో తపస్ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్సీలు మల్క కొమరయ్య , అంజిరెడ్డి లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బండి సంజయ్ హాజరై ప్రసంగించారు. టీచర్ల దమ్మేందో, తపస్ అనే ఉపాధ్యాయ సంఘం తలుచుకుంటే ఏమైతదో మొన్నటి ఎమ్మెల్సీ ఎన్నికల్లో చూపించారు. రాష్ట్రంలోని ఉపాధ్యాయులారా.. మీరంతా ఏ సంఘంవైపు చూడకండి. జాతీయవాద భావజాలం, టీచర్ల కోసం కొట్లాడే ఏకైక సంఘం తపస్, ఆ సంఘంలోనే చేరాలని కోరుతున్నా, మీకోసం కొట్లాడేది, దెబ్బలు తినేది, జైలుకు కూడా పోయేందుకు వెనుకాడని నాయకులు తపస్ మాత్రమే అని అందుకే తపస్ బలపర్చిన అభ్యర్థి మల్క కొమరయ్యకు టిక్కెట్ ఇప్పించి సునాయాసంగా గెలిపించింది. తపస్ ను రాష్ట్రంలో నెంబర్ వన్ సంఘంగా మార్చి తీరుతాం అన్నారు. చెన్నైయ్ లో స్టాలిన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో దొంగల ముఠా విచిత్రమైన తీర్మానం చేశారు. వాళ్లంతా లిక్కర్ స్కాం దొంగలే, స్టాలిన్ ప్రభుత్వం రూ.వెయ్యి కోట్ల లిక్కర్ స్కాం చేసింది. కేరళలోనూ లిక్కర్ స్కాం బయటపడింది. దేశ జీడీపీలో దక్షిణాది వాటా 36 శాతం ఉన్నందున పార్లమెంట్ లో కూడా దక్షిణాదికి 36 శాతందాకా వాటా ఇవ్వాలని అడుగుతున్నరు. ఇదేం విచిత్రం. దేశ జీడీపీకి పార్లమెంట్ లో ప్రాతినిధ్యానికి సంబంధమేంది? అట్లనుకుంటే తెలంగాణ జీడీపీ వెనుకబడ్డ ఆసిఫాబాద్, ఆదిలాబాద్, ములుగు వంటి జిల్లాల జీడీపీ ప్రాతినిధ్యం చాలా తక్కువ. అంత మాత్రాన అసెంబ్లీలో వాటికి ప్రాతినిధ్యం ఉండకూడదా? ఇదెక్కడికి దిక్కుమాలిన ప్రతిపాదన? దక్షిణాది పేరుతో రాజకీయాలు చేస్తూ డీలిమిటేషన్ ను అడ్డుకునే కుట్రలు చేయడమేందన్నారు. రాష్ట్రంలో ఇన్ని సమస్యలుంటే ఇవేమీ పట్టని కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు చెట్టాపట్టాలేసుకుని చెన్నై పోయి డీలిమిటేషన్ పేరుతో రాజకీయాలు చేస్తారా? మోదీ ప్రభుత్వంపై విషం కక్కడం తప్ప ప్రజలకు ఈరెండు పార్టీలు చేస్తున్నదేమిటి? ప్రజలు అన్నీ గమనిస్తున్నారు. కర్రుకాల్చి వాత పెట్టేందుకు సిద్ధంగా ఉన్నారు.

## మంథనిలో ఆవిష్కృతమైన అద్భుతం

**5 వేల మంది భక్తులతో భగవద్గీత విజయోత్సవ సభ**
**ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**



**మంథని (జనంసాక్షి) :** భగవద్గీత విజయోత్సవ శోభాయాత్ర ఆదివారం ఉదయం 8:30 గంటలకు మంథనిలోని శ్రీ లక్ష్మీనారాయణ స్వామి దేవాలయం నుంచి అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. మంథని పుర వీధుల గుండా శోభాయాత్ర హరే రామ హరే కృష్ణ నామ స్మరణతో మారుమోగింది. తెలంగాణ రాష్ట్రంలోని 70 ప్రాంతాల నుంచి భక్తులు వచ్చి శోభాయాత్రలు పాల్గొన్నారు 10 గంటలకు శ్రీ నృసింహ శివ కిరణ్ గార్డెన్ కు చేరుకున్నది. తెలంగాణ రాష్ట్ర సనాతన ధర్మ ప్రచార సమితి, శ్రీసీతారామ సేవాసదన్ ల సంయుక్త ఆధ్వర్యంలో మంథనిలోని శివకిరణ్ గార్డెన్స్ లో భారీ ఎత్తున సామూహిక పారాయణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమ ఉత్సవ నిర్వహక కమిటీ అధ్యక్షుడు వొడ్నాల శ్రీనివాస్, తెలంగాణ సనాతన ధర్మ ప్రచార సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మంథెన శ్రీనివాస్ సనాతన ధర్మ ప్రచార సమితి రాష్ట్ర కార్యదర్శి మేడగోని రాజమౌళి గౌడ్ కలిసి వొడ్నాల శ్రీనివాస్ బృందం భగవద్గీత విజయోత్సవ సభ నిర్వహణ ఆద్యాంతం ఎలాంటి ఆటంకం లేకుండా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ఐటీ పరిశ్రమలకు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ... ప్రపంచంలో ఇప్పటి వరకు ఎక్కడ జరగని విధంగా వేదగడ్డగా నిలిచిన మంత్రపురిలో 665 రోజులపాటు నిరంతరాయంగా 665 ఇండ్లలో గీతా పారాయణాన్ని నిర్వహించడం శుభ పరిణామం అన్నారు. గీతా పారాయణంలో పాల్గొన్న భక్తులందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. గీతా పారాయణంలో పాల్గొన్న వారికి మెమెంటోలు అందజేశారు. స్వాములకు, మాతలకు శాలువాలతో సత్కరించారు. సనాతన సమాజంలో భగవద్గీతను పూజిద్దామని అన్నారు. ఇంటర్నేషనల్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో స్థానం కల్పించిన వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. అందరి అనుమానాలకు భగవంతుడు శ్రీకృష్ణుడు భగవద్గీతలో సమాధానం ఇచ్చాడని అన్నారు. మంథని నెలలో ఇక్కడి గాలిలో ఆధ్యాత్మికత ఉందని అన్నారు. ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ వారు కార్యక్రమానికి కార్యక్రమాన్ని ఆసాంతం తిలకించి తమ రికార్డ్స్ లో నమోదు చేసుకున్నారు. ప్రవచకులుగా ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి, విశిష్ట అతిథిగా సిఎల్ విజయరాజంతో పాటు పలువురు వక్తలు హాజరయ్యారు. భక్తులనుదేశించి ఉద్దేశించి ఎనిమిది మంది స్వామీజీలు భగవద్గీత గొప్పతనం గురించి వివరించారు శివ కిరణ్ గార్డెన్స్ లో భారీ సామూహిక గీత పారాయణ కార్యక్రమంలో భక్తులు పరవశించిపోయారు. కార్యక్రమానికి విచ్చేసిన భక్తులకు ఏ లోటు లేకుండా మధ్యాహ్నం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తాము ఊహించిన దానికంటే అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి నిర్వాహకులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొత్త శ్రీనివాస్ గుప్తా, వేదగోని రాజమౌళి గౌడ్ పుప్పాల విక్రమ సింహారావు. కొండమేన అశోక్ కుమార్, బండారి సురేష్, ప్రాయాకర్ రావు కృష్ణమూర్తి, మాడిశెట్టి సత్యనారాయణ, మంథని శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

## జిల్లా కేంద్రంలో పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సాధించాలి

**మురికి కాలువలు,చెత్తా చెదారం నిత్యం తొలగించాలి : కలెక్టర్ సందీప్ కుమార్ ఝా.**



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మార్చి 23 (జనంసాక్షి) :** జిల్లా కేంద్రమైన సిరిసిల్లలో పరిశుభ్రతపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. ఆదివారం సిరిసిల్లలోని సంజీవయ్యనగర్ కమాన్ వద్ద డ్రైనేజీని కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య తో కలిసి పరిశీలించారు. ఇక్కడ నీరు నిలవకుండా వారం రోజుల్లోగా చర్యలు తీసుకుని సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. పనులు చేపట్టేందుకు ముందు అన్ని సామాగ్రి, మురుగు నీరు వెళ్లేలా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని సూచించారు. పద్మనగర్ లోని ఈటీపీ ప్లాంట్ ను పరిశీలించారు. అక్కడి నుంచి నేరుగా కొత్త చెరువు వద్దకు వెళ్లి, పరిసరాలు పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. చెరువు వద్ద చెత్తా చెదారం, గడ్డి వ్యర్థాలు తొలగించాలని నాలాలోని పూడిక తొలగించాలని, మురుగు నీరు నిలిచిన ప్రదేశాల్లో ఆయిల్ బాల్స్, పారిశుధ్య పనులు చేపట్టాలని ఆదేశించారు. రోడ్ల వెంబడి ఉన్న చెత్త ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలన్నారు. సిరిసిల్ల పందులు కనిపించకుండా చర్యలు తీసుకోవాలని పందుల పెంపకం కోసం ఇది వరకే 5 ఎకరాల స్థలం ఇచ్చామని, బయట ఎందుకు పందులు కనిపిస్తున్నాయని మున్సిపల్ అధికారులపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం కలెక్టర్ శ్రీనగర్ కాలనీలో పర్యటించగా డ్రైనేజీ సమస్యను స్థానికులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. శ్రీ నగర్ కాలనీ నిర్మించనున్న రోడ్డు మధ్యలో డివైడర్ ఏర్పాటు చేసి, ఇరువైపులా మొక్కలు పెట్టించాలని ఆదేశించారు. డివైడర్ మధ్యలో పూల ఇతర మొక్కలు నాటించాలని పేర్కొన్నారు. సిరిసిల్ల పట్టణంలో ఎక్కడా చెత్తా చెదారం, మురుగు నీరు నిలువ ఉండకుండా చర్యలు తీసుకోవాలని, ఖాళీ స్థలాలు గుర్తించి, వాటికి పన్ను వేయాలని మున్సిపల్ కమిషనర్, అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఆయన వెంట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ,సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి,అధికారులు పాల్గొన్నారు.

# సీఎస్కేకు ఆడుతూనే ఉంటా..

### నాకు రిటైర్మెంట్ లేదు.. వీల్‌చైర్‌లో ఉన్నా లాకెళ్తారు : ధోనీ




భారత మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనీ ఐపీఎల్ నుంచి రిటైర్మెంట్ అవుతాడనే వార్తలు మళ్లీ మొదల య్యాయి. గత సీజన్‌లోనూ ఇదే తరహా మాటలు విని అలసిపోయిన అభిమానుల్లో జోష్ నింపుతూ ధోనీ ఇప్పుడు 18వ సీజన్‌కు సిద్ధమైపోయాడు. ఈ ఎడిషన్ ముగిసిన తర్వాత ఆటకు గుడ్‌బై చెబుతాడని మళ్లీ గుసగుసలు మొదలయ్యాయి. ఈ క్రమంలో సీఎస్కే కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ కూడా అలాంటిదేమీ ఉండదని వ్యాఖ్యానించాడు. తాజాగా ముంబయి ఇండియన్స్ మ్యాచ్ నేపథ్యం లో ధోనీనే స్వయంగా రిటైర్మెంట్‌పై వస్తున్న వార్తలను కొట్టిపడేశాడు. తాను వీల్‌చైర్‌లో ఉన్నా సరే ఫ్రాంచైజీ లాక్కెళ్లిపోతుందని.. ఎన్నాళ్లు ఆడాలనుకుంటే అంతకాలం ఆడతానని స్పష్టం చేశాడు.

"చెన్నై సూపర్ కింగ్స్ ఇది నా ఫ్రాంచైజీ, సీఎస్కే తరపున మరింతకాలం ఆడాలని అనుకుంటున్నా. ఒకవేళ నేను వీల్‌చైర్‌లో ఉన్నాసరే నన్ను లాక్కెళ్లిపోతారు" అని ధోనీ ఓ కార్యక్రమంలో వ్యాఖ్యానించాడు. 2023 ఐపీఎల్ సందర్భంగా మోకాలి గాయంతో అతడు బాధపడ్డాడు. ఆ సీజన్ ముగిశాక.. శస్త్రచికిత్స చేయించుకున్నాడు. గతేడాది ఇంపాక్ట్ ప్లేయర్గా బరిలోకి దిగి సిక్సర్లతో విజృంభించాడు. ఎనిమిదో స్థానంలో బ్యాటింగ్ చేశాడు. ఈసారి పూర్తి స్థాయి ఫిట్ నెస్ సాధించినట్లే కనిపిస్తున్నాడు. మైదానంలో మ్యాచ్ మొత్తం ఉండే అవకాశం ఉందనేది క్రికెట్ అభిమానుల అంచనా. బ్యాటింగ్ ఆర్డర్ లోనూ కాస్త ముందుకు వస్తాడని విశ్లేషించారు.

**ధోనీతో మాట్లాడటం చాలా సులువు: కరన్**

ధోనీతో వ్యక్తిగతంగా చాటింగ్ చేయడం పై ఆల్ రౌండర్ సామ్ కరన్ స్పందించాడు. "జట్టులో చాలా మంది లోకల్ ప్లేయర్లు ఉన్నారు. వారంతా ధోనీ చుట్టూ కుర్చొని ముచ్చటించడం భలేగా ఉంది. ఎవరైనా సరే అతడితో చాలా తేలిగ్గా మాట్లాడొచ్చు. అతడు ఎప్పుడూ కంగారు పడడు. నిశ్శబ్దంగా ఉంటూ భావోద్వేగాలను బయట పెట్టుకుండా ముందుకు సాగిపోతాడు. ధోనీ, రవీంద్ర జడేజాతో కలిసి గత రాత్రి 11.30 గంటల వరకు ప్రాక్టీస్ చేశా. మనం ఏ ప్రపంచంలో ఉన్నామని అనుకున్నా. లైట్లు వెలుగుతూనే ఉన్నాయి. బంతులను కొడుతూనే ఉండిపోయాం" అని కరన్ వెల్లడించాడు.

# అతడి కోసం త్యాగం చేస్తా

- నా బ్యాటింగ్ ఆర్డర్ మారతా: సూర్యకుమార్ యాదవ్

ఐపీఎల్ 2025 సీజన్‌లో ముంబయి ఇండియన్స్ మొదటి మ్యాచ్ ఆడేందుకు సిద్ధమవుతోంది. చెన్నై సూపర్ కింగ్స్ చెపాక్ వేదికగా తలపడనుంది. ఈ మ్యాచ్‌కు సూర్యకుమార్ యాదవ్ సారథిగా వ్యవహరించనున్నాడు. ఇంగ్లాండ్‌తో టీ20 సిరీస్‌లో సూర్య బ్యాటర్‌గా ఇబ్బంది పడ్డాడు. పరుగులు చేయలేకపోయాడు. ఈ అంశంపై విలేకర్ల నుంచి వచ్చిన ప్రశ్నకు సమాధా నం ఇచ్చాడు. తన ఫామ్‌పై ఎలాంటి ఆందోళన లేదని స్పష్టం చేశాడు. తిలక్ వర్మ కోసం తన బ్యాటింగ్ ఆర్డర్‌లో మార్పులు చేసుకోవడా నికి ఎప్పుడూ సిద్ధంగా ఉంటానని వెల్లడించాడు.

"ఐపీఎల్ బాగుంటుంది. నా ఫామ్ బాగుంది. టాప్ ఆర్డర్ పరుగులు చేయడం ఎప్పుడూ కీలకమే. ఇంపాక్ట్ చూపిస్తేనే తర్వాత వచ్చే బ్యాటర్లకు తేలికవుతుంది. ఈ విషయంలో తిలక్ వర్మ అద్భుతంగా వర్క్‌అవుట్ చేశాడు. అందుకోసం తీవ్రంగా కష్టపడుతున్నాడు. ఒకవేళ అతడు మూడో స్థానంలో బ్యాటింగ్ చేస్తే.. నేను నాలుగో ప్లేస్ బాధ్యత తీసుకొనేందుకు సిద్ధం. నా వరకైతే బ్యాటింగ్ ఆర్డర్ సమస్యే కాదు. నేనెప్పుడూ ఒకేలా ఆడేందుకు ప్రయత్నిస్తా. ఏ అవకాశం వచ్చినా అందిపుచ్చుకోవాలనేది నా ఆలోచన. జట్టులోని ప్రతి ఒక్కరూ ఏ స్థానంలోనైనా ఇమిడిపోతారు. నేను మూడులో ఆడితే.. తిలక్ ఐదులో ఆడిన సందర్భాలు ఉన్నాయి. నేను ప్రాసెస్ ను ఫాలో అవుతా. పరుగులు వాటంతటవే వస్తాయని నమ్ముతా" అని సూర్య వెల్లడించాడు.

**చెన్నైతో ఆడటంపై..**

చెన్నై సూపర్ కింగ్స్ తో ఆడటంపైనా.. ధోనీని ఎలా కంట్రోల్ చేస్తారనే అంశంపై సూర్యకుమార్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. తొలుత విలేకర్లు అడిగిన ప్రశ్న అతడికి అర్థం కాలేదు. "ఎవరిని కంట్రోల్ చేయాలి? అంపైర్లనా?" అని అడిగాడు. 'కాదు. ధోనీని ఎలా అడ్డుకుంటారు?' అని మళ్లీ వివరించగా.. సూర్య స్పందిస్తూ.. "ఇన్నేళ్లలో ఎవరైనా ధోనీని కంట్రోల్ చేయడం చూశామా?" అని వ్యాఖ్యాని ంచాడు. ఆ తర్వాత మాట్లాడుతూ.. "చెన్నై జట్టుతో ఆడటం ఎప్పుడూ సవాలే. ధోనీ ఆటను చూసేందుకు మేం కూడా ఆసక్తిగా ఉన్నాం. డ్రెస్సింగ్ రూమ్ ఆవల అతడితో మాట్లాడటం ఎప్పుడూ ప్రత్యేకమే. ఎన్నో విషయాలను అతడి నుంచి నేర్చుకోవచ్చు. ఎప్పుడు అవకాశం వచ్చినా సంభాషిస్తాం. దోనీ ఆట కూడా ఛాలెంజింగ్ గానే ఉంటుంది" అని సూర్య తెలిపాడు.




## రోహిత్‌ను టార్గెట్ చేసి..

ఇంటర్నేషనల్ క్రికెట్‌లో దుమ్మురేపుతున్న రోహిత్‌శర్మ.. ఐపీఎల్ తాజా ఎడిషన్‌లోనూ చెలరేగుతాడని అభిమానులు అనుకున్నారు. గత కొన్ని సీజన్లుగా క్యాష్ రిచ్ లీగ్‌లో హిట్ మ్యాన్ బ్యాట్ అంతగా మోగట్లేదు. టీమిండియా తరఫున అదరగొడుతుండటంతో అదే ఫామ్‌ను ముంబై ఇండియన్స్ తరఫునా కంటిన్యూ చేస్తాడని ఆశించారు. కానీ తొలి మ్యాచ్‌లోనే అతడు ఫ్లాప్ అయ్యాడు. రోహిత్‌ను లెఫ్టార్మ్ పేసర్ ఖలీల్ అహ్మద్ ఔట్ చేశాడు. అది కూడా తొలి ఓవర్‌లోనే. పేసర్లు, స్పిన్నర్లు అనే తేడాల్లేకుండా ఎదురొచ్చిన ప్రతి బౌలర్‌ను బాదిపారేస్తుంటాడు హిట్‌మ్యాన్. అయితే లెఫ్టార్మ్ పేసర్లను ఎదుర్కోవడంలో అతడు కొంత తడబడుతుంటాడు. ఈ తరహా బౌలర్ల బంతులు యాంగిల్ వల్ల అతడ్ని ఇబ్బందికి గురిచేసిన సందర్భాలు చాలానే ఉన్నాయి. అందునా ఫ్లిక్ షాట్ ఆడి ఔటైన ఎగ్జాంపుల్స్ కూడా ఉన్నాయి. మిచెల్ స్టార్క్, షాహిన్ అఫ్రిదీ, ట్రెంట్ బౌల్ట్ లాంటి లెఫ్టార్మ్ పేసర్లు ఈ తరహా బంతులతో అతడ్ని వెనక్కి పంపిన దాఖలాలు చాలానే ఉన్నాయి. అందుకే ఇవాళ రోహిత్‌పై అదే తరహా అస్త్రాన్ని ప్రయోగించింది సీఎస్‌కే. దీంతో యాంగిల్ అయి ప్యాడ్స్ మీదకు వచ్చిన బంతిని ఫ్లిక్ చేయబోయి మిడ్ వికెట్‌లో ఉన్న దూబేకు క్యాచ్ ఇచ్చి నిష్క్రమించాడు రోహిత్.

## ఎస్ఆర్‌హెచ్ దెబ్బకు.. వాళ్లపై వాళ్లే మీమ్

ఐపీఎల్ 2025 సీజన్ తొలి మ్యాచ్‌లో రాజస్తాన్ రాయల్స్ టీమ్‌కు ఊహించని ఆరంభం ఎదురైంది. టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకుంటే హైదరాబాద్ బ్యాటర్లు శివ తాండవం చేశారు. రాజస్తాన్ బౌలర్లను బెంబేలెత్తిస్తూ పరుగుల వరద పారించారు. కోట్లు పోసి కొన్న బౌలర్లు ఏం చేయలేక నిస్సహాయంగా ఉండిపోయారు. ముఖ్యంగా రూ.13 కోట్లు పెట్టి కొన్న జొఫ్రా ఆర్చర్ తీవ్రంగా నిరాశపరిచాడు. 4 ఓవర్లు బౌలింగ్ చేసి ఒక్క వికెట్ కూడా తీయకుండా 76 పరుగులు ఇచ్చాడు. రాజస్తాన్ బౌలర్లందరూ ఓవర్‌కు 10 పరుగులకు పైనే సమర్పించుకున్నారు. దీంతో హైదరాబాద్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 286 పరుగులు చేసింది. ఈ నేపథ్యంలో రాజస్తాన్ రాయల్స్ జట్టు సోషల్ మీడియాలో తమపై తామే మీమ్స్ వేసుకుంది. ఉల్లిపాయలతో లోడ్ చేసి ఉన్న ట్రక్ ఎక్కి ఓ గోనెలో దాక్కున్నట్టు ఓ మీమ్‌ను పోస్ట్ చేసింది.

# సన్ రైజింగ్

## పోరాడి ఓడిన రాజస్తాన్..

### తొలి మ్యాచ్‌లో హైదరాబాద్‌దే విజయం

హైదరాబాద్‌లో క్రికెట్ ప్రేమికులకు అసలు సిసలైన క్రికెట్ మజా అందింది. ఇరు జట్ల బ్యాటర్లు బౌండరీల వర్షం కురిపించి అభిమానులను అలరించారు. హైదరాబాద్ నిర్దేశించిన భారీ లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో రాజస్తాన్ బ్యాటర్లు కూడా ధీటుగానే స్పందించారు. అయితే వారి పోరాటం సరిపోలేదు. దీంతో హైదరాబాద్ చేతిలో రాజస్తాన్ జట్టు 45 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 242 పరుగులు మాత్రమే చేయగలిగింది.

టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న రాజస్తాన్ జట్టుకు హైదరాబాద్ బ్యాటర్లు చుక్కలు చూపించారు. ముఖ్యంగా ఇషాన్ కిషన్ (47 బంతుల్లో 4 సిక్స్‌లు, 9 ఫోర్లతో 100) మెరుపు శతకంతో తన సత్తా చాటాడు. ఐపీఎల్‌లో తొలి సెంచరీ చేశాడు. ట్రావిస్ హెడ్ (31 బంతుల్లో 3 సిక్స్‌లు, 9 ఫోర్లతో 67) అద్భుత ఆరంభాన్ని అందించాడు. అందరూ సమష్టిగా రాణించడంతో సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి 279 పరుగులు చేసింది. రాజస్తాన్ బౌలర్లు అందరూ ధారాళంగా పరుగులు సమర్పించుకున్నారు. అందరూ ఓవర్‌కు దాదాపు 10 పరుగులు ఇచ్చారు. తీక్షణ రెండు వికెట్లు దక్కించుకున్నాడు. దేశ్‌పాండే మూడు వికెట్లు తీశాడు. సందీప్ ఒక వికెట్ దక్కించుకున్నాడు.

287 పరుగుల విజయ లక్ష్యంతో బరిలోకి దిగిన రాజస్తాన్‌కు మంచి ఆరంభం దక్కలేదు. 50 పరుగులకే మూడు వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఆ దశలో ధ్రువ్ జురెల్ (35 బంతుల్లో 6 సిక్స్‌లు, 5 ఫోర్లతో 70), సంజూ శాంసన్ (37 బంతుల్లో 4 సిక్స్‌లు, 7 ఫోర్లతో 66) విజయంపై ఆశలు రేకెత్తించారు. వారు అవుటైన తర్వాత విజయంపై ఆశలు సన్నగిల్లాయి. అయితే చివర్లో హెట్ మేయర్ (23 బంతుల్లో 42), శుభమ్ దూబే (11 బంతుల్లో 34) పోరాడారు. కానీ అప్పటికే సాధించాల్సిన రన్‌రేట్ పెరిగిపోవడంతో రాజస్తాన్ టీమ్‌కు ఓటమి తప్పలేదు. హైదరాబాద్ బౌలర్లలో హర్షల్ పటేల్, సిమర్జీత్ సింగ్ రెండేసి వికెట్లు పడగొట్టారు. షమీ, ఆడమ్ జంపా ఒక్కో వికెట్ తీశారు.



## 45 బంతుల్లోనే ఇషాన్ కిషన్ సెంచరీ

క్రమశిక్షణా చర్యల కింద భారత క్రికెట్ బోర్డు సెంట్రల్ కాంట్రాక్ట్ కోల్పోయాడతను. టీమిండియాలోనూ చోటు కోల్పోయి ఏకాకిగా మిగిలాడు. ఫామ్ పోయింది, మెంటల్ హెల్త్ కూడా దెబ్బతింది. దీంతో ఇక అతడి కెరీర్ ముగిసిందని అంతా అనుకున్నారు. కానీ గోడకు కొట్టిన బంతిలా రివ్వున ఎగిరిన ఆ పించ్ హిట్టర్.. సూపర్ సెంచరీ (47 బంతుల్లో 106 నాటౌట్)తో ఘనంగా కమ్‌బ్యాక్ ఇచ్చాడు. అతడే సన్‌రైజర్స్ జట్టు నయా ఓపెనర్, టీమిండియా బ్యాటర్ ఇషాన్ కిషన్. ఐపీఎల్-2025లో ఆడిన తొలి మ్యాచ్‌లోనూ థ్రిల్లింగ్ నాక్‌తో అందర్నీ మెస్మరైజ్ చేశాడు. అయితే ఆ ఒక్కడు చెప్పిన మాటల వల్లే ఇది సాధ్యమైందని అంటున్నాడు. మరి.. ఇషాన్‌కు హెల్ప్ చేసిన అతడు ఎవరనేది ఇప్పుడు చూద్దాం..

**లైసెన్స్ ఇచ్చేశాడు**

సన్‌రైజర్స్ సారథి ప్యాట్ కమిన్స్ ఇచ్చిన ప్రోత్సాహం వల్లే తాను సెంచరీ బాదానని అన్నాడు ఇషాన్. రెచ్చిపోయి ఆడు.. నేను చూసుకుంటానంటూ అతడు ఇచ్చిన ధైర్యం వల్లే మెరుపు శతకం కొట్టానన్నాడు. ఇన్నింగ్స్ పూర్తయ్యాక అతడు మాట్లాడుతూ.. కమిన్స్‌కు హ్యాట్సాఫ్ చెప్పాడు. అతడు తనకు ఫుల్ ఫ్రీడమ్ ఇచ్చానని పేర్కొన్నాడు ఇషాన్. తనకే కాదు.. మొత్తం జట్టు ఆటగాళ్లకు వాళ్లకు నచ్చినట్లు ఆడేలా స్వేచ్ఛను ఇచ్చాడని తెలిపాడు. తాను సెంచరీ బాదినా.. డకౌట్ అయినా ఫరక్ పడదంటూ తమలో ధైర్యం నూరిపోశాడని ఇషాన్ వివరించాడు. కాగా, ఇషాన్ సెంచరీ కారణంగా ఈ మ్యాచ్‌లో 286 పరుగుల భారీ టార్గెట్ సెట్ చేసింది ఎస్‌ఆర్‌హెచ్. ఆ తర్వాత ఛేజింగ్‌కు దిగిన రాజస్థాన్.. ప్రస్తుతం 18.4 ఓవర్లలో 5 వికెట్లకు 231 పరుగులు చేసింది.

# కట్టుదిట్టంగా బౌలింగ్

### 155 పరుగులు చేసిన చెన్నై



హైదరాబాద్‌లో బ్యాటర్లు అధిపత్యం ప్రదర్శించి పరుగల వరద పారిస్తే.. చెన్నైలో మాత్రం బౌలర్లు తమ సత్తా చూపించారు. అరవీర భయంకర బ్యాటింగ్ లైనప్ కలిగిన ముంబై ఇండియన్స్‌ను స్వల్ప స్కోరుకే పరిమితం చేశారు. టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న సీఎస్కే కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ నమ్మకాన్ని నిలబెడుతూ బౌలర్లు చెలరేగారు. అద్భుతమైన బౌలింగ్‌తో ముంబై వెన్ను విరిచారు. ముఖ్యంగా నూర్ అహ్మద్ నాలుగు వికెట్లతో రాణించాడు.

ముంబై ఓపెనర్ రోహిత్ శర్మ పరుగులేమీ చేయకుండా తొలి ఓవర్లోనే అవుటయ్యాడు. 36 పరుగులకే మూడు వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడిన ముంబై టీమ్‌ను కెప్టెన్ సూర్య కుమార్ యాదవ్ (29), తిలక్ వర్మ (31) ఆదుకున్నారు. మిగతా బ్యాటర్లు ఎవరూ పెద్దగా రాణించలేదు. రికెల్టన్ (13), విల్ జాక్స్ (11), రాబిన్ మింజ్ (3), నమన్ ధిర్ (17) పెద్దగా రాణించలేకపోయారు. చివర్లో దీపక్ ఛాహర్ (15 బంతుల్లో 28) బౌండరీలతో విలువైన పరుగులు చేశాడు. దీంతో ముంబై నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 155 పరుగులు మాత్రమే చేయగలిగింది.

## సూర్యుడు ఉన్నంతకాలం కమ్యూనిస్టు పార్టీ సజీవం: కూనంనేని సాంబశివరావు

**వనపర్తి బ్యూరో మార్చి 23 జనంసాక్షి :** సూర్యుడు ఉన్నంతకాలం కమ్యూనిస్టు పార్టీ సజీవంగా ఉంటుందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఉద్ఘాటించారు. ఆదివారం దాచా లక్ష్మయ్య ఫంక్షన్ హాల్ లో జరిగిన సిపిఐ శతజయంతి సభలో ముఖ్య అతిథిగా మాట్లాడారు. కొందరు కమ్యూనిస్టు పార్టీల పని అయిపో యిందని అంటున్నారని, ప్రజా సమస్యలు ఉన్నంత కాలం కమ్యూనిస్టు పార్టీకి అంతం లేదన్నారు. అధికారం కోసంరోజుకోపార్టీ మారే వారే ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని,కమ్యూనిస్టు పార్టీలను విమర్శించే నైతిక హక్కు లేదన్నారు. దేశంలో, రాష్ట్రంలో అధికారం లేకపోయినా సిపిఐ వందేళ్లుగా సజీవంగా ఉందన్న విషయం వారు తెలుసుకోవా లన్నారు. దేశంలో జనతా పార్టీ, లోక్ దళ్, స్వతంత్ర పార్టీ అధికారంలో కొంతకాలం ఉన్నాయని, అధికారం పోగానే కనుమరుగయ్యాయని విమర్శించారు. చీమలు పెట్టిన పుట్టలో పాములు దూరినట్లుహిందూ మతాన్ని అడ్డం పెట్టుకొని బిజెపి రాజకీయం చేయటం నీచమన్నారు.రాముడు హిందూమతం 500 ఏళ్ల కింద పుట్టిందని, బిజెపి వందేళ్ళ క్రితం పుట్టిందని, బిజెపి లేకముందు ప్రజలు రామున్ని దేవున్నిగా కొలిచారని, హిందూ మతాన్ని ఆచరించారని గుర్తు చేశారు. ప్రజలు గమనించాలన్నారు. కష్టజీవు ల కోసం కమ్యూనిస్టు పార్టీ పోరాడుతోందని, సంపన్న వర్గాల వారు ఉండే బిజెపి, కాంగ్రెస్ పార్టీ నేతలకు కమ్యూనిస్టు పార్టీలు అంటే కంటగింపు అన్నారు.




# ప్రియుడి మోజులో పడి భర్తపై హత్యాయత్నం

- కారుతో వెంబడించి బైకులు ఢీ కొట్టిన ప్రియుడు
- ప్రమాదం నుంచి బయటపడిన బాధితుడు రవి
- నిందితులను చాకచక్యంగా పట్టుకున్న పోలీసులు
- ముగ్గురు నిందితుల అరెస్ట్ చేసినా పోలీసులు




**మునిపల్లి, మార్చి 23 (జనం సాక్షి) :** ప్రియుడి మోజులో పడి భర్తపై హత్యాయత్నం చేసిన ఘటన మునిపల్లి మండలంలో చోటు చేసుకుంది. ఎస్సై రాజేష్ నాయక్ కథనం ప్రకారం మునిపల్లి మండలంలోని పెద్ద గోపులారం గ్రామానికి చెందిన కొంషేడ్పల్లి రవికి నాలుగు సంవత్సరాల క్రితం ప్రభుత్వ ఉద్యోగం (పంచాయతీ కార్యదర్శి) చేస్తున్న ఓ మహిళతో వివాహం అయింది. సదరు యువతి ప్రియుడి మోజులో పడి కట్టుకున్న భర్తనే హతమార్చాలని కుట్ర పన్నిన కేసును పోలీసులు కేవలం 24 గంటల్లోనే చేదించారు. హత్యకు కుట్ర చేసిన భార్య, ప్రియుడు, అందుకు సహకరించిన మరోవ్యక్తిని మునుపల్లి పోలీసులు అరెస్టు చేసి సంగారెడ్డి జైలుకు తరలించారు. 2021లో పెద్ద గోపుళారం గ్రామానికి చెందిన కొంషేడ్పల్లి .రవి - హరితలకు వివాహం అయింది. ఈ దంపతులకు మూడు సంవత్సరాల పాప ఉంది. ఝరాసంగం మండలం, దేవరంపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శిగా కే. రవి పని చేస్తున్నారు. అయితే గత కొంతకాలంగా రవి భార్య హరిత (24) సంగారెడ్డికి చెందిన సాయి ప్రదీప్ (32)తో ప్రేమ మోజులో పడి నేరుగా భర్త (రవి)నే హతమార్చేందుకు సాయితో కలిసి కుట్ర పన్నింది. అందుకు సహకరించిన ప్రియుడి మిత్రుడు సాయికిరణ్ (34)లు కలిసి ప్లాన్ చేశారు. ఈ నెల 22న శనివారం సాయంత్రం హరిత భర్త రవి (పంచాయతీ కార్యదర్శి) ద్విచక్ర వాహనంపై తిరుగు ప్రయాణం చేస్తుండగా పెద్ద గోపులారం గ్రామ శివారులో వెనుక నుండి ఓ నలుపు రంగు తార్ కారు ఢీ కొంది. రవి అదృష్టవశాత్తు ప్రమాదం నుంచి బయటపడ్డాడు. ఈ మేరకు ఫిర్యాదు చేయడంతో.. స్థానిక ఎస్సై రాజేష్ నాయక్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. దర్యాప్తు విచారణలో భాగంగా.. ఆదివారం నల్లరంగు తార్ కారు ఢీకొన్న ప్రమాదంలో విచారణ చేపట్టారు. కంకల్ టోల్ ప్లాజా వద్ద ఫాస్ట్ ట్రాక్ వివరాల సేకరణతో నేరస్తులను గుర్తించారు. అదుపులో తీసుకొని విచారణ చేపట్టడంతో నేరాన్ని ఒప్పుకున్నారు. ఈ మేరకు హత్య చేసేందుకు కుట్ర పన్నిన నేరస్తులు ఏ1గా హరిత, ఏ2గా సాయి ప్రదీప్ (ప్రియుడు), ఏ3గా సాయి కిరణ్ (స్నేహితుడు) లను అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచారు. అనంతరం నిందితులను సంగారెడ్డి జైలుకు తరలించారు. ఇట్టి క్లిష్టమైన కేసును త్వరితగతిన నిందితులను గుర్తించడం పట్ల జిల్లా పోలీసు ఉన్నత అధికారులు, స్థానిక సీఐ డి.వెంకటేష్, స్థానిక ఎస్సై రాజేష్ నాయక్, పోలీస్ సిబ్బంది పాండు, తుకారం, హనీఫ్, సునీల్ అను అభినందించారు.



# రైతన్నా.. వేసవి దుక్కులు చేసుకో..

- వేసవి దుక్కులతో బహుళ ప్రయోజనాలు
- సస్యరక్షణ చర్యలతో క్రిమికీటకా నిర్మూలన
- భూసార పరీక్షలు చేయించుకోవాలి



**గాంధారి, మార్చి23(జనం సాక్షి) :** పంట కోతల తరువాత మళ్లీ వర్షాకాలంలో వచ్చేంత వరకు నేలను దుక్కి చేయకుండా వదిలేస్తే భూములు నిర్జీవంగా మారుతాయి. వేసవి దుక్కలతో అనేక ప్రయోజనాలు ఉన్నాయి. ప్రతి రైతు తప్పనిసరిగా గుంటు కలు వేయాలి. గ్రామాల్లోని వ్యవసాయ విస్తీర్ణ అధికారులను సంప్రదించి భూసార పరీక్షల చేయించుకోవాలి

**ఇవీ ప్రయోజనాలు**

పంటలు లేని వేసవిలో చీడ పురుగులు, తెగుళ్లను కలుగజేసే శిలీంధ్రాలు భూమిని ఆశ్రయిస్తాయి. మినుము, శనగ, మిరప, కంది,జొన్న తదితర పంటలకు ఆశించే పచ్చ పురుగు, లద్దె పురుగులు భూమిలో ఉంటాయి. వేసవిలో లోతు దుక్కులు చేయడంతో నేలలో ఉన్న చీడ పురుగుల కోశాలు, గుడ్లు బయటపడి వేడికి చనిపోతాయి. కొంగలు, కాకులు తదితర పక్షులు వాటిని తిని నాశనంచేస్తాయి. సమగ్ర సస్యరక్షణ పద్ధతుల్లో భాగంగా వేసవిలో లోతు దుక్కులను చేయడంతో పురుగు మందుల వ్యయం తగ్గి వాతావరణ కాలుష్యం తగ్గు తుంది. రబీ పంటలు కోసిన తర్వాత తేమ ఉన్నపుడు వాలుకు అడ్డంగా వేసవి దుక్కులు చేయాలి. వర్షాలకు ముందు భూమిని దున్నడంతో తొలకరి వర్షాలు పడగానే నీరు నేలలోకి ఇంకుతుంది. ఈ దుక్కులతో ఇతర గడ్డిజాతి మొక్కల విత్తనాలు కూడా వేసవి ఉష్ణోగ్రతలకు గురై మొలిచే శక్తిని కోల్పోతాయి. వేసవి దుక్కులు చేపట్టడానికి ఏప్రిల్ నెల అనువైన సమయం. వేరుకుళ్లు తెగులును కలి గించే శిలీంధ్ర సిద్ధ బీజాలు నిరంతరం భూమి అడుగుభాగానే ఉంటూ వర్షం పడగానే విజృంభించి పంటను నాశనం చేస్తాయి. అదేవిధంగా భూమి అడుగు భాగాన ఉన్న గడ్డి మూలాలు వర్షం పడ గానే పెరిగిన పంటను దెబ్బతీస్తాయి. వీటినినివారించడానికి వేసవి సమయంలో పొలాల్లో ఒక టిన్నర అడుగు లోతు వరకు రెండు మడకలతో వేసవి దుక్కులు దున్నాలి. దీంతో భూమి లోపల ఉన్న శిలీంధ్ర సిద్ధ బీజాలతోపాటు, గడ్డి మూలాలు కూడా బయట పడి అధిక ఉష్ణోగ్రతకు నశించి పోతాయి. వేసవి దుక్కులతో భూమి వదులుగా మారి వర్షం పడినప్పుడు గాలి, నీరు, ఉష్ణోగ్రత సమానంగా ఇంకిపోయి విత్తనాలు మొలకెత్తడానికి అనుకూలంగా ఉంటుంది.

**దున్నకపోతే తిప్పలే!**

యాసంగి కోతల తర్వాత చాలామంది రైతులు భూమిని అలాగే వదిలేస్తారు. దీనివల్ల ఖాళీ భూముల్లో కలుపు మొక్కలు, ఇతర గడ్డిజాతి మొక్కలు పెరుగుతాయి. ఇవి భూమిలోని నీటిని, పోషక పదార్థాలను గ్రహిస్తాయి. భూమికి సత్తువ లేకుండా చేసి, భూసారాన్ని తగ్గిస్తాయి. భూమి లోపలి పొరల్లోని నీరు ఆవిరైపోతుంది. వేసవి దుక్కులు లేకుంటే తొలకరి వాననీరు భూమిలోకి ఇంకకుండా పోతుంది. వర్షాల వల్ల భూమి కోతకు గురవుతుంది. ఖాళీ భూముల్లో చీడపీడలు భారీగా వృద్ధి చెందుతాయి. ఫలితంగా రాబోయే పంటకు తీవ్ర నష్టం వాటిల్లుతుంది.

**యాజమాన్య పద్ధతులు పాటించాలి**

దుక్కుల అనంతరం ఎకరాకు రెండు టన్నుల చొప్పున పశువుల ఎరువు పొలంలో చల్లుకోవాలి. దీంతో పంటకు కావాల్సిన సూక్ష్మపోషకాలు కూడా సమృద్ధిగా అందుతాయి. మార్చి రెండో వారం నుం చి మే మొదటి వారం వరకు వేసవి దుక్కులు చేపట్ట డానికి అనుకూలమైన కాలం.

**భూసారం పెరుగుతుంది**

వేసవి దుక్కులు చేసుకుంటే భూమిలో ఉన్న చీడ పురుగుల గుడ్లు బయటి పడి కీట కాలు నశిస్తాయి. వీటి వల్ల పురుగు మందుల వాడకం తగ్గి వాతావరణ కాలుష్యం కూడా ఉండదు. రబీ పంటల కోత తర్వాత వాలుకు అడ్డంగా వేసవి దుక్కులు చేయాలి. తొలకరి వర్షాలు కురిసినప్పుడు భూమిలోకి నీరు ఇంకిపోయి నేల సార వంతం అవుతుంది. ప్రతి రైతు తప్పనిసరిగా భూసార పరీక్షలు చేయించుకోవాలి. ఇందుకోసం వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించాలి.

## మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి పోరుబాట పాదయాత్రకు మంత్రి పొన్నం మద్దతు



**శామీర్ పేట, మార్చి 23 (జనం సాక్షి) :** మాజీ సీఎం కెసిఆర్‌పై గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి చేస్తున్న పోరాటానికి తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. ఆదివారం ఉదయం మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అంక్షారెడ్డి చేస్తున్న పోరుబాట పాదయాత్రకు ఆదివారం షామీర్ పేట శివారులో సంఘీభావం ప్రకటించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం, కేసీఆర్ తీసుకున్న నిర్ణయాలు, అమలు చేసిన పథకాలు, వివిధ శాఖలో చోటుచేసుకున్న అవినీతిపై విచారణ జరుగుతున్నట్లు స్పష్టం చేశారు. చట్టం తన పని తాను చేసుకుపోతుందని, తప్పు చేస్తే ఎంతటి వారైనా బాధ్యులు కావాల్సిందేనని అన్నారు. రాష్ట్రాన్ని దివాలా తీయించి మేకపోతు గాంభీర్యాన్ని ప్రదర్శించడం కెసిఆర్ కు తగదని హితవు పలికారు. మళ్లీ అధికారంలోకి వస్తామని ఆయన అనడం బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను భ్రమల్లో ముంచడమేనని ఎద్దేవా చేశారు. గజ్వేల్ మాజీ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి పేరిట గజ్వేల్‌లో చేపట్టిన పథకాల్లో అవినీతి, అక్రమాలు చోటు చేసుకోవడంతో పాటు మల్లన్న సాగర్, కొండపోచమ్మ రిజర్వాయర్‌లో భూములు కోల్పోయిన నిర్వాసితులకు కెసిఆర్ న్యాయం చేయాలన్నదే తన డిమాండ్ అని పేర్కొన్నారు. సర్వం కోల్పోయిన బాధితులకు స్థానిక ఎమ్మెల్యేగా కేసీఆర్ అండగా నిలవాలని, నిర్వాసితుల పేరిట దోచుకున్న నిధులపై దర్యాప్తు జరిపించాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా కెసిఆర్ ఫాంహౌజ్ వీడి అసెంబ్లీకి రావాలని, గజ్వేల్ ప్రజల సమస్యల పరిష్కారంలో భాగస్వాములు కావాలని, తద్వారానే తాను పొందిన రూ 58 లక్షలు జీతభత్యాలకు న్యాయం జరుగు తుందని, స్పందించని పక్షంలో కేసీఆర్ ను ఎమ్మెల్యే పదవి నుండి బర్తరఫ్ చేయాలని స్పష్టం చేస్తూ సోమవారం రాష్ట్ర గవర్నర్ కు వినతి పత్రం అందించనున్నట్లు వివరించారు. కాగా నర్సారెడ్డి, అంక్షారెడ్డి చేపట్టిన పోరుబాట పాదయాత్రకు కార్పొరేషన్ చైర్మన్లు కల్వ సుజాత, వెన్నెల, పిసిసి ప్రతినిధి హరి వర్ధన్ రెడ్డి, మాజీ కార్పొరేషన్ చైర్మన్లు భూంరెడ్డి, ఎలక్షన్ రెడ్డి, సంఘీభావం ప్రకటించారు.

జనంసాక్షి
www.janamsakshi.org
సోమవారం
24 మార్చి 2025

# రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలి

- దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ
- ధూప దీప నైవేద్య అర్చన సంఘం ఆధ్వర్యంలో విశ్వవసు నామ సంవత్సర పంచాంగ ఆవిష్కరణ



**హైదరాబాద్, మార్చి 23 (జనంసాక్షి) :** రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఆకాంక్షించారు. ఆదివారం దేవాదాయ ధర్మాదాయ శాఖ మాత్యులు కొండా సురేఖ గారు ధూప దీప నైవేద్య అర్చక సంఘం తెలంగాణా రూపొందించిన విశ్వా వసు నామ సంవత్సర పంచాంగమును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి అర్చకులను ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని దానికి భగవంతుని కృప ఉండాలని దానికి అర్చకులుగా మీ వంతు సహకారంగా క్షేమంగా సుభిక్షంగా ఉండేందుకు ప్రతినిత్యం భగవంతుని అర్చన చేయాలని సూచించారు. తెలంగాణలో రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అర్చకులకు ప్రతినెలా వేతనాలు అందే విధంగా చూస్తున్నామని త్వరలో కూడా ధూప దీప నైవేద్య అర్చకులకు మెరుగైన వేతనం అందే విధంగా కృషి చేస్తానని ప్రకటించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శైలజ రామయ్య ర్, దేవాదాయ శాఖ కమిషనర్ శ్రీధర్ గారు, అడిషనల్ కమిషనర్ కృష్ణవేణి, రీజనల్ కమిషనర్ రామకృష్ణారావు పాల్గొని పంచాంగాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన రాష్ట్ర అధ్యక్షులు దౌలతాబాద్ వాసుదేవ శర్మ మాట్లాడుతూ నామ సంవత్సరం తెలంగాణ రాష్ట్రం సుస%శీ%పన్నం గా వెలుగొందుతుందని అన్నారు. అర్చకుల ఆశయ సాధన కొరకు రాష్ట్ర సంఘం నిర్విరామంగా శ్రమిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శులు అన్నవజ్జల ప్రసాద్ శర్మ తిరునగరి వెంకటాద్రి స్వామి కోశాధికారి నందనం హరికిషన్ శర్మ వర్కింగ్ ప్రెసిడెంట్ ఫణి కుమార్ శర్మ కన్వీనర్ అమరేశ్వర శర్మ విశాలాక్షి ఉపాధ్యక్షులు మహేషు, రవికుమార్ లక్ష్మీకాంతాచార్యులు అధికార ప్రతినిధులు భార్గవాచార్యులు సంతోష్ శర్మ వివిధ జిల్లాల అధ్యక్షులు రమేష్ శర్మ మునగలేటి త్రిపురారి మనోహర్ శర్మ పార్థసారథి జంగం మహేష్ జయతేర్ధ చారి సుబ్రహ్మణ్య శర్మ శిరేష్ శర్మ అంజనప్ప స్వామి రాజప్ప స్వామి అడవయ్య స్వామి సిద్ధాంతి గణేష్ జ్ఞానేశ్వర్ ఇతర రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వివిధ జిల్లాల నుండి కార్యవర్గ సభ్యులు అర్చకులు విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# స్థానిక ఎన్నికలే లక్ష్యంగా పనిచేయాలి



- కాంగ్రెస్ నేతల పిలుపు

**హైదరాబాద్, మార్చి 23 (జనంసాక్షి) :** స్థానిక ఎన్నికలలో విజయం సాధించాలంటే ప్రజల సమస్యలను గుర్తించి, నేటినుంచే పనిచేయాలని రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, పీసీసీ ప్రధాన కార్యదర్శి డా. కోట నీలిమ పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ దేశావ్యాప్తంగా పిలుపునిచ్చిన "జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్" కార్యక్రమం లో భాగంగా ఆదివారం గాంధీ భవన్లో సికింద్రాబాద్ పరిధి లోని ఐదు నియోజకవర్గాల నాయకుల సన్నాహాక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ కేంద్ర పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు ప్రతి డివిజన్ లోనూ స్థానిక నాయకులు పాదయాత్ర చేపట్టాలన్నారు. పూర్తి సంవత్సరం ఈ కార్యక్రమం చేయాలన్నారు. జనవరి 26, 2026 వరకు నిరంతరాయంగా జరగాలన్నారు.డా. కోట నీలిమ మాట్లాడుతూ నాయకత్వ లక్షణాలు పెంచుకోవడానికి ఇలాంటి కార్యక్రమాలు దోహదం చేస్తాయని అన్నారు. రాజ్యాంగానికి బీజేపీ తూట్లు పొడుస్తోందని విమర్శించారు. అదే రాజ్యాంగ పరిరక్షణ కోసం కాంగ్రెస్ పాటుపడుతున్నదని అన్నారు. ఈ సందర్భంగా ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ కేంద్ర పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు ప్రతి డివిజన్ లోనూ స్థానిక నాయకులు పాదయాత్ర చేపట్టాలన్నారు. పూర్తి సంవత్సరం ఈ కార్యక్రమం చేయాలన్నారు. జనవరి 26, 2026 వరకు నిరంతరాయంగా జరగాలన్నారు. కార్యక్రమం లో పాల్గొన్న సికింద్రాబాద్ కాంటోన్మెంట్ శాసనసభ్యులు గణేష్ మాట్లాడుతూ.. ఈ కేంద్ర కార్యక్రమం లో భాగంగా త్వరలో తన నియోజకవర్గం లో పాదయాత్ర చేస్తానన్నారు.

# పన్నులు చెల్లించండి.. నగర అభివృద్ధికి సహకరించండి

- బల్దియా ఈ సేవా కేంద్రాలు, వివిధ సామాజిక ఆర్థిక చెల్లింపు మాధ్యమాల ద్వారా పన్నులు చెల్లించవచ్చు



**వరంగల్ ఎంజీఎం, మార్చి 23(జనంసాక్షి) :** పన్నులు చెల్లించి నగర అభివృద్ధికి సహకరించాలని జిడబ్ల్యూఎంసీ కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే నేడొక ప్రకటన లో నగర ప్రజలను కోరారు. ఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ 2024-25 ఆర్థిక సంవత్సరపు పన్నులు చెల్లించడానికి కేవలం 8 రోజులు మాత్రమే మిగిలి ఉన్నాయని, నగరావాసుల సౌకర్యార్థం గ్రేటర్ వరంగల్ నగర పరిధి లో ఉన్న 10 ఈ-సేవా కేంద్రాలైన కాజీపేట సర్కిల్ కార్యాలయం,సుబేదారి వాటర్ ట్యాంక్, హన్మకొండ,నక్కలగుట్ట వాటర్ ట్యాంక్, హన్మకొండ అశోకా హోటల్ ఎదురుగా గల మీ సేవా కేంద్రం, హన్మకొండ నయీంనగర్, హన్మకొండ బల్దియా ప్రధాన కార్యాలయం, వరంగల్ పోచమ్మమైదాన్ ఈ సేవా, వరంగల్ కాశీబుగ్గ సర్కిల్ కార్యాలయం, వరంగల్ హెడ్ పోస్టాఫీసు, వరంగల్,కరీమాబాద్ ఈ సేవా కేంద్రం,వరంగల్ లతో పాటు మై జీ డబ్ల్యు ఏం సి యాప్ ద్వారా గాని **www.gwmc.gov.in** ద్వారా గాని క్యూఆర్ కోడ్ ద్వారా గాని మీ సమీపం లో గల మీ సేవా కేంద్రాల్లో, వార్డ్ ఆఫీసర్లకు పన్నులు చెల్లించవచ్చని తెలిపారు. సుధీర్ఘ కాలం గా పన్నులు చెల్లించని వారికి ఇప్పటికే రెడ్ నోటీసు లు అందించి ఆస్తులను జప్తు చేస్తున్నామని, రెసిడెన్షియల్ , కమర్షియల్ పన్ను చెల్లింపు దారులు వెంటనే పన్నులు చెల్లించాలని, లేనిచో ఆస్తుల్ని సీజ్ చేస్తామని ఈ సందర్భం గా కమిషనర్ హెచ్చరించారు.

# పుస్తక పఠనంతో మానసిక వికాసం

- తెలంగాణ ప్రభుత్వ సాంస్కృతిక సారధి డాక్టర్.గుమ్మడి వెన్నెల





**హైదరాబాద్, మార్చి 23 (జనంసాక్షి) :** పుస్తక పఠనంతో మానసిక వికాసం లభిస్తుందని తెలంగాణ ప్రభుత్వ సాంస్కృతిక సారధి డాక్టర్.గుమ్మడి వెన్నెల అన్నారు. తెలంగాణ బుక్ ట్రస్ట్ ఆధ్వర్యంలో భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా ఆర్టీసీ క్రాస్ రోడ్స్ వద్ద పుస్తక ప్రదర్శనను ఆమె ప్రారంభించారు. పుస్తకం మనిషిని ఉన్నతునిగా తీర్చిదిద్దుతుంది. మానసిక వికాసాన్ని , విజ్ఞానాన్ని, చైతన్యాన్ని పెంచుతుందని గుమ్మడి వెన్నెల అన్నారు. ప్రతి ఒక్కరూ పుస్తక పఠనం చేయాలని, నెలకు ఒక పుస్తకమైనా చదవాలని ఆమె కోరారు. తన తండ్రి గద్దర్ ఆపరేషన్ థియేటర్లోకి వెళ్లే ముందు కూడా పుస్తక పఠనం కొనసాగించారని తమచే ఎన్నో పుస్తకాలు చదివింప చేశారని అన్నారు. పోటీ పరీక్షల కోసం మాత్రమే కాకుండా విద్యార్థులు జ్ఞానార్జనకై పుస్తక పఠనం చేయాలని ఆమె అన్నారు. ప్రతి ఇంట్లో తల్లిదండ్రులు పుస్తకాలు చదివితే, వారిని చూసి పిల్లలు చదువుతారని ఆమె పేర్కొన్నారు. ఈ ప్రదర్శనను అందరూ సందర్శించాలని, అన్ని పబ్లిషర్ల పుస్తకాలపై హెచ్చు డిస్కౌంట్ తో పుస్తకాలు అందించడం అభినందనీయమని ఆమె అన్నారు. డిజిటల్ యుగంలో సాహిత్యాన్ని ప్రోత్సహించే సంస్థలు అరుదుగా ఉన్నాయి. ఈ నేపథ్యంలో అన్ని ప్రముఖ పబ్లికేషన్స్ పుస్తకాలు నిరుద్యోగ అభ్యర్థులకు అందుబాటులో ఉండే విధంగా తెలంగాణ పబ్లికేషన్స్ చేస్తున్న కృషిని స్వామి రామానంద తీర్థ గ్రామీణ యూనివర్సిటీ చైర్మన్ నారా కిషోర్ రెడ్డి అభినందించారు. తెలంగాణ పబ్లికేషన్స్ వ్యవస్థాపకులు కోయ చంద్రమోహన్ మార్చి 24 తేదీ వరకు కొనసాగుతుందని తెలిపారు. పుస్తక ప్రియులు పుస్తక ప్రదర్శనను సందర్శించి, సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు. ఈ సభలో అవని ఫౌండేషన్ ప్రతినిధి వాగ్దేవి , కవి, రచయిత తంగిరాల చక్రవర్తి, ది వైర్ పత్రిక తెలుగు ఎడిటర్ నెల్లూరు నరసింహారావు, సామాజిక కార్యకర్త గురుమూర్తి, జిల్లా నరేష్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# సొంత ఖర్చుతో కేటీఆర్ టీ స్టాల్ ఏర్పాటు

- కేటీఆర్ బొమ్మ ఉందని టీ కొట్టు ను తొలగించిన మున్సిపల్ అధికారులు
- కేటీఆర్ అభిమాని బత్తుల శ్రీనివాస్ షాప్ ప్రారంభోత్సవంలో కిక్కిరిసిన కేటీఆర్ అభిమానులు



**హైదరాబాద్, మార్చి 23 (జనంసాక్షి) :** ట్రేడ్ లైసెన్స్ లేదంటూ,టీ స్టాల్ పై కేటీఆర్ ఫోటో ఉండటంతో సిరిసిల్ల పట్టణంలో బతుకమ్మ ఘాట్ దగ్గర ఇటీవల శ్రీనివాస్ అనే వ్యక్తి టీస్టాల్ ను కలెక్టర్ ఆదేశాలతో మున్సిపల్ అధికారులు పూర్తిగా తొలగించిన విషయం తెలిసిందే...అయితే సిరిసిల్ల మున్సిపల్ కార్యాలయం ముందు శ్రీనివాస్ కుటుంబం తో పాటుగా ధర్నా చేస్తూ ఆదుకోవాలి అంటూ కేటీఆర్ గారిని కోరడంతో ఫోన్ లో పరామర్శించి ధైర్యం చెప్పిన కేటీఆర్ ..సిరిసిల్ల చేరుకోని శ్రీనివాస్ కుటుంబాన్ని కలిసి త్వరలోనే తన సొంత ఖర్చులతో టీ స్టాల్ ఏర్పాటు చేసి అందిస్తాని ఆ కుటుంబానికి మాట ఇచ్చారు...అయితే మాట ఇచ్చినట్టుగానే కేటీఆర్ ఆదివారం రోజు సిరిసిల్ల టౌన్ లో శ్రీనివాస్ కు కొత్త టీస్టాల్ స్వయంగా ప్రారంభించి ఆ కుటుంబలో సంతోషాన్ని నింపారు...ఇచ్చిన మాట ప్రకారం కొద్దిరోజుల్లోనే టీ స్టాల్ తిరిగి ఏర్పాటు చేయడం పట్ల శ్రీనివాస్ కుటుంబం సంతోషం వ్యక్తం చేస్తూ కేటీఆర్ కు కృతజ్ఞతలు తెలిపారు...ఈ కార్యక్రమంలో కేటీఆర్ తో పాటు ఎమ్మెల్సీ ఎల్ రమణ , స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ అధినాయకుడికి దొంగనోట్ల ప్రింటింగ్ ప్రెస్

- కేంద్రమంత్రి బండి సంజయ్ కీలక వ్యాఖ్యలు



కరీంనగర్, మార్చి 23 (జనంసాక్షి) : బీఆర్ఎస్ అధినాయకుడికి బీదర్లో దొంగనోట్లు ముద్రించే ప్రింటింగ్ ప్రెస్ ఉందని, దొంగనోట్లు వ్యాపారం చేసి ఎన్నికల్లో దొంగనోట్లు పంచారని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఆరోపించారు. బండి సంజయ్ బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలను తీవ్రంగా విమర్శించారు. ఆదివారం నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన ఆయన, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కు బీదర్లో దొంగనోట్ల ముద్రణ ప్రెస్ ఉందని సంచలన ఆరోపణలు చేశారు. అక్కడ ముద్రించిన నకిలీ నోట్లే ఎన్నికల సమయంలో పంపిణీ చేసినట్లు ఆరోపించారు. తెలంగాణ బీఆర్ఎస్ పాలనలో తీవ్రంగా అప్పులపాలైందని, ప్రస్తుతం రాష్ట్రంపై రూ.6 లక్షల కోట్లకు పైగా అప్పు ఉందని ప్రభుత్వమే అంగీకరిస్తోందని తెలిపారు. ప్రభుత్వ భూములు అమ్మకుండా ఉద్యోగులకు జీతాలు చెల్లించలేని పరిస్థితి ఏర్పడిందని, కమీషన్ల వ్యవస్థ మరింత పెరిగి 15 నుంచి 18 శాతానికి చేరిందని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఉద్యోగులకు అనేక హామీలు ఇచ్చిందని, కానీ ఆ హామీలను అమలు చేయడానికి కనీసం రూ.8 వేల కోట్లకు పైగా నిధులు అవసరమని విమర్శించారు. కాంగ్రెస్ విధానాలను చూస్తే మరికొన్ని నెలల్లో ఉద్యోగులకు జీతాల కోసం కూడా తీవ్ర సంక్షోభం ఏర్పడే అవకాశం ఉందని హెచ్చరించారు. రైతులకు ఇచ్చిన హామీలు నిలబెట్టుకోకపోతే ప్రభుత్వానికి గట్టి ప్రతిస్పందన ఎదురవుతుందని బండి సంజయ్ హెచ్చరించారు. రైతుల కష్టాలను పట్టించుకోని ప్రభుత్వం బాగుపడదని, రైతులు నిశ్చయిస్తే ప్రభుత్వాలే మార్చగలరని అన్నారు. నరేంద్రమోడీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎఫ్పీవో వ్యవస్థను మరింత బలోపేతం చేయడం అవసరమని ఆయన తెలిపారు.

# ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్ బెట్టింగ్స్ మానుకోండి

- మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్




**మహబూబాబాద్ బ్యూరో, మార్చి 23(జనం సాక్షి):** క్రికెట్ బెట్టింగ్ లు వేసి డబ్బులు నష్టపోయి జీవితాలను నాశనం చేసుకోవద్దని జిల్లా ఎస్పీ సుదీర్ రాంనాథ్ కేకన్ మహబూబాబాద్ జిల్లా యువతకు కోరారు. అలాగే బెట్టింగ్ లు పెట్టి కోలుకోలేని విధంగా ఆర్థిక నష్టం జరిగితే చివరకు ఆత్మహత్య చేసుకుంటే కుటుంబాలు రోడ్డున పడతాయన్నారు. ఐసీసీ నిర్వహించే మ్యాచులు క్రికెట్ ఆట అయితే ఈ ఐపీఎల్ అనేది తిమింగలాలు నిర్వహించే ఒక ఫక్తు వ్యాపారం అన్నారు.చిన్న చిన్న చేపలను అమాంతం మింగేస్తాయి జాగ్రత్త అని తెలిపారు.అలాగే ఈ మ్యాచులు ప్రారంభం అయ్యాక మీ పిల్లల ప్రవర్తనలో ఏదైనా మార్పులు కనబడితే వెంటనే తగిన చర్యలు తీసుకోవలని పెద్దలకు సూచించారు. లేదంటే డబ్బులు, ప్రాణాలు రెండు పోయే అవకాశం ఉందన్నారు.మీ కష్టార్జితాన్ని, కన్న బిడ్డలను ఈ దోపిడీ దొంగల బారిన పడనివ్వకండి తెలిపారు.ఐ పి ఎల్ క్రికెట్ మ్యాచ్ బెట్టింగ్ చేయడం చట్టరీత్యా నేరం అని, ఎవరైనా ఐ పి ఎల్ క్రికెట్ మ్యాచ్ లకు బెట్టింగ్ కు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకొనబడతాయన్నారు. అలాగే ఎవరైనా ఐ పి ఎల్ క్రికెట్ మ్యాచ్ లకు బెట్టింగ్ కు పాల్పడితే పోలీస్ వారికీ సమాచారం ఇవ్వాలని మహబూబాబాద్ జిల్లా ప్రజలకు తెలిపారు.

# ముస్లింల రక్షణ, అభివృద్ధికి కృషి చేస్తున్నాం





- మా ప్రభుత్వం అన్ని మతాలకి సమాన ప్రాధాన్యతనిస్తుంది
- రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి

**హుజూర్ నగర్, మార్చి 23 (జనం సాక్షి):** ముస్లింల రక్షణ, అభివృద్ధి, సంక్షేమం కొరకు కృషి చేస్తున్నామని రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం హుజూర్ నగర్ పట్టణంలోని ఉస్మానియా మసీద్ నందు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఉన్నపుడే హుజూర్ నగర్ నందు షాదిఖానా నిర్మించానని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత హుజూర్ నగర్ నియోజకవర్గంలో మేళ్లచెర్వు, రామాపురం, పెద్దవీడు, రఘునాథపాలెం, నేరేడుచర్ల అలాగే కోదాడ పట్టణంలో షాదిఖానాలు మంజూరు చేశామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని మతాలకి సమాన ప్రాధాన్యతనిస్తూ అన్ని మతాల ప్రజలు సంతోషంగా, ఆరోగ్యంగా ఉండాలని కోరుకుంటూ పవిత్ర రంజాన్ మాసం ప్రార్థన లో పాల్గొనటం చాలా సంతోషంగా ఉందని అల్లా దీవెనలతో మీ జీవితాలు ఉన్నత స్థాయి కి ఎదగాలని కోరుకుంటున్నాని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ లు నాగార్జునరెడ్డి, వాజీద్, ముస్లిం మత పెద్దలు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370